Regd No. H- 18

ఏడ్రపతి 30 పైసలు

శుక్రవారం 7-4-72

మీకు కావలసిన
కోర్టు స్టాంపులకు
★ ★ ★
జి. వి. కొండయ్య,
(రిటైర్డ్ వరాబు)
స్టాంపు వెండరు
జిల్లా ట్రెజరర్ ఆఫీసుముందు.
(కలెక్టరు ఆఫీసు కాంపౌండు నెల్లూరు)

శుభోదయం

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 44 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 14

8-4-72 శనివారమునుండి
నెల్లూరు శ్రీ లీలామహల్ లో
KELLY'S
HEROES
బందిపోటు యుద్ధవీరులు
క్లింట్ ఈస్ట్ ఉడ్ నటించిన గొప్ప
యుద్ధచిత్రం. కలర్.

పి. వి. క్రొత్తవ్యూహం పన్నుతున్నాడా?

మంత్రివర్గ విస్తరణ యిప్పట్లోలేదట!

రాజ్యసభ ఎన్నికలు పూర్తయినవడ్డాయి. ఈ ఎన్నికల్లోసభ్యులందరూ ఓట్లువేయడానికి సాకర్యంకల్పించడానికి శాసనసభా సమావేశాన్నిపొడిగించారు. నిజానికి ముఖ్యమైన కార్యక్రమం– అంటే బడ్జెటు ఆమోదం– మార్చి 30వతేదీకే అయిపోయింది. మిగతా కార్యక్రమం బాజా వరకు వాయిదావేసినా వచ్చేనష్టం ఏమీలేదు. అయినా రాజ్యసభా ఎన్నికలలో అందరు కాంగ్రెసు శాసన సభ్యులు ఓటుచేయడానికి వీలుకల్పించడానికే ఇప్పటి విర్పాటు జరిగింది.

అంటే రాజ్యసభ ఎన్నికల ప్రభావాన్ని కాంగ్రెసు అధిష్టాన వర్గం ఎలాగ పరిశీలించగలదో ముఖ్యమంత్రి పి. వి. ఊహించారు. దానితోపాటు తన పార్టీ 219మందిలోనూ ఎందరు పార్టీ ధర్మాన్ని దాటిపోకుండా ఉండగలరనేదికూడా అంచనా వేసుకున్నారు.

అరవసీటుకోసం జరిగే కుమ్మలాటలో తన పార్టీపై చూపే ప్రభావం గురించి కూడా అయనకు తెలుసు. ఈ అరవసీటుకోసం ఐదుగురు అనుకున్నట్టుగానే నామినేషన్లు వేసారు. కాకపోతే చెంగల్రాయనాయుడు చివరినిముషంలో నామినేషను వేయడం మానేశాడు. కారణం మంత్రి గోపాల్ నాయుడు, ఇందిరాంతమ్మగార్ల ద్వారా పి. వి. సలహా కావచ్చును. మొన్నటి-

> మా హైదరాబాదు
> ప్రతినిధి
> వివేఖరి

ప్రసాద్ ఉపసంహరించుకొని మందివని చేసారు.

అనుకోకుండా నామినేషన్లు వేసినవారు శ్రీమతి గంధం అమ్మన్న రాజా, శ్రీ సి. హెచ్. వెంకటేశ్వరరావు. వీ ప్రోత్సాహం ప్రోద్బలంతో శ్రీమతి అమ్మన్న రాజా నామినేషను వేసారో తెలీదుకాని త్యాగంలోనే ఆమె భ్రాంతి పదిలపర్చుంది. లోక్ సభ ఎన్నికల్లో ఆమె మాజీ చీఫ్‌సెక్రటరీ శ్రీ ఎమ్.టి. రాజుపై పోటీగా నిర్వాపురం నియోజకవర్గం నుండి నామినేషను వేసి ఉపసంహరించుకున్నారు. కారణం అనాటి ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి గారి వాగ్దానాలు అనుకున్నా ఇప్పుడు రోజులు మారాయికదా!

అంతే కాకుండా ఆమె శాసన సభ్యులకు ఒక విజ్ఞప్తి అచ్చువేసి పంచుతున్నారు. 'నా మీద నా నిజాయితీ' మీద విశ్వాసముంచి 'ఆత్మసాక్షి' ప్రకారం తనకు ఓటు చేసి గెలిపించమని ఆమె విజ్ఞప్తి. ఏమయినా ఆమెను లెక్కవేసుకోవల్సిన అవసరంలేదని పిస్తుంది యీ విజ్ఞప్తిచూడాక.

ఆచార్య రంగా చివరిక్షణంలో 'నేను గాంధేయ వాదిని' సాంఘిక న్యాయంలో నాకు విశ్వాసమున్నది" అని; తాను ఇందిరా పెండెంటు అభ్యర్థిని మాత్రమేనని చివరి క్షణంలో ప్రకటించడం కొందరు శాసన సభ్యులకు రుచించలేదు. స్వతంత్రపార్టీ నాయకులయిన ఆయన అభ్యర్థిత్వము పార్టీ ప్రతిపాదించినది కాకపోవచ్చు; తానుగెలవలేక పోయినా ఓటుని స్వతంత్ర పార్టీది కాదని యీ ప్రకటన తాత్పర్యం కావచ్చు; ఓటు చేయాలనుకున్నా 'స్వతంత్రపార్టీ అభ్యర్థికి ఓటు చేయడమెలాగ' అనే సానుభూతి పరులయిన కాంగ్రెసు సభ్యులు, ఇండిపెండెంట్ శాసన సభ్యులయిన మాజీ కాంగ్రెసువారు చెప్పిన అభ్యంతరాలు, చర్తిడి ప్రకటనకు కారణం కావచ్చు, ఏది ఏమయినా యీ ప్రకటన తాత్కాలిక ప్రయోజనంకోసం అనుకోవాలి. ఫలితందక్కితే మందిదే!

పోటీ రంగంలో అరోసీటుకోసం ఇంకో ముగ్గురు అభ్యర్థులున్నారు. అందులో పశ్చిమగోదావరిజిల్లా పరిషత్తు అధ్యక్షుడు అల్లూరి బాపిసిడుగారి కుమారుడు అల్లూరి సర్వరాయడుచౌదరి అసెంబ్లీ ఎన్నికలప్పటినుండి రాజ్య సభాసభ్యత్వం దృష్టిలో పెట్టుకొని కృషి చేస్తున్నది. కాంగ్రెసుకు, కమ్యూనిస్టుపార్టీకి 'సహాయకారి'గానేవున్నాడని ప్రతీతి. ప్రైగా తూర్పు పశ్చిమగోదావరి జిల్లాల్లో ఎన్నికయిన ఇండిపెండెంటు సభ్యులకు ప్రత్యక్షంగానో పరోక్షంగానో ఈయన సహకారము వుందంటారు.

ఏది ఏమయినా కమ్యూనిస్టు పార్టీ యీయనకే మొదటి ఓట్లు యివ్వాలని నిర్ణయం చేసిందట. ఆ నిర్ణయంలో కొన్ని భేదాభిప్రాయాలు పార్టీ సభ్యులలో వున్నట్లు వింటున్నాం. కాని చివరకు అది అలాగే జరుగుతుంది. పార్టీవి మిగతాఓట్లు కాంగ్రెస్ అభ్యర్థులకే పడగలవట. పి. వి. తో మంతనాలు జరుగుతున్నాయి. ఎందుకంటే రేపు లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో సీటుకోసం బేరం పెట్టాలికదా– రెండు ఎలక్షన్లు వస్తాయికదా! అందుకోసం సహాయమే. ప్రైగా పి. వి. కాంగ్రెసు ఓట్లుకూడా అయనకే ఓటు వేయిప్రాడనే ప్రధవంది. అందుకనే యీయన మొదటిశెక్కులోనే ఎన్నికయినా ఆశ్చర్యపడనక్కరలేదు.

తెలంగాణాకు చెందిన లాయరు సి. హెచ్. వెంకటేశ్వరరావు దాపకిందసీరులాగా పనిచేస్తున్నాడేమో తెలీదుకాని అయన అభ్యర్థిత్వం నిరాడంబరంగా సాగిపోతోంది. ఇది చివరకు వరుగెత్తేస్తుందో

మిగిలినఓట్లు: ఊహాగానాలు

రాజ్యసభ ఎన్నికల్లో ఐదుగురు కాంగ్రెసు అభ్యర్థులకు ఓట్లు కేటాయింపు ఒకసారి జరిగింది; మళ్ళీ యిందువలనో అందులో కొన్నిమార్పులు చేయబడ్డాయట. ఒక్కో అభ్యర్థికి 43 మంది సభ్యులను కేటాయించారని అనుకొంటున్నారు. అదే నిజమైనా అప్పటికీ 4ఓట్లు కాంగ్రెసువి మిగిలిపోతాయి. అవిగాక 27 మంది ఇండిపెండెంటు సభ్యులు తమ మద్దతు ముఖ్యమంత్రికే నంటున్నారు; పి. వి. గీచినగీటు దాటమంటున్నారు. కాంగ్రెసు సభ్యులుకూడా ఒక కారణం పి. వి.ని కలసుకొని తమ లాయల్టీ ప్రదర్శించుకొని పోతున్నారట.

మిగిలే ఓట్లు- ఇండిపెండెంట్లుతో కలిసి 31 కానివ్వండి; 36 కానివ్వండి- కాదో తెలీదు. ఈయన అభ్యర్థిత్వం పి. వి. ఇచ్చే బలంమీద ఆధారపడి వుంటుంది.

శ్రీ బెజవాడ పాపిరెడ్డికి కాంగ్రెసు శాసనసభ్యుల బలంపైనే ఆధారపడివున్నారంటారు. పి. వి. నాయకత్వానికి గండికొట్టాలనుకున్న ప్రముఖుల సహాయ సంపత్తులున్నాయట. కొందరు ఇండిపెండెంటు సభ్యుల సహాయంతో విజయం సుసాధ్యమని అయన అనుయాయుల అంచనాలు. అధికార కాంగ్రెసు అభ్యర్థి ఓడిపోవడమంటే పాపిరెడ్డి ఎన్నిక నిశ్చయమన్న మాట. బాలారపకు క్రాస్ ఓటింగ్ వుండేది మత్తం భాయం. దానికి శ్రీ పాపిరెడ్డి అభ్యర్థిత్వమే కారణం కాగలదన్నా ఆశ్చర్యం అక్కరలేదు.

అయితే పి. వి. కి ఎవరు సలహాదార్లో తెలియడంలేదు. పూర్వంలా అయితే

—కొరవ 7 వ పేటలో

BUY
GWALIOR
Suiting & Shirtings
FOR MILL FIXED RATES
TERENESHO
GWALIOR SHOW ROOM
NELLORE.
Opposite: BOMBAY DYEING.

బోంబే డైయింగ్
వస్త్రాలు
20% తగ్గింపుతో
కొనండి
10-4-72 నుండి
10-5-72 వరకు
M. సూర్యనారాయణ & Co,
బోంబే డైయింగ్ షోరూం,
నెల్లూరు.

మద్రాసులో
ఏంత సుఖం
★
నెల్లూరు రుచులతో భోజనం,
నెల్లూరు పరిచయస్తులు,
నెల్లూరి మర్యాద,
అంతా నెల్లూరు వాతావరణం
★
దయచేసి
విడిది చేయండి

హోటల్ నవయుగ
బోర్డింగ్ & లాడ్జింగ్
1 బిషప్ అవెన్యూ రోడ్డు
మైలాపూరు
మద్రాసు-4.
టెలిఫోన్: 76164.

విశాఖపట్నం
ప్రి. డి. ము. కోర్టులో

O. P. No. 4/72
In the Matter of Sucession to the Estate of Late Chinni Sundara Rama Raju చిన్ని రత్నావతి వగైరా- —Petetioners.

జనరలు నోటీసు

ఇందువల్ల సమస్తమయినవారికి తెలియ చేయునదేమనగా విశాఖపట్నం తా॥ లేట్ సి. ఎస్. రామరాజుగారిపేర విశాఖపట్నం తా॥ M.A. రషీద్ తే 6-8-61 వ్రాయించి యిచ్చిన రూ 1000/ లు ప్రామిసరినోటు బాబాకు అసలు వృద్ధులు వసూలునిమిత్తం పిటీషనర్లపేర సక్సెషను సర్టిఫికెట్టు యిప్పించమని పిటీషనర్లు పై కోర్టులో పిటీషను దాఖలుచేసినందున సదరు పిటీషను తే 22-4-72 దీకి వాయిదా అయివున్నది. గాన ఎవరికైనా ఎట్టి ఆక్షేపణ లున్నయెడల వాయిదారోజున 11 గంటలకు పై కోర్టులో హాజరై మీకుగల ఆక్షేపణలు తెలియపర్చుకోవలసినదని యిందుమూలముగా సమస్తమైనవారికి తెలియ చేయడమయినది.

—డి. వి. సుబ్బారావు, అడ్వకేటు.

టెండరు నోటీసు

నెల్లూరుజిల్లా బోగోలు గ్రామపంచాయతీ పీరియాలో యీ క్రిందనుదహరించిన పనికి సీల్డు టెండరు 15-4-72 తేది శనివారము సాయంత్రము 4 గంటలవరకు సదరు పంచాయతీ కార్యనిర్వాహణాధికారి వారిచేగాని, లేక వారి అనుమతిపొందిన వారిచేగాని తీసుకొనబడును. సకాలములో రానివి మరియు ధరావత్తు చెల్లించని టెండరు నిరాకరించబడును. అదేరోజు సా॥ 4-30 గంటలకు టెండరుదారునిగాని, లేక వారి ఏజంటు సమక్షములోగాని తెరువబడును. ఇతర వివరములు ఆఫీసు పని చేయువేళలయందు తెలుసుకొనవచ్చును.

1. పనివివరము: బోగోలు 2వ వార్డు శ్రీ ఈరాల తిరుపతిగారి యింటిదగ్గరనుండి శ్రీ యమ్. వైజసింగుగారి యింటివరకు 9" డ్రైయిను నిర్మాణము, ఎస్టిమేటు విలువ: రూ. 3300, చెల్లించవలసిన ధరావత్తు: రూ. 165 లు.

యస్. సుబ్బయ్య,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, గ్రామపంచాయతి
బోగోలు, నెల్లూరుజిల్లా.

పసిరికలు-
-కామెర్లు
భయపడపనిలేదు
డాక్టర్ సి. రామయ్యంగార్
రంగనాయకులపేట - నెల్లూరు.

జమీన్ రైతు

శ్రీ పరీధావి చైత్ర బహుళ అష్టమి శుక్రవారం 7-4-1972

ఆరోజులు ఎప్పుడో!

ఆంధ్రప్రదేశ్ ఈ సంవత్సరం ఇటు నీటి కొరతను, అటు విద్యుచ్ఛక్తి కోతను అనుభవించవలసివస్తున్నది. ప్రగతికి మూలమైన ఇవి రెండూ లోటు కావడంతో, తీరని నష్టం వాటిల్లడం తథ్యం. ఈ సంవత్సరం వర్షాలు తక్కువ. అందువల్ల కృష్ణవంటి జీవనదే దాదాపు ఎండిపోయింది. బ్రహ్మాండమైన నాగార్జునసాగర్ ఖాళీ అయిపోయింది. సాగర్ నీటి ఆధారంతో రెండవకారుగా సాగు చేయబడిన మాగాణి, మెట్టపైర్లు -షుమారు పదకొండు, పన్నెండు లక్షల ఎకరాలలో - రెండుమూడు తడులు తక్కువై, ఎండుపోయే ప్రమాదం ఏర్పడింది. ఈ పన్నెండు లక్షల ఎకరాలలో నాలుగు లక్షల ఎకరాలలో వరి, ఎనిమిది లక్షల ఎకరాలలో మెట్టపైర్లు సాగు చేయబడివున్నాయి. వెన్నుతీసేటప్పుడు కాని, తీసిన తర్వాతకాని వరికి నీళ్లు లేకపోతే, వుత్తగడ్డి కోసుకోవలసివస్తుంది. మెట్టపైర్లకు చివరన నీరు తక్కువైతే నష్టమేమో నష్టమేకాని, పూర్తినష్టం వుండదు. వరి నష్టమైతే ఆ నష్టం ఆ రైతులదేకాదు, దేశానిది. అందువల్లనే అందరూ ఆందోళన చెందిపోతున్నారు.

విద్యుచ్ఛక్తి కొరతకుకూడా వర్షాభావమే కారణం. విద్యుత్తుకు సంబంధించి మొదటే మనది కొరతరాష్ట్రం. జలాశయాల్లో నీటిమట్టం తగ్గిపోయినందువల్ల, జలవిద్యుదుత్పత్తి తగ్గిపోయింది. మనకు ఆధారంగావుంటున్న మైసూరులో కూడా ఇదే పరిస్థితి ఏర్పడింది. మన మచ్‌ఖండ్, సీలేరులలో వుత్పత్తి పూర్తిగా నిల్చిపోయింది; రామగుండంలో కూడా పూర్తి వుత్పత్తిలేదు. మైసూరులోని శరావతి వెనుకబడింది. ఆంధ్రలోని కొత్తగూడెం, నెల్లూరు థర్మల్‌స్టేషన్లు, తుంగభద్ర మాత్రం యథాప్రకారం వుత్పత్తి చేస్తున్నాయి. అన్నీ మామూలుగా పనిచేస్తేనే 100 మెగావాట్ల కొరత. ముఖ్యమైనవి నిల్చిపోయినప్పుడు పరిస్థితిని వూహించడం కష్టంకాదు. అందుకే 25 శాతం కోత తప్పలేదు. ఆ కోతను అమలు జరపడంలో విచక్షణ వగైరాల విషయంలో లోటుపాట్లుతప్ప, కోతకు ఎవరినీ విమర్శించలేము, నిందించలేము.

తుంగభద్ర రిజర్వాయరులో నీళ్ళున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం అడిగింది 3500 క్యూసెక్కులు. మైసూరు ప్రభుత్వం వసేమిరాలేవుపొమ్మన్నది. మనం హక్కుగా అడగలేదు, జబర్దస్తీగా కూడా అడగలేదు; మానవతాదృష్టిలో జలదానం చేయమని, ఎండిపోతున్న పైర్లకు ప్రాణంపోయమని ప్రాధేయపడ్డాము. దేశమంతా ఒకటను కుంటుంటాంకాని; ఇటువంటి పరీక్షలొచ్చినప్పుడు ఒక్కోరాష్ట్రం ఒక్కో స్వతంత్ర దేశమా అనిపిస్తుంటుంది. అన్నిరాష్ట్రాలు ఒకదేశంలోనివే అయినప్పుడు, ఒకరి కష్టసుఖాల్లో ఇంకొకరు ఆదుకోకపోతే; ఆ కష్టసుఖాలూ అందరికీ ఎప్పుడో ఒకప్పుడు వచ్చేవేనని తలంచలేకపోతే-ఒకజాతి, ఒకదేశం అని చెప్పుకునేదెట్లా? సిగ్గుచేటు గదా! ఈ పన్నా పాల్లో అదర్శాల్లో వర్ణించదంతప్ప, క్రియలో గోడలుకట్టుకొని, గిరులు గీసుకొని, ఒక్కోసందర్భంలో పరమ శత్రువులుగా కూడా వుంటున్నామేమో ననిపిస్తుంది.

ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ అడిగిన 3500 క్యూసెక్కుల నీటిని, మైసూరు తనకు నిజంగాలేక నిరాకరించివుంటే, అపార్థం చేసుకోలేము. తనవద్ద అదనంగా నీళ్లు వున్నాయంటే, కృష్ణనీటి వివాదంలో తన వాదం భంగమవుతుందనే దురుద్దేశంతో లేవు పొమ్మంటున్నది. అది గ్రహించే ఆంధ్రప్రభుత్వం ఆ విషయంకూడా స్పష్టంచేసింది. ఆ వివాదానికి దీనికి ముడిపెట్టబోమని చెప్పింది; కేవలం కారుణ్యభావంతో పైర్లను కాపాడమని కోరిం. ఆ కారుణ్య హృదయంకూడా లేకుండాపోయింది వ్యక్కమన్న మైసూరుకు! కేంద్ర ఇరిగేషన్‌మంత్రి డాక్టరు కె. ఎల్. రావు, తుంగభద్ర కంట్రోల్ బోర్డు ఛైర్మన్ హైదరాబాదు వచ్చిపోయారు; విషమ పరిస్థితిని స్వయంగా పరిశీలించి పోయారు. ఇప్పుడీ సమస్య ప్రధాని ఇందిరాగాంధీ చేతిలో వుందట. ఆమె యీ వివాదంలో జోక్యం చేసుకొన్నట్టు, ఆంధ్రప్రభుత్వం తరఫున మైసూరు ముఖ్యమంత్రితో సంప్రదించినట్టు తెలుస్తూంది. మైసూరు పునరాలోచించాలని, తనపట్టు విడవాలని, ఆంధ్ర ప్రాంతానికి సహాయమందించాలని ఆమె సూచించింది. అందుకు మైసూరు ముఖ్యమంత్రి ఉర్స్ తన మంత్రిమండలితో చర్చించగలనని కూడా అన్నాడు. ప్రధాని జోక్యంవల్లనైతేనేమి, మైసూరు పునరాలోచన ఫలితంగానైతేనేమి ఆంధ్రకు నీళ్ళిచ్చేందుకు మైసూరు ముఖ్యమంత్రి అంగీకరించవచ్చు. ఇందిరాగాంధిని కాదనలేక, ఆమెమాట త్రోసివేయలేక యీ సమస్యను తాత్కాలికంగా పరిష్కరించడానికి మైసూరు ప్రభుత్వం పూనుకోవచ్చు. లేక తన మునుపటి వాదాన్ని, పట్టుదలను వీడకుండావుంటే ప్రధాని ఇందిరాగాంధి మైసూరు ప్రభుత్వాన్ని ఆదేశించవచ్చు; అప్పుడు మైసూరు మనకు నీళ్ళు ఇవ్వవచ్చు. అది వేరేసంగతి.

కాని నీరు, విద్యుచ్ఛక్తి వంటి సంపదలు దేశ ప్రజలందరికీ చెందాలి; అవి జాతీయ సంపదలు కావాలి; రాష్ట్రాల ప్రత్యేక పరిస్థితులు, అవసరాలు పరిగణనకు తీసుకోకూడదనేది మా భావంకాదుకాని, వీటిమీద రాష్ట్రాలకు హక్కుభుక్తాలు వుండకూడదు. వీటి వినియోగాన్ని శాసించే అధికారం వారికి వుండకూడదు. ఆంధ్రప్రదేశ్‌కు ఈ ఏడు నీటికొరత ఏర్పడింది కాబట్టి, మైసూరు నిరాకరించింది కాబట్టి ఆ ఆవేశంలోనో, ఆక్రోశంతోనో మేమీసూచన చేయడంలేదు. ఒక నదీజలంకాని, లేక విద్యుత్ ప్లాంటుకాని, ఆరాష్ట్ర అవసరానికిపోగా మిగిలింది ఇతర ప్రాంతాలకు వినియోగమయ్యేట్టుండాలి. ఆ వినియోగం కేంద్ర ప్రభుత్వంద్వారా జరగాలి. గంగా-కావేరీలను కలిపే పథకం ఒకటి అప్పుడప్పుడు ప్రస్తావనకు వస్తుంటుంది. విద్యుచ్ఛక్తి జాతీయ 'గ్రిడ్'ల ఆలోచన కూడావుంది. ఇవి అమలు జరగాలి. అప్పుడు కాని రాష్ట్రం రాష్ట్రం మధ్య వివాదాలుపోవు; తాము పరాయివార మనేభావం ప్రజలకుపోదు; జాతీయ భావం, జాతీయదృష్టి అలవడదు. నీరు, విద్యుచ్ఛక్తి కొరతనుతీర్చే పథకాల అమలుతోపాటు; ఈ దేశీయకరణకూడా అవసరం. ఆరోజులెప్పుడొస్తాయోమరి!

జనవాణి

అన్యాయమే!

24-3-72 'జమీన్‌రైతు' సంపాదకీయం 'నెల్లూరుకు అన్యాయం' విమర్శనాత్మకంగావుంది. పదవుల పంపకంలోను, యితర అన్ని రంగాల్లోను హరిజన గిరిజనులనే వెనుకబడినవారుగా గుర్తించి, ఆర్థికంగా వెనుకబడినవారిని విస్మరించడం జరుగుతుంది. మనది మత ప్రసక్తిలేని లౌకిక రాజ్యమని పేరుపెట్టుకున్న కులాలు, మతాలకు అధిక ప్రాధాన్యత యివ్వబడ్తూంది. వెనుకబడిన కులాలుగా ప్రభుత్వం గుర్తించిన వాటిలో సంపన్నులున్నారు; అగ్రకులాలని చెప్పబడుతున్న వాటిలో నిరుపేదలున్నారు; భిక్షాటనతో జీవితం వెళ్ళబుచ్చుతున్నవారున్నారు. ప్రభుత్వం లెక్కవక్కలుతీస్తే బిచ్చగాళ్ళలో యెక్కువమంది హరిజన గిరిజనేతరులుగానే వుంటారు. హరిజనుల్లో విద్యాధికులున్నారు. వాళ్ళకు అవకాశాలు సమృద్ధిగా కల్పించబడ్తున్నాయి. ఇతర కులాలవారికి చదువుకునే అవకాశంలేక, బ్రతుకుతెరువు కానక కృంగిపోతున్నారు. ఈ దృష్టితో మంత్రివర్గ నిర్మాణం జరుగక; కులాల ప్రాతినిధ్యంమీద బలహీన వర్గాలకు ప్రాముఖ్యత అన్నపేర జరిగింది. ఈ వర్గీకరణ న్యాయమైనదిగా కన్పించడంలేదు. నెల్లూరు ప్రాతినిధ్యం మంత్రివర్గంలో లేకపోవడానికి కారణమేమిటో నాయకులు చెప్పలేదు. అభివృద్ధి అన్నది కులాలవారీగా జరగాలా, ప్రాంతాలవారీగా జరగాలా? ఏ విధంగా చూచినా నెల్లూరు వెనుకబడిన ప్రాంతమే! దీనికి మంత్రివర్గంలో ప్రాతినిధ్యం లేకపోవడం నిజంగా అన్యాయమే!

నెల్లూరు — ఆర్. ఆర్. రావు

★ ★ ★

మీ సంపాదకీయం 'నెల్లూరుకు అన్యాయం' చదివి ఆశ్చర్యపోయాము. జిల్లావాసి మంత్రివర్గంలో లేకపోవడం ఒక విధంగా కొరతే అయినా, ముఖ్యమంత్రి పి. వి. మన శాసనసభ్యులకు మంచి గుణపాఠం చెప్పారనిపిస్తుంది. జిల్లా నాయకులలోని అనైక్యత, ఒకరిని తొక్కి ఇంకొకరు పైకిరావాలనేతపనహ జిల్లాకు మంత్రిత్వం రాకపోవడానికి కారణమని మా అభిప్రాయం. గత పర్యాయం ఆనం రె మంత్రివర్గంలో వుండినారు. జిల్లాలో ఏమి అభివృద్ధి జరిగింది? అలాంటప్పుడు ప్రాతినిధ్యం లేదని ఎందుకు గోల పెడుతున్నారు!

సోమశిల విషయంలో జరిగిన జరగుతున్న జాప్యం విషయంలోను; శ్రీహరికోట ఉద్యోగాలలో నెల్లూరు జిల్లా వాసులకు జరిగిన అన్యాయాన్ని ఈ (వి) నాయకులంతా సరిదిద్దగలిగారా? మంత్రిత్వాలు లేకుంటే పనులు జరగకూడదా? ఇప్పటికైనా నాయకులందరు ఒకటై, పార్టీ వర్గరహితంగా జిల్లా సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయడం అభిలషణీయం.

ముఖ్యమంత్రి పి. వి. ఎన్నికలముందు వాగ్దానంచేసిన నెల్లూరుకు రెండవ ఫస్టు గ్రేడ్ కాలేజి త్వరలో ప్రారంభమయ్యేట్టు చూడాలి. ముందు అనుకున్నట్టుగా యూనివర్శిటీవారు చిత్తూరు, కడప పట్టణాలలో పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులు ప్రారంభించలేదు. కావున విద్యుకాలేజీలుకల నెల్లూరు జిల్లాలో - నెల్లూరులో- ఈ పి.జి.కోర్సులు ప్రారంభించబడుటకు కృషిచేయాలి. తిరుపతికి 40 మైళ్ళలో వున్న చిత్తూరులో కాకుండా, దూరంగావున్న నెల్లూరులో ఈకోర్సులను ప్రారంభించడం సమంజసం.

అట్లనే నెల్లూరు టవున్ స్వరూపంకూడా మారాలి. పేరుకు ట్రంకురోడ్డేకాని, మెటల్ రోడ్డు నయంగా వుంటుంది. ఈ విధంగా చేయవలసినవి ఎన్నోవున్నాయి. మంత్రిత్వానికి పడేపాట్లను, ఈ అభివృద్ధి కృషికి మరలిస్తే జిల్లావాసులకు అది మంచిది.

తిరుపతి —ఇద్దరు నెల్లూరువిద్యార్థులు

▲

—కొరవ 8 వ పేజీలో

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
ప్రజాపనులు (రహదార్లు మరియు భవనములు) శాఖ

సవరణ నోటీసు

నెంబరు : 11422/D1/71 తేది : 21-3-72

సూపరింటెండింగు ఇంజనీరువారి కార్యాలయము, నెల్లూరుసర్కిల్, నెల్లూరు.

టెండరనోటీసు నెంబరు 6/71-2 తేది 18-12-71 మరియు సవరణ నోటీసు నెంబరు 11422/D1/71 తేది 25-1-72 మరియు తేది 23-3-72 గాను సవరణ.

ఈ క్రింద నుదహరించిన పనులకు టెండర్లు తీసికొనబడు గడువు తేది 30-3-72 నుండి 29-4-72 తేదికి పొడిగించబడినది.

వరుసనెంబరు.	పనిపేరు.
1.	పూతలపేట నాయుడుపేటరోడ్డు అభివృద్ధిచేయు పథకముక్రింద కిలోమీటరు 64/1-2 లో కాసువే అభివృద్ధిచేయుట, మరియు కిలోమీటరు 68/2 లో డిప్పు అభివృద్ధిచేయుట.
2.	—డిటో— కిలోమీటరు 65-00 నుండి 65-20, 68-00 నుండి 68-40, 75-20 నుండి 75-50 మరియు 76 నుండి 79 వరకు రోడ్డు వంకరలను సరిచేసి కిలోమీటరు 96 నుండి 106 వరకు వెరమ్మ వెడల్పుచేయుట.

టెండరు షెడ్యూలుకొరకు దరఖాస్తులు తేది 19-4-72 సాయంత్రము 5 గంటలవరకు సూపరింటెండింగు ఇంజనీరువారి కార్యాలయములో తీసికొనబడును. సదరు టెండరు షెడ్యూలు 21-4-72 తేది నుండి 25-4-72 వరకు ఆఫీసు పనిచేయు కాలపరిమితులలో సూపరింటెండింగు ఇంజనీరువారి కార్యాలయమునుండి పొందవచ్చును.

షరా :- ఇతర నిబంధనములలో ఏమియు మార్పులేదు.

సూపరింటెండింగు ఇంజనీరు,
ప్రజాపనులు, రహదార్లు మరియు భవనములశాఖ,
నెల్లూరు సర్కిల్, నెల్లూరు.

నిక్సన్‌కు జ్ఞానోదయమైంది- ఇక భుట్టో బుద్ధిమంతుడౌతాడా?

మా రాజకీయ పరిశీలకుడు

ఎట్టకేలకు నిక్సన్‌కు జ్ఞానోదయమైంది. ఆలస్యంగానైనా అమెరికా వాస్తవాన్ని చూడగలిగింది. మా దగ్గర తప్పలేదు. అన్నార్త శరణార్థులమానుకున్నందుకు ప్రపంచ దేశాల దృష్టిలో అమెరికా చిన్నబోయింది; తీవ్రవిమర్శలకు గురయింది. అంటూ ముట్టు నిక్సన్ ప్రభుత్వం మొహంవాచేటట్టు మాట లనిపించుకున్నది. ఆ మచ్చ అమెరికా చరిత్రలో చిరకాలం నిల్చిపోతుంది. అయితే యింతకాలం తర్వాతైనా నిక్సన్ మహాశయునికి మంచిబుద్ధిపుట్టినందుకు అందరూ సంతోషం వ్యక్తంచేస్తున్నారు. అమెరికా విదేశాంగనీతిలో వియత్నాం ఒక కళంకం; చెప్పినమాట; తలెరిగి పెట్టినవాత. అమెరికాకు శాశ్వత మిత్రులులేరు; శాశ్వత శత్రువులూలేరు. ఏ దేశాన్ని కూడా శాశ్వతంగా దూరంచేసుకొనే సాహసం అమెరికాకు లేదు. అగర్రశత్రువులుగా చరిత్రలో ప్రసిద్ధికెక్కిన చైనా, రష్యాలు యిప్పుడు అమెరికాకు స్నేహితులు. పరిపక్వగడ్డితగ్గ ముంటుండిన అమెరికా చైనా సంబంధాలు అనూహితంగా మారిపోయాయి. దానివెనుక యెన్ని కారణాలైనా వుండ నివ్వండి; అది అమెరికా వైఖరిలో కార్యాణంగా భావించవచ్చుగదా! ఈపరిస్థితుల్లో బంగ్లాదేశ్‌నుమాత్రం దూరంచేసికొని బంగ్లాదేశ్ కూడా అలానే ఏర్పడిపోయే ప్రమాదాన్నుండి నిక్సన్ తేరకొన్నందుకు, అమెరికన్ పత్రికల, ప్రజల అభీష్టం, అభిప్రాయాలు నిక్సన్ గుర్తించి ప్రవర్తించినందుకు అభినందనీయుడయ్యాడు.

బంగ్లాదేశ్ అవతరించి నాలుగునెలలైంది. 56 దేశాలు ఆ క్రొత్త దేశ అవతరణను హర్షించాయి. అయినా నిక్సన్‌కు యీ నిజం మ్రింగుడుపడలేదు. పాకిస్తాన్ మీద అభిమానం, భుట్టో పట్ల ఆదరం అడ్డుగోడలుగానిల్చి బంగ్లాదేశ్‌ను ఆతనిచూపుకు అననివ్వలేదు. నెలగునెలల తర్వాత, 56 దేశాల తర్వాత, 57 వ దేశంగా అమెరికా బంగ్లాదేశ్‌ను గుర్తించడానికి సిద్ధమయింది. అగ్రరాజ్యాలలో ఒక్క చైనామినహా అన్ని రాజ్యాలూ బంగ్లా దేశ్‌ను గుర్తించాయి. వాటిలోకూడా అమెరికా చివరదయింది. ఏమైతేనేం- యిప్పటికి బంగ్లా దేశ్‌తో సత్సంబంధాలను పెట్టుకోవాలని, స్నేహహస్తం చాచాలని అమెరికా వుర్రెలో ఒక మంచి ఆలోచనపుట్టిందంటే అది యావత్ ప్రపంచానికీ హర్షనీయం. పాకిస్తాన్ ప్రభావంనుండి, చైనా కొత్తసంబంధాన్నుండి నిక్సన్ తేరుకోగలిగాడు; కళ్ళుతెరచి నిజం చూడగలిగాడు. అందుకు సంతోషిద్దాం!

ముజిబ్ మొనగాడనిపించుకున్నాడు క్రొత్తదేశానికి నాయకత్వం వహించడంలో తనకు తానేసాటి అనిపించుకున్నాడు. పదిరోజుల్లో అమెరికా బంగ్లాదేశ్‌ను గుర్తించకపోతే ఢాకాలోని అమెరికన్ మిషన్‌ను మూసివేయగలమని ముజిబుర్ రహమాన్ చేసిన హెచ్చరిక ఉత్త బెదిరింపుకాదు; ఆర్భాటపు ప్రగల్భంకాదు. తత్వమెరిగి ప్రపంచ అభిప్రాయానికి భిన్నంగా, విరుద్ధంగా పోవలసిన అవసరం అమెరికాకులేదు. పైగా-'తూర్పుపాకిస్తాన్' అన్నది యిక పాతకలమాత్రమేనని అమెరికా తెలుసుకొన్నది. తూర్పు పాకిస్తాన్‌ను మళ్ళీ యీ భూమిమీద ప్రవేశపెట్టడం తవానికి ప్రాణంపోయడమంత అసంభవమని గుర్తించగలిగింది. ఆ ఆశ వదలుకున్నది. అందువల్ల నే-పోయిన ఆశపోగా, వున్న వాస్తవాన్ని కళ్ళుజూడగలిగింది.

అమెరికాలో డాలర్లు పండుతాయి; ఆ డాలర్లతో మిత్రులను కొనుక్కోవచ్చు కాని ముజిబ్ ఆ పప్పులుడకనివ్వలేదు. డాలర్‌శక్తి అజేయమని నిక్సన్ పొరబడ్డాడు. ఆ పొరపాటును ఆలస్యంగానైనా దక్కదిద్దుకున్నాడు. మానవతాదృక్పథంతో అమెరికా చేసే ఆర్థికసహాయం రాజకీయాలకు అతీతమైనదిగా వుండాలన్నది నిర్వివాదాంశం. అలానేవుండాలికూడా! ఐతే, బంగ్లాదేశ్‌ను గుర్తించకుండా, దానికి ఆర్థిక సహాయం చేయడం పరస్పర విరుద్ధమైన విధానాన్ని ప్రతిబింబిస్తుంది. రెండుదేశాలమధ్య దౌత్య సంబంధాలు నెలకొన్ననాడే సహాయ కార్యక్రమం నిర్విఘ్నంగా సాగేందుకు అవకాశముంటుంది. ఇప్పుడా లోపం పూరింపబడింది గనుక యిక బంగ్లాదేశ్ పునర్నిర్మాణంలో అమెరికా హృదయపూర్వకంగా సహకరిస్తుందని ఆశించడంలో తప్పులేదు.

ఇక-భుట్టో కూడా బుద్ధిమంతుడవుతున్నాడా? అవుతున్నట్టు నటిస్తున్నాడు. అదినటనేనా? ఏమైతేనేం-భారతదేశంతో సంప్రదింపులకు భుట్టో సంసిద్ధుడయ్యాడు. అయితే అంతమాత్రాన ఫలితముంటుందా? భుట్టో బంగ్లాదేశ్‌ను గుర్తించనంతకాలం భారతదేశానికి సన్నిహితుడు కాలేడు. పాకిస్తాన్, భారతదేశాల సంప్రదింపులు ప్రారంభం కాబోయే ముందు బంగ్లాదేశ్‌ను భుట్టో గుర్తించాలి.

కాని భుట్టో అంత సులభంగా బంగ్లాదేశ్‌ను గుర్తిస్తాడనుకోవడం కేవలంభ్రమ. గుర్తించడమే జరిగితే అదొక లాభసాటి బేరంగా రూపొందాలని అతడి ప్రయత్నం. బంగ్లాదేశ్‌ను ఒక ఇస్లామ్‌దేశంగా ప్రకటిస్తే ఆ తర్వాత తాను దాన్ని గుర్తిస్తానని అతడొక కండిషన్ పెట్టాడు. ఆ విధంగా అయితే బంగ్లాదేశ్ తనకు సన్నిహితం రావడానికి, కాలంకలిసివస్తే తన ప్రాభవం క్రిందికి తిరిగి రావడానికి అవకాశముంటుందని ఆశ!

భుట్టో ప్రయత్నం ఫలించబోదు. భారత్-బంగ్లాను వేరుచేయాలని, వైరం కల్పించాలని భుట్టో వేసే యెత్తుగడలకు అర్థంలేదు. సునిశితమైన మేధస్సు కలిగిన రాజకీయవేత్త కెవరికైనా యీ సత్యం బోధపడుతుంది. ఇస్లాం దేశాలన్నీ భుట్టో మాట మీద నడవకపోలేదు; బంగ్లాదేశ్‌ను కొన్ని ఇస్లాందేశాలుకూడా గుర్తించాయి! అందరూ భుట్టోకు వంతపాట పాడలేదు. మలేషియా, ఇండోనీషియా స్వతంత్ర వైఖరిని ప్రదర్శించి బంగ్లాదేశ్‌ను గుర్తించాయి.

ఇక ఆ ప్రయత్నానికి భుట్టో తిలోదకాలివ్వాలివస్తుంది. పోతే-మిగిలేది బంగ్లాదేశ్‌ను యథాతథంగా గుర్తించడమే! యుద్ధఖైదీల సమస్యవుంది. అది భారతదేశం, పాకిస్తాన్‌లకు మాత్రమే సంబంధించినదికాదు అందులో మూడవపార్టీ-ముఖ్యమైనపార్టీ-బంగ్లాదేశ్. ఈ మూడుదేశాలు కలిసి చర్చించనిదే ఆ సమస్య పరిష్కారం కాదు.

ప్రధాని ఇందిరాగాంధి పాకిస్తాన్‌తో సంప్రదింపులకు సిద్ధమేనన్నది! ఉన్నతాధికారుల స్థాయిలో ప్రథమ సమావేశం, చర్చలు ప్రారంభం కావడానికి; రెండు దేశాల అధిపతుల సమావేశానికి ముందు ప్రాథమిక చర్చలుగా అవి కొనసాగడానికి ఇందిరాగాంధి అంగీకరించినట్టు వార్తలు వచ్చాయి. ఇందుకు అగ్రరాజ్యాల ప్రయత్నంకూడా తీవ్రంగానే వుంది. అయితే-ఇందిరాగాంధి షరతులేమీ లేకుండానే పాకిస్తాన్‌తో సమావేశానికి అంగీకరిస్తుందా? అంగీకరించినా అందువల్ల సాధించేదేముంటుంది? పాకిస్తాన్ మెడలు వంచి, బంగ్లాదేశ్‌ను గుర్తింపచేసి, ఆ తర్వాత చర్చలకు అంగీకరిస్తే, అవి అన్ని విధాలా ప్రయోజనకరంగా వుంటాయి కదా? లేక యిప్పుడు చర్చలకు అంగీకరిస్తే, అద్యతన భవిష్యత్తులో బంగ్లాదేశ్ గుర్తింపుకు పాకిస్తాన్‌ను ఒప్పించగలమని ఇందిరాగాంధి విశ్వాసమా? భుట్టో ఇందుకు లొంగుతాడా? —కాలమే నిర్ణయించాలి!

English Tutorial Institute

For II Year B. A., B. Sc.,

Individual attention to each student

for details please meet:

DURBHA RAMAMURTHY M. A. B. Ed.,

Former Head of the English Dept. V. R. C.

17/1 RAYAJI St, NELLORE.

No 6 ... 1

KATA MARK CIGARS

కాట మార్కు చుట్టలు

KATA MARK CIGARS

Md. ABDUL RAHIMAN, R.N.PET, NELLORE

శ్రేష్ఠమైన

కాట మార్కు

చుట్టలనే వాడండి.

గమనిక: మా శ్రేష్ఠమార్కును ఇతరులు ఉపయోగించినా, అనుకరించినా చర్యతీసుకొనబడును.

గమనించారా?

● చైనా యాత్రలో నిక్సన్- చౌ ఎన్ లాయ్ మహాశయులు చాలసేపు సోవియట్ యూనియన్ స్థితిగతులను తమదేశాలపట్ల ఆ రాజ్యపు వైఖరిని చర్చించారని జపాన్ వారికి తెలిసింది. అమెరికన్ దేశాంగ ఉపమంత్రి మార్షల్‌గ్రీన్ నిగ్రన్ చైనా యాత్ర విశేషాలను జపాన్ ప్రధానికి వివరించడంకోసం జపాన్ వచ్చినపుడు పై మర్మం తెలిసింది.

చైనా అభిప్రాయంలో ఇప్పటికీ రష్యా ప్రథమశత్రువు. అమెరికాకు సైతం రష్యా పట్ల అంచే భయంలేకపోలేదు.

● జోర్డాన్ నదికి పరమట, తూర్పున కొన్నిప్రాంతాలున్నవి. పరమటి భాగాలు ఇజ్రాయిల్ ఆక్రమణలో వుంటెను. అందులో పాలస్తీనా, జెరుసలెం వున్నవి. జెరుసలెం నగరం రాజధానిగా పాలస్తీనా ప్రాంతాన్ని జోర్డాన్ రాజ్యంలో పరమటి భాగంగా- స్వపరిపాలన ననుభవించే భాగంగా చేస్తానని జోర్డాన్ రాజు హుస్సేన్ అన్నాడు.

కాని ఇజ్రాయిల్ అంగీకారం వున్నదని మొదట్లో అన్నారు. కాని ఆ రాజ్యం అటువంటి అంగీకారం లేదనివల్కింది. అరబ్ రాజ్యాలు, పాలస్తీనా గెరిల్లా దళాలుకూడా జోర్డాన్ పరమటి రాజ్యభాగ నిర్మాణానికి వ్యతిరేకంగా వున్నవి.

ఇటువంటి వాతావరణంలో హుస్సేన్ తన పథకాన్ని ఎందుకు తలపెట్టినట్లు? నిజం నిలకడమీద తెలుస్తుంది.

● కేరళలో ఒక వివాదం నూతనంగా రేగింది. వెనుకబడి వుండడం కులంరీత్యానా లేక ఆర్థికస్థితి రీత్యానా అనేచర్చ వచ్చింది. నాయర్ సర్వీస్ సొసైటీ, కేరళ కాంగ్రెస్ పార్టీ, ప్రజాసోషలిస్టుపార్టీ, కేరళ విద్యార్థి కాంగ్రెస్ సంస్థలు విద్య-కొలువు అనే రెండు రంగాలలో వెనుకబడిన తరగతులనబడేవాటికి రిజర్వేషన్ ఇక వద్దని వాదించినవి. సాలుకు మూడువేల రూపాయల ఆదాయం అంతకు తక్కువ వుండే వారందరికీ (అన్నితరగతులవారికీ) రిజర్వేషన్‌కోరతూ నాయర్‌సర్వీస్ సొసైటీ తీర్మానించింది.

వెనుకబడినవారి హితైషులు - వృద్ధికి వచ్చిన తరగతులలోని వారితోసహా-ఇంకా కొంతకాలం తరగతిరీత్యా వెనుకబడిన వారికి రిజర్వేషన్ వుండవలెనని భావిస్తున్నారు. కేవలం ఆర్థికపరిస్థితినిబట్టి రిజర్వేషన్ చేస్తే లోగడ ముందుకు వచ్చివున్న తరగతులకుచెందిన చదువరులకు ఎక్కువ లాభం చేకూరగలదని వారభిప్రాయపడుతున్నారు.

● సుప్రీంకోర్టు పెట్టుబడిపైన 12శాతం లాభించాలదు, 16 శాతం కావలెనన్నందువల్ల స్టాండర్డ్, ఫియట్, అంబాసడర్ కార్లధరలు పెరిగినవి. కార్లుమాత్రం దోషరహితంకాదు ఇదిట్లావుండగా, రేపటినుంచీ వందలకొద్ది వస్తువుల ధరలను ప్రభుత్వం నిర్ణయించబోతే చిక్కురాదా, దానిని ముందేఆలోచించుకోవద్దా అని పెద్ద పార్లమెంటుకు చెందిన పార్లమెంట్ మెంబర్ బాబూభాయ్ చినాయ్ ప్రస్తావించేసరికి ప్రభుత్వం లా కాలతో సంప్రదించి ఒక దిక్కును అన్వేషిస్తున్నదనే సమాధానం వచ్చింది

1970 లో ప్రభుత్వ పజాన కార్లు తయారుచేసేందుకు ఒక కమిటీ నివేదిక వచ్చిందనికూడా ఆ పార్లమెంట్ సమావేశంలోనే తెలియజేశారు. రెండు నెలలో దానిపై నిర్ణయం జరుగుతుందట. హిందూస్తాన్ మోటార్స్‌వారు తక్కువరకం కార్లు ఎక్కువధరలకు అంటగట్టడం గమనించారా అంటే ఆ సంగతి విచారణలో వున్నదని సమాధానం వచ్చింది.

ప్రకటన

నెల్లూరు టవున్ బిట్ I గ్రామం దర్గామిట్టలోని D. K. W. కాలేజి పక్కను, చెరువుకు తూర్పు, పొదలకూరు రోడ్డుకు పడమర, కాల్వకు ఉత్తరయొక్క హద్దుమలకు ఉత్తరముగానున్న సర్వే నెం 1576/1038-బి కు C. A. S. నెం 552/బి కులో సమిష్టిన మాకు య 4-92½ ట్లు భూమికి హక్కు అనుభవము కలిగియున్నది. సదరు భూమిలో మా భాగము పంపకముకాక సమిష్టిన యున్నది. మా హక్కు జిల్లాకోర్టు A. S. 235/65 నెంబరున దాయపరచబడియున్నది. సదరు సర్వే నెంబరులోని భూమిని శ్రీ యం యం. ఖాదర్ మొహిద్దీన్ అను అతను యింట్లస్థలములుగా విక్రయమునకు ప్రయత్నించుచున్నట్లు మాకు తెలియుచున్నది. సదరు భూమిని పంపకము చేయకుండ యీరకముగా అంకలో యేవరికే తముగాని ప్రత్యేకముగా విక్రయించుటకు హక్కులేదు. మెవరుగాని శ్రీ యం. యం. ఖాదర్ మొహిద్దీను వలన సదరు భూమిని కొనుగోలు చేసినయెడల సదరు విక్రయములు చెల్లవనియు, మా భాగము భూమిని బద్ధగించవని యిందుమూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.

—తిమ్మిరెడ్డి భూదేవమ్మ.

—ఆనం సుందరరామిరెడ్డి,

—గూడూరు వెంకురెడ్డి అండ్ బ్రదర్స్.

నర్సాపురం సబార్డినేటు జడ్జి కోర్టులో

E. P. 173 of 71 O. S. 15 of 71

గణ్ణం చిట్టి అమ్మాజీ —వాది (డి హో.)

వంకా సుబ్బారావు—ప్రతివాది (జె. డి.)

పై నెంబరు డిక్రీబట్టి ప్రతివాదివారాలాకు యీ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తి 21-6-72 తేదిన పైకోర్టువారి యెదుట బహిరంగవేలంలో విక్రయించబడును. వలయువారు వేలములో పాల్గొనవచ్చును.

షెడ్యూలు: పశ్చిమగోదావరిజిల్లా భీమవరం తాలూకా వీరవాసరం సబురిజిస్ట్రారులో చేరిన వంకా వేమవరం గ్రామం తాలూకు:—

1. ఆర్. యస్. నెం. 111 పూరా య 5-38 ట్లులో య 3-38 ట్లుకు హద్దులు [తూ-ఉ] వంకా రామచంద్రరావుగారి భూమి [ద] వంటకాలువ [ప] వంకా వెంకట్రావు భూమి యీ హద్దుల మధ్య య 3-38 ట్లు.

2. ఆర్. యస్. నెం. 4/2 పూరా య 3-08 ట్లులో య 0-60 ట్లుకు హద్దులు [తూ] రోడ్డు [ద-ఉ] వంకా లా. కి రామయ్య భూమి [ప] తోలేరు మురుగుకాల్వ యీమధ్య యు 0-60 ట్లు 3. ఆర్. యస్. నెం. 17/6 పూరా య 0-68 ట్లు 4. ఆర్. యస్. నెం. 48/4 పూరా య 1-38 ట్లు 5. ఆర్. యస్. నెం. 29 పూరా య 4-36 ట్లులో య 0-39 ట్లుకు హద్దులు: [తూ-ఉ] వంకా వెంకటాచలం భూమి [ద] వంకా సుబ్బారావు భూమి [ప] వంకా నారాయణమూర్తి భూమి యీ హద్దులమధ్య య 0-39 ట్లు వెరసి య 6-41 ట్లు భూమిన్నీ యిందుల నానావిధ వంపృక్షములుసహా. ఆమీనా కిమ్మత్తు మొత్తం రూ. 45,900 లు.

వాదికిమ్మతు: 16-10-71 తేదిన తీర్పు బునస్తుడు గవర్నమెంటువారికి రూ.1500 లకు వ్రాయించియిచ్చిన loan bond and security bond బాబతు బాకీల మొత్తం సుమారు రూ. 3200 లకు లోబడి 1, 2, 3, 4, 5 ఐటములకు కిమ్మతు వరుసగా రూ. 10,000, 2,000, 2,000, 4,500, 1,200 లు మాత్రం.

—పి. వి. రాఘవరావు,

వాది అడ్వకేటు.

విద్యుచ్ఛక్తి కోత— రైతుల ఆక్రందన

విదేశ ప్రగతికైనా బారామీటరు విద్యుచ్ఛక్తి. ఒకదేశం ఉత్పత్తి చేసే, వినియోగించే విద్యుత్తునుబట్టి దాని అభివృద్ధిని నిర్ణయించవచ్చు. అలాగే రాష్ట్రాలున్నూ. ఈ విషయంలో మన ఇరుగుపొరుగు రాష్ట్రాలు తమిళనాడు, మైసూరు యెంతో ముందడుగు వేశాయి. 25 యేళ్ళ క్రితం మనకంటే యెంతో వెనుకబడివున్న తమిళనాడు యీనాడు గణనీయమైన అభివృద్ధిని సాధించి, దేశంలో ద్వితీయ స్థానాన్నాక్రమించింది.

రైతులోకం

మన రాష్ట్రంలో అన్ని జిల్లాలది ఒక యెత్తు; నెల్లూరుజిల్లాది ఒకయెత్తు! అన్ని జిల్లాలు యేదో ఒక ప్రాంతానికి చెందినదిగా పరిగణింపబడుతున్నాయి. తెలంగాణా, రాయలసీమ, సర్కారుజిల్లాల ప్రాంతాలలో దేనికిందకీ మనజిల్లా రాదు. ఆయాప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం యెన్నో విధాలుగా కృషిచేస్తుంది; కాని మనజిల్లాకు అవేవీ వర్తింపడంలేదు. మనం ఇటు రాయలసీమలో చేరము; అటు సర్కారు జిల్లాలలోకి రాము. మనదొక ప్రత్యేకప్రాంతమైంది. అందువల్లనే దీన్ని పట్టించుకునేవాడులేడు; పాటుపడేవాడు లేడు. ఏ.సి. సుబ్బారెడ్డి జీవించినంతకాలం మనజిల్లాకొక గుర్తింపు వచ్చింది. అది ఆయనతోనే పోయింది.

నెల్లూరంటే సంపన్న ప్రాంతమనే తప్పుడు అభిప్రాయమొకటి యేర్పడింది. డెల్టాప్రాంతమని, సమృద్ధిగావండే పొలాలని పేరువచ్చింది. నిజానికి పేరుగొప్ప ఊరుదిబ్బ అన్నటుంది మన పరిస్థితి. కలిగిరి రిజర్వాయరు క్రిందవున్న కొద్దిపాటి ప్రాంతం మినహాయిస్తే మిగతా అంతా మెట్టప్రాంతమే! రాయలసీమ మేలు; తెలంగాణా మేలు! పైపై అడంబరాలుచూచి, గూడూరు మైకా, నెల్లూరు మొలగొలుకుల నాణ్యంచూచి, పట్టుపువ చెలు, పేటు కండువాలుచూచి యిదేదో సిరిగల ప్రాంతమని అపోహపడుతున్నారు.

పెన్నకు పదిమార్లు వరదవచ్చినా మొదటికారుసైతం పంపుసెట్ల సహాయం లేనిదే పండడంలేదు. ఇక రెండోకారు పూర్తిగా పంపుసెట్లమీదనే ఆధారపడి వుంది.

నెల్లూర్లో థర్మల్ స్టేషనుందిగదా, కరెంటుకు కొరతేమి అని ధైర్యంగా రెండోకారు వేసిన రైతులు యీరోజు దిక్కుమొహం వేశారు; దిక్కుదిక్కుమంటున్నారు. విద్యుచ్ఛక్తి కోత రైతు గొంతు కోత! అకునిండా అన్నంపెట్టి, దీపం కాస్తా ఆర్పివేసినట్లయింది. ఈ చీకట్లో రైతు దిక్కుతోచక అల్లాడుతున్నాడు. ఎక్కువ పండించమంటారు; హరిత విప్లవం వర్ధిల్లాలంటారు. రైతే యీ దేశానికి వెన్నెముకంటారు! ఆ రైతు వెన్నెముకనే విరిచిపారేస్తున్నారు! రైతును దరిద్రుణ్ణి, నిర్భాగ్యుణ్ణి చేయడానికి ప్రభుత్వం సిగ్గుశరమూ లేకుండా పూనుకున్నది. మన నాయకులు టికెట్లుకోసం, మంత్రి పదవులకోసం విమానాల్లో పరుగులెత్తుతారు. ఢిల్లీలో, హైదరాబాద్‌లో మకాం వేసి తమ శక్తియుక్తులంతా ధారపోస్తారు! వాళ్ళకు రైతుగోడు వినిపించదు. రైతు బాధ కనిపించదు. ఇక వాళ్ళను నమ్ము

—కొరవ 11 వ పేజీలో

చీడలను అరికట్టడంలో సరికొత్త పద్ధతులు

మొక్కలకు వచ్చే చీడల, తెగుళ్ళ వలన మనకు సాలీనా పండే పంటలో 15 నుండి 20 శాతము నష్టము సంభవిస్తూంది. ముఖ్యముగా వరిచేలలో ధాన్యపు గింజకు ఏర్పడే పురుగు, లేత మొక్కలకు వచ్చే బూజుతెగులు, నిలువ చేసిన ధాన్యమును తినివేసే ఎలుకలు ఎక్కువ ఆహారధాన్యములను ఉత్పత్తి చేయుటకు మనము చేస్తూన్న ప్రయత్నమును విఫలము చేస్తూన్నాయి.

రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అనుసరించుటతో పాటు చీడల ద్వారాను, తెగుళ్ళద్వారాను పంటలకు కలిగేనష్టమును అరికట్టాలి. అప్పుడు మాత్రమే మనము ఎక్కువ పంటలు పండించగలుగుతాము.

విత్తనముల ద్వారా మొక్కలకు వ్యాపించే తెగుళ్ళవలన ప్రతిసంవత్సరమూ పంటలకు విపరీతమైన నష్టము సంభవిస్తూంది. గోధుమ పంటకు వచ్చే హిల్‌బంట్ తెగులు, బార్లీపంటకు వచ్చే మచ్చతెగులు, జొన్నపంటకు వచ్చే మచ్చ తెగులు, ఒట్టు పంటకు వచ్చే మచ్చ తెగులు మొదలైన వాటివలన మొక్కలకు 10 శాతమువరకు నష్టముసంభవిస్తూంది.

తగిన రక్షణ చర్యలు తీసుకొని నట్టయితే వీటిని సులభముగా అరికట్టవచ్చును. ఇటువంటి తెగుళ్ళను తక్కువ ఖర్చుతోను, సులభముగాను అరికట్టుటకు క్రిమినాశక ఔషధముల ద్వారా శుద్ధిచేయబడిన విత్తనములను ఉపయోగించాలి. విత్తనములను చల్లుటకు ముందు వాటిని ఉప్పునీటితో బాగుగా శుద్ధిచేయాలి. అందువల్ల తేలికయైన తెగులుసోకిన, ఎండిపోయిన విత్తనములు తొలగించబడి, నాణ్యమైన, దృఢమైన, శీఘ్రముగా మొలకెత్తే విత్తనములు మిగిలిస్తాయి. తరువాత వాటిని పరిశుభ్రమైన నీటిలో కడిగి విత్తనములుగా ఉపయోగించవచ్చు.

చేలలో కలుపు మొక్కలు పెరగకుండా చూడాలి. కలుపుమొక్కలు ఎక్కువగా పెరిగే స్థలములలో వాటిని అరికట్టే ఔషధములను వ్యవసాయశాఖవారి సలహాననుసరించి ఉపయోగించాలి. మొక్కలను 10 నుండి 12 రోజులకొకసారి పల్చన చేయాలి. అంతేకాకుండా మొక్కలకు అవసరమైనప్పుడు నీరుపెట్టుచుండాలి. మొక్కలు పెరిగే సమయములో అవి ఏ పరిస్థితిలోనూ వాడిపోకుండా చూడాలి. నేలలోకనుక ఎక్కువగా చెదపురుగులు

ఐ. సి. ఎ. ఆర్.

వున్నట్లయితే విత్తనములు చల్లుటకుముందు నేలను ఒకసారి ఎండ్రిన్, హెప్టాక్లోర్, క్లోర్డెన్, డయల్డ్రిన్‌లను 5 నుండి 6 శాతము బూడిదకు 7 నుండి 10 కి. గ్రా. లొన కలిపి నేలపై చల్లాలి. పంటలు పండించే ఋతువులో మొక్కలకు అనేక చీడ పురుగులు పట్టుతాయి. వీటిని అరికట్టుటకు ఆ పంటకు వాడవలసిన క్రిమినాశక ఔషధములను వ్యవసాయశాఖ వారి సలహా ప్రకారము ఉపయోగించాలి. పంటను కోయుటకు 15 రోజులు ముందుగా ఏ మందులూ చల్లరాదు.

—కొరవ 8 వ పేజీలో

ప్రొద్దుపొడుపు రైతుకు ఆదాయం— చమురు హృద్రోగులకు ఆరోగ్యం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నూనెగింజల పంటలు పండించటములో అగ్రస్థానము వహించుచున్నది. ప్రతిఏటా దాదాపు 50 లక్షల ఎకరాలలో భోజనానికి పనికివచ్చే నూనె గింజల పంటలను పండించుచున్నారు. కాని మన అవసరములకు మించిన పంట పండుటలేదు. కాబట్టి మనం ఏటా కొన్ని లక్షల రూపాయల విలువగల నూనెలను ఇతర దేశములనుండి దిగుమతి చేసుకొనుచున్నాము. ఈ దిగుమతులను తగ్గించుటకుగాను భోజన తైలముల ఉపయోగములలో మార్పులు తీసుకొని వచ్చుటకుగాను ప్రప్రథమముగా 1971-72సంవత్సరములలో ప్రొద్దుపొడుపు పువ్వు పంట ప్రవేశ పెట్టబడినది. ఈ పంట 3 నెలలో కోతకు వస్తూ 200 నుండి 300 రూపాయల సేద్యపు ఖర్చుతో 500 నుండి 800 రూపాయలు నికరాదాయములో సులభముగా పండించుకొనవచ్చును.

ఈ విత్తనములయందు 45 శాతం నూనె వుంటుంది. ఈ విత్తనముల నుండి గ్రామీణ ప్రాంతములలో నుండే గానుగలు కూడ నూనె తీయుటకు తగినవిగా వున్నవి. గానుగలలో నూనె ఆడించినచో వేరుశనగ విత్తనం మాదిరి 100 కె. జి. లకు 35 కె. జి. ల నూనె దిగుబడి వస్తుంది. యంత్రముల సహాయము వలన ఎక్స్‌పెల్లర్‌లో విత్తనం ఆడించినచో 45 శాతంనూనె దిగుబడి వుండును. ఈనూనె "డాల్డా" తయారీకి బాగా ఉపయోగపడుతుంది. ఈ నూనెను వేరుశనగ నూనెకు బదులుగా వంట నూనెగా ఉపయోగించుకొనవచ్చును. హృద్రోగము, రక్తపుపోటు గలవారు ఈ నూనెను నిరభ్యంతరముగా ఉపయోగించుకొన వచ్చును. వేరుశనగనూనెతో చేసిన వంటకాలు తినరాదు. ఈ నూనెతోచేసిన వంటకాలు నువ్వుల నూనెతోచేసిన వంటకాలు మాదిరిగా వుంటాయి. ఈ నూనెలో "లైనోలిక్ ఓలిక్ యాసిడ్సు", ఇతర రకాలైన "అమైనోయాసిడ్సు" వుంటాయి. వేరుశనగనుండి తయారైన డాల్డాలో ఎ.డి.ఇ. విటమినులుంటాయి. ఈ నూనెలో ఎ.డి.ఇ. విటమినులకు తోడు 'కె' విటమినుకూడా వుంటుంది.

కాబట్టి రక్తనాళములలో రక్తము గడ్డ కట్టుకొనే పరిస్థితి రాకుండా అడ్డుకొని హృద్రోగము, రక్తపుపోటు మున్నగు రక్తప్రసారపు వ్యాధులు రాకుండా అరికట్టును.


ఈ విత్తనం వేయించిన తర్వాత పచ్చిన పప్పును వేరుశనగ పప్పుమాదిరి పచ్చడి చేసుకొనవచ్చును. సదరు పచ్చడి నువ్వుల పచ్చడి మాదిరిగానే వుంటుంది.

ఈ నూనెతో చేసిన మినపగారెలు (మినప వడలు) ఈ విత్తనముతో చేసిన పచ్చడి నెల్లూరు(దక్షిణం)జిల్లా వ్యవసాయ శాఖ ఆఫీసరుగారి ఆధ్వర్యంలో పొదలకూరు చిరు ధాన్యముల పరిశోధనాస్థానం

కె. విశ్వనాధమూర్తి
జిల్లా వ్యవసాయశాఖాధికారి
(ఆయిల్ సీడ్స్)

సందర్శించుటకు వచ్చిన ఆదర్శరైతులకు స్థానిక ఆయిల్ సీడ్సు ఎక్స్‌టెన్షన్ అసిస్టెంటుగారు 23-2-72 తేదీన అల్పాహారవిందు యిచ్చినారు. అల్పాహారవిందు తర్వాత రైతులు ఈనూనె పచ్చడి వగైరాలు రుచి విషయంలో సంతృప్తిని వెల్లడించినారు. ఇది ప్రత్యక్షానుభవం.

ఈ పైరు 3 నెలలో పంటకు వస్తుంది. కాబట్టి బహుసస్య విధానములలో బహుపంటల మార్పిడిలో సునాయాసముగా యిముడ్చుకొనవచ్చును. అన్నివిధాల ఈ పంట అనుకూలముగా వున్నది. స్థానిక నూనెమిల్లువారుకూడా ఈ విత్తనం నూనె పిట్టు వగైరాల గుణగణాలపై వ్యాపార విషయాలలో మార్కెటింగుకు సంబంధించి సంతృప్తిని వెల్లడించినారు. అందువలన రైతుసోదరులు ఈ పంటను అధికముగా పండించి వారి ఆర్థికావసరాలను, భోజన తైలముల అవసరాలను తీర్చుకొనుటకు అభివృద్ధి చేసుకొనవలసిందిగా కోరుచున్నాము.



జమ్మివారి లివర్ క్యూర్

– పరిశోధించి, వాడి, ఋజువు చేయబడింది.

మన దేశంలో పిల్లలకు ప్రాణహానికరమైన జబ్బులలో లివరు జబ్బు ముఖ్యమైనది.
కామెరలు, లివరు పెరగటం మొదలైన లివరు జబ్బులన్నిటికీ జమ్మివారి 'లివర్ క్యూర్' మేలైన ఔషధమని ఋజువు చేయబడింది.
తుత్తునాగము, ఇనుము, బోరాన్, కాల్షియం మొదలైన లోహాల ధాతువులు చేర్చబడిన జమ్మిస్ 'లివర్ క్యూర్' శాస్త్రప్రకారం తయారైన ఆయుర్వేద ఔషధము.
ఇది జ్వరనివారిణి. జారీ మూత్ర విసర్జనకు సహకరిస్తుంది.
పిల్లల లివరు జబ్బులకు జమ్మివారి 'లివర్ క్యూర్' బాగా జబ్బులను కుదిర్చి లివరుకు బలాన్ని కలిగిస్తుంది.

పిల్లల లివరు సంబంధమైన రోగాలకు జమ్మివారి 'లివర్ క్యూర్' అమోఘమైనదని భారతదేశంలో మంది అనుభవజ్ఞులైన వైద్యులందరూ అంగీకరించారు.
జమ్మివారి 'లివర్ క్యూర్' పిల్లల లివరు రోగాలకు వాటివాటి ప్రత్యేక లక్షణాలు, పరిణామాలు, పరిస్థితులనుబట్టి మూడు రకాలుగా లభిస్తుంది.

జమ్మివారి 'లివర్ క్యూర్'—
70 సంవత్సరాలుగా నమ్మకమైన ఔషధము

జమ్మి వెంకటరమణయ్య అండ్ సన్స్, మద్రాసు-4
తయారుచేయువారు: జమ్మి ఫార్మసూటికల్స్, మద్రాసు-28.

ఎన్.సి. మళ్లీ 'ఎల్.డి.సి.'!

కోట సమితి అధ్యక్షుడయ్యాడు

కోట పంచాయతీ సమితి అధ్యక్షుడుగా శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి 3 తేది సమావేశంలో ఎన్నుకోబడినాడు. ఆయన పేరును శ్రీ తూపిలి రామరాఘవరెడ్డి ప్రతిపాదించగా, శ్రీ గణపర్తి మార్కండేయ నాయుడు బలపరచాడు. పోటీలేదు.

చంద్రశేఖరరెడ్డి కోటసమితి అధ్యక్షుడు కావడం ఇది నాల్గవసారి. 1959 లో

పల్లెలు

నా౯ బ్లాక్ ప్రతినిధిగా ఎన్నికై, జిల్లాబోర్డు ఉపాధ్యక్షుడైనాడు. 1961 లో సమితి ప్రెసిడెంటయినాడు. 1962 ఏప్రెల్‌లో జి. ప. ఛేర్మె౯ అయినందువల్ల ఆ పదవి ఖాళీ అయింది; ఆయన స్థానంలో ఆయన తమ్ముడు శ్రీనివాసులురెడ్డి సమితి ప్రెసిడెంటు అయినాడు. ఆఖరుసారిగా జి.ప.కు ఎలక్షన్లలో వచ్చి, ఛేర్మె౯ అయ్యాడు. ఇప్పుడు శ్రీనివాసులురెడ్డి ఎం.ఎల్.ఏ అయి, సమితి అధ్యక్షతకు రాజీనామా యిచ్చాడు కాబట్టి, చంద్రశేఖరరెడ్డి ఎన్నుకోబడ్డాడు. ఎట్టయితేనేమి పంచాయతీరాజ్యం ఏర్పడిన నాటినుండి కోటసమితి అధ్యక్షత అన్నలు తమ్ముళ్ళ మధ్యనే తిరుగుతున్నది; పరాయి వారు దానికి పనికి రావడంలేదు!

ఒకప్పుడు ఎ౯. సి. తాను జి. ప. లో 'ఎల్. డి. సి.'గా వుండినానన్నాడు. రాజకీయంగా అన్నమాట ఇది. అనంవాళ్ళ కింద తాను అంత అస్వతంత్రుడుగా వుండినానని, దాని సత్యం అనుభవించాననేది ఆయన వుద్దేశ్యం, 1965లో 'యు.డి.సి.'గా ప్రమోష౯ పొందాడు; మళ్ళీ 'ఎల్.డి.సి., అయ్యాడు; మళ్ళీ రివర్ష౯ వచ్చింది. ఈ విధంగా, పాపం, ఏడేండ్లనుండి క్రిందమీద పడుతున్నాడు. సమితి అధ్యక్షత జి. ప. ఛేర్మె౯ పదవిమధ్య వూగిసలాడడమేకాని, అంతకు పైన పోలేకున్నాడు. అతని కొచ్చిన అవకాశాలు, ఒకప్పుడు జిల్లా రాజకీయాల్లో అతనిమీదుండిన 'గ్లామరు' తలచుకొంటే, అతను మళ్ళీ సమితి అధ్యక్షతకు పోవలసిరావడమనేది స్వయం కృతాపరాధమనే అనిపిస్తుంది. అందుకే ఎ౯. సి. సమితి అధ్యక్షుడు కావడం 'ఎల్. డి. సి.' కావడమేనని పిస్తుంది. జి. ప. ఛేర్మె౯ పదవి చేసినాయన, ఒక ఎల్. ఎం. బి. డైరెక్టరు పదవిని చేపట్టినప్పటికంటే హీనమైందా సమితి అధ్యక్షత అని మీరడగవచ్చు. అదీ నిజమే!

—మా. వి.

కావలి సన్మానం

ఎప్పుడూ తమ వార్షికోత్సవాలకు సినీ తీవులి పిలిచి, సన్మానించి, ఆనాకర్షణ చేకూర్చే కాళిదాస కళారాధన సమితివారు, ఈసారి ప్రొత్త శాసనసభ్యుడు శ్రీ గొట్టిపాటి కొండపనాయుణ్ణి సన్మానించి, సంప్రదాయానికి విరుద్ధంగా నడచారు. ఈ సన్మానసభలో పొదిలి, గూడూరు, కనిగిరి ఎం. ఎల్. ఎ. లు వుపన్యసిస్తారనడంతో జనం బాగనేవచ్చారు. కాని ఒక్క రాపూరు ఎం. ఎల్. ఎ. శ్రీ వెంకటరత్నం నాయుడుతప్ప, తక్కినవారెవ్వరూ రానందువల్ల ప్రజలు నిరుత్సాహపడ్డా, సినీనటి విజయగారి డ్యాన్సు వున్నందువల్ల పిట్ట కూడా కదల్లేదు.

శ్రీ బలిజి యానాదిరెడ్డి అధ్యక్షించిన సన్మానసభలో వెంకటరత్నం నాయుడు మాట్లాడుతూ దేశమంతటా ఇందిరమ్మ గాలి, జిల్లాలో ఆనంవారి గాలి బ్రహ్మాండంగా వీస్తున్నా, వ్యక్తిత్వాన్ని గుర్తించి కొండపనాయుణ్ణి గెల్పించిన కావలి ఓటర్ల విజ్ఞతను అభినందించారు. రాపూరులో తన విజయంకూడా అటువంటిదేనన్నారు. సమగ్ర సోమశిలకోసం తాము సర్వ విధాల కృషిచేయగలమని వెంకటరత్నం నాయుడు ప్రకటించారు. శ్రీ యుతులు మాదాల తిమ్మయ్య, కొటికపాటి గోపాలరెడ్డి, తేసరి వెంకటరామయ్య ప్రభృతులు కూడా అభినందనోపన్యాసాలు చేశారు. కళారాధన సమితి కొండపనాయుణ్ణి శాల్వతో, సన్మానపత్రంతో సత్కరించారు.

వివరన-'ఛేర్మెన్' నాటిక, డాన్సు ప్రదర్శనాలుండినాయి.

—మా. వి.

వార్షికోత్సవాలు

అల్లూరు జూనియర్ కాలేజివార్షికోత్సవ

—తరువాయి 12 వ పేజీలో

మాటకచేరి

** గోపి **

★ 'ఆనందవికటన్'లో నెల్లూరు ప్రసక్తి!
★ మురికికాల్వలకంపు-మునిసిపాలిటీసొంపు!

రెండు నెలల క్రితం మద్రాసు నుండి తమిళ హాస్య వారపత్రిక 'ఆనందవికటన్' ప్రతినిధి ఒకాయన నెల్లూరుకు వేంచేశాడు. 'తెలుగుదేశంగూర్చి మా పత్రికలో ధారావాహికంగా ప్రచురించదలచాము. అన్ని అన్నిజిల్లాలూ చుట్టివస్తున్నాను; మీ జిల్లా కథాకమామీషు ఏమిటో కాస్త వివరిస్తారా?' అనడిగాడు. ముందు ఆరెల్ రెడ్డిగారి దగ్గరికి వెళ్ళాడట. ఆయనేవో నాలుగుమాటలు చెప్పి, 'జమీ౯ రైతు'కు మళ్ళించాడు. అ తమిళ జర్నలిస్టు కెమరాగిమరా తగిలించుకుని, మందుగుండు సామగ్రిలో మమ్మల్ని ముట్టడించాడు. సమయానికి మన 'బంగోరె' కూడా దిగాడు. సరే- యింత దూరం మనల్ని వెతుక్కొని వచ్చాడుగదా అని నేను, బంగోరె ఆ అరవసోదరుణ్ణి కూడాబెట్టుకొని తీగ్గా - నెల్లూరు పుట్టుపూర్వోత్తరాలనుండి ప్రస్తుత పరిస్థితుల దాకా; తిక్కన సోమయాజినుండి తిక్కవరపు పఠాభిదాకా; అమంచర్ల కృష్ణారావు మొదలు ఆనం చెంచుసుబ్బారెడ్డి వరకు; మొలగొలుకులు మొదలుకొని మునిసిపాలిటీ వరకు; పరిశ్రమల దగ్గర్నించి చదువు సంధ్యలదాకా- యిద్దరం వంతులేసుకొని ఊదరగొట్టి పంపించాం. ముక్కోలదాకా మేటరు కూర్చి; యింకా గూడూరు మైకా, వాకాడు సంస్థలు, శ్రీహరికోట షార్ వగైరాలన్నీ కళ్లారా చూచిపోవాలి అని సాగనంపాం.

అప్పట్నించీ ఎదురుచూస్తున్నాం- మన నెల్లూరుకథ తమిళంలో యెప్పుడెప్పుడు అచ్చవుతుందా అని! తీరా మొన్న 26 తేది 'ఆనందవికట౯' లో పడిన నాలుగులైన్లు

—తరువాయి 12 వ పేజీలో

మరలిపోవకుమస్వామి!

ఇ. వరదారెడ్డి

హృదయసౌధ కవాటమ్ము వదిలవలెని
గొండె మేపెట్టియున్న నెన్నండుగాని
తలపు బ్రద్దలుగొట్టి లోపలికిరమ్ము
ప్రార్థనముసేతు మరలిపోవకుమస్వామి!

మధురతమమైన నీనామ మృదులగీతి
హృదయవీణియ గీర్తన మెప్పుడేని
మఱచినను నీవు ననువీడి మగుడిపోకు
స్వామి అర్థించుచుందుము-నరన, వేడి!

నీవు పిలుపెన్నడేగాని నిద్రపోవు
నన్ను మేల్కొల్పలేదేని మిన్నకొనక
అశనిపాతాభిహతమ్మునైన బాగ
దూరనించేము, ననువీడిపోకు స్వామి!

అందితంబుగ నీవు ప్రకాశించినట్టి
హృదయపీఠిక నన్యులెవరియు ప్రియము
మెలపినను, రాజ! నాకెప్డు నీవెరాజ
నగుటనర్థింతు; ననువీడి మగుడరాదు!

(రవీంద్రుని రచనకు అనువాదము)

నాయుడుపేట కోఆపరేటివ్ ల్యాండు మార్టిగేజిబ్యాంకు లిమిటెడ్ నెం. వి. 392 నాయుడుపేట

వేలము నోటీసు

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా సూళ్లూరుపేట, శ్రీ కాళహస్తి తాలూకాలలో యీ క్రింద సమూదుపరచినప్రకారం నాయుడుపేట భూమి తనఖాబ్యాంకువారికి సదరు ఆసాములు చెల్లించవలసిన పూర్తి బాకీమొత్తములను రాబట్టుకొనటకుగాను గూడూరు సర్కిల్ భూమితనఖా బ్యాంకుల సబ్ రిజిస్ట్రారువారిచే యీ క్రింద సమూదుపరచిన ప్రకారము సదరు బ్యాంకు ఆయకములోనున్న షెడ్యూలుదాఖలా భూములను యీ క్రిందవివరించిన ప్రకారము బహిరంగముగా వేలమువేయబడును. పాటదార్లు పూర్తి వివరములను సదరు నాయుడుపేట భూమితనఖాబ్యాంకివద్దగాని, లేదా గూడూరు సర్కిల్ భూమితనఖాబ్యాంకుల సబ్ రిజిస్ట్రారు సేలు ఆఫీసరుగారినిగాని అడిగి తెలుసుకొనవచ్చును.

1. E. P. No. 86/71-72

SRI KAREI MOHAN

1. బాకీదారునిపేరు: శ్రీ కరైమోహ౯
2. గ్రామం: క్రిష్ణారెడ్డి కాగేలు
3. బకాయి మొత్తం: రూ. 15,600 మరియు యితరఖర్చులు
4. వేలమువేయు స్థలము, తేది, గంటలు: సూళ్లూరుపే 17-4-72 సా. 3-00 గం.

— షెడ్యూలు —

గ్రామం	స. నెం.	విస్తీర్ణం	పల్లం లేక మెరక
క్రిష్ణారెడ్డి కాగేల (సూళ్లూరుపేట తా॥)	3 —	య 13-80 టు	పల్లం
	6 —	8-21	,,
	7—1	0-76	,,
	7—4	1-33	,,
	9 —	14-43	,,
	10—	2-28	,,
	13—	1-45	,,
	14—	6-51	,,
		కుల్లు: 48-77	,,

2. E. P. No. 87/71-72

1. బాకీదారుని పేరు: శ్రీమతి వాకాటి సుబ్బులక్ష్మమ్మ
2. గ్రామం: మన్నేముత్తేరి:
3. బకాయి మొత్తం: రూ. 2300 మరియు యితర ఖర్చులు
4. వేలమువేయు స్థలం: తేది, గంటలు: మన్నెముత్తేరి తే 18-4-72 ది సా. 4-00 గంటలకు.

— షెడ్యూలు —

గ్రామం:	స. నెం.	విస్తీర్ణం య. టు.	పల్లం లేక మెరక
మన్నెముత్తేరి (సూళ్లూరుపేట తా॥)	113-1	1—84	పల్లం
	113-6	0—15	,,
		కుల్లు: 1—99	

3. E. P. No 88 of 71-72

1. బాకీదారుని పేరు: శ్రీమతి దళవాయి అనసూయమ్మ
2. గ్రామం: నెలబల్లి
3. బాకీ మొత్తం: రూ. 1900 మరియు యితర ఖర్చులు
4. వేలమువేయు స్థలము, తేది, గంటలు: నెలబల్లి తే 19-4-72 సా. 4 గం.

— షెడ్యూలు —

గ్రామం:	స. నెం.	విస్తీర్ణము య. టు	పల్లం లేక మెరక
నెలబల్లి (సూళ్లూరుపేట తా॥)	207-8	0—21	పల్లం
	207-10	0—30	,,
	211-4	2—27	,,
	213-2	0—69	,,
	214-8	0—84	,,
	215-6	0—04	,,
		కుల్లు 4—85	,,

4. E. P. No. 15/70-71

1. బాకీదారుని పేరు: శ్రీ కాకు కోదండరామిరెడ్డి
2. గ్రామం: అత్త పాళెం
3. బాకీ మొత్తం: రూ. 1800 మరియు యితర ఖర్చులు
4. వేలమువేయు స్థలము, తేది, గంటలు: విన్నమాల తే 20-4-72 ది సా. 3 గం.

— షెడ్యూలు —

గ్రామం:	స. నెం.	విస్తీర్ణం య. టు	పల్లం లేక మెరక
విన్నమాల (సూళ్లూరుపేట తాలూకా)	35-4	2—39	పల్లం
		కుల్లు: 2—39	,,

5. E. P. No. 26/70-71

Sri Bina Rami Reddy

1. బాకీదారుని పేరు: శ్రీ బైనా రామిరెడ్డి
2. గ్రామం: పెళ్ళకూరు
3. బాకీ మొత్తం: రూ. 5060 మరియు యితర ఖర్చులు
4. వేలమువేయు స్థలము, తేది, గంటలు: నాయుడుపేట తే 26-4-72 ది సా. 4 గం.

— షెడ్యూలు —

గ్రామం:	స. నెం.	విస్తీర్ణం య. టు.	మెరక లేక పల్లం
చిల్లకూరు (శ్రీ కాళహస్తి తాలూకా)	59-3	6—64	పల్లం
	60-1	0—90	,,
	187-8	0—38	,,
	192-5	2—66	,,
	193-1	2—22	,,
	194-4	0—87	,,
	194-6	0—69	,,
	199-6	4—07	,,
	205-2	0—72	,,
	208-3	1—04	,,
		కుల్లు: 20—19	

పాలకవర్గమువారి అనుమతితో,

టి. యస్. శ్రీనివాసులు,

సెక్రెటరీ మేనేజరు.

కోవూరు పంచాయతీ సమితి

టెండరు నోటీసు

కోవూరు పంచాయతీ సమితిలోని ఈ దిగువ పేర్కొనబడిన కాంపోస్టు ప్రోగ్రాము పెంటకుప్పలకు పాత్ర సామానులు మొ॥ రూ 1500/- లకు సరఫరా చేయుటకు పిలువబడిన టెండర్లు 17-4-72 తేది సాయంకాలం 4 గం.వరకు కోవూరు బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరువారిచే స్వీకరించబడును.

టెండరు ఫారము మరియు సప్లయి చేయవలసిన పాత్రసామానుల వివరములు పోస్టు ద్వారా గాని, స్వయముగాగాని కోవూరు పంచాయతీ సమితి కార్యాలయము నందు బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు వద్ద నుండి ఆఫీసు పనిచేయు కాలములో పొందవచ్చును.

టెండర్లు 17-4-72 తేది సాయంకాలం 4-30 గం. హాజరైనవారి సమక్షమున బ్లాక్ డెవలప్‌మెంటువారి సమక్షమున గాని, లేక వారి అనుమతి పొందినవారిచే గాని, సమితి కార్యాలయంలో తెరువబడును. టెండరు ఫారములు వీకారణములు తెలుపకయే నిరాకరించుటకు బి. డి. ఓ. గార్కి సర్వహక్కులున్నవి. రు 75/- లు, సెక్యూరిటీ డిపాజిట్టు క్రింద కోవూరు పంచాయతీ సమితి జనరల్ ఫండుకు కట్టి టెండరుతో జతకలిపి పంపవలెను.

ఏ. ఏ. శేషయ్య,
బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు, కోవూరు.

నెల్లూరు మునిసిపాలిటి

టెండరు నోటీసు

1972-73 సంవత్సరమునకు నెల్లూరు పురపాలక సంఘమునకు ఈ క్రింది వస్తువులు సరఫరాచేయు నిమిత్తము సీలు వేయబడిన టెండర్లు తే 24-4-72 ది సాయంత్రం 4 గం॥లకు కమీషనరు గారిచే స్వీకరించబడును. నిర్ణీత ఫారములో, నిర్ణీతకాలములో వచ్చిన టెండర్లు అదే రోజు సాయంత్రం 4 గం॥లకు హాజరులో వున్న టెండరుదార్ల సమక్షములో తెరువబడును. టెండరు పెట్టదలచినవారు తే 22-4-72దిన గాని అంతకు ముందుగా కాని ఈ క్రింది నిర్ణీత దరావత్తు పుర పాలక సంఘ ఖజానాలో చెల్లించి పొందిన రశీదును టెండరుతో జతపరచవలెను. సదరు టెండరు షెడ్యూలు మునిసిపల్ ఖజానాలో రు 5/-లు చెల్లించి పొందవచ్చును. ఇతరవివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలిసికొనవచ్చును.

—వివరములు—

1. మిసిలేనియస్ మరియు కన్సర్వెన్సి పరికరములు, చెల్లించవలసిన దరావత్తు రు. 1000/-
2. ఫినయిల్ హెక్సడాల్ 50% బ్లైచినాల్, చెల్లించవలసిన దరావత్తు రు. 300/-
3. కొవ్వెరిసూనె, చెల్లించవలసిన దరావత్తు రు. 500/-
4. 501-బ్లీ బారుసబ్బులు, చెల్లించవలసిన దరావత్తు రు. 150/-
5. వర్కుషాపు పరికరములు, చెల్లించవలసిన దరావత్తు రు. 250/-
6. షైర్లు, ట్యూబులు, చెల్లించవలసిన దరావత్తు రు. 300/-
7. యాంటి మలేరియా లార్వి సైడల్-ఆయిల్, చెల్లించవలసిన దరావత్తు రు. 750/-
8. లారీలకు, ట్రాక్టర్లకు కావలసిన, పెట్రోల్, డీజల్ ఆయిల్, ఇంజన్ ఆయిల్, గ్రీస్, బ్రేక్ ఆయిల్, కిరోసిన్ ఆయిల్, చెల్లించవలసిన దరావత్తు రు. 500/-
9. ఆర్. సి. సి. దస్తు బిగాలు 200, చెల్లించవలసిన దరావత్తు రు. 300/-
10. 1 ఆఫీస్ టైప్‌రైటరు రిబ్బింగ్‌టూ ప్రిన్‌టైడ్, చెల్లించవలసిన దరావత్తు రు. 50/-

—కె. వి. సుబ్రమణ్యం,
కమీషనరు.

నెల్లూరు ముచ్చట్లు

విమర్శకుడు

గోపాలరెడ్డిగారి కుమార్తె వివాహం

సాధారణంగా నెల్లూరు పెళ్ళిళ్లలో ఆడంబరాలు హెచ్చు; ఆర్భాటాలు జాస్తి. అలంకారాలకు మనవాళ్ళు పెట్టేఖర్చుకు మితమంటూ వుండదు. విద్యుద్దీప తోరణాలు, ఆర్చీలు దడదడలుగా చేయిస్తారు. వివాహమన్నది రెండు కుటుంబాలకు సంబంధించిన ఒక పవిత్ర కార్యమనే భావనే వాటిలో మృగ్యమైపోతుంది; హోందాతనం లోపిస్తుంది. వ్యక్తిగతమైన ప్రాభవాన్ను, సంపన్నతలను ప్రదర్శించడమే యెక్కువగా కన్పిస్తుంది. అదికొన్ని సందర్భాల్లో యెబ్బెట్టుగాకూడా తయారవుతుంది.

5 తేది కస్తూరిదేవి విద్యాలయావరణలో జరిగిన డాక్టరు బెజవాడ గోపాలరెడ్డిగారి కుమార్తె వివాహం అందుకు భిన్నంగా జరిగింది. వధువు అనూరాధ ఎం.వి., పట్టభద్రురాలు. వరుడు దయాకరరెడ్డి ఇంజనీరింగు డిగ్రీపొంది, అమెరికాలో పి. హెచ్‌డి. చేస్తున్నయువకుడు. రాపూరు తాలూకాలో రాజకీయంగా ప్రాభవం ప్రతిష్ఠలుగలిగి, గౌరవ మర్యాదలందిన సంపన్న కుటుంబంగా పేరుపొందిన దేగా వారి అబ్బాయి. యం. ఎల్. సి. దేగా రామగోపాల్ రెడ్డి అన్న, సహృదయుడు, స్నేహశీలి అయిన శ్రీ దేగా సుందర రామరెడ్డి కుమారుడు. పెళ్లికుమారుడు సూటువేసినా బాసికం కట్టాడు; పెళ్లికుమార్తె విద్యావతి అయినా ముక్కర ధరించింది. చూడ ముచ్చటైన జంట.

షామియానాతోనే విశాలమైన పందిరి వేశారు. కళ్యాణమంటపం గంభీరంగా, హుందాగా రూపొందించారు. అహూతులందర్నీ గోపాలరెడ్డిగారు పేరుపేరునా పలుకరించి, ఆహ్వానించారు. పెళ్లిపందిట్లో ఎటుచూచినా ప్రముఖులే! యు.పి. నుండి రెవిన్యూమంత్రి ఉదిత్ నారాయణశర్మ, యు.పి. ప్రభుత్వ ప్రతినిధిగా ముఖ్యమంత్రి కార్యదర్శి ఎ. పి. దీక్షిత్, ప్రముఖ పారిశ్రామికవేత్తలు బి. పి. ఖటోరియా, సీతారామ్ జైపూరియా; మద్రాసునుండి రాజా అఫ్ చెట్టినాడ్, జి. డి. నాయుడు సతీమణి, బి. నాగిరెడ్డి కుమారుడు కోడలు, హరి మత్తు త్యాగరాయచెట్టి, బి. సి. కొఠారి, హైదరాబాద్‌నుండి పారిశ్రామికవేత్త దోస మహమ్మద్ ఆలావుద్దీన్; బ్రహ్మానందరెడ్డి దంపతులు, ఉపముఖ్యమంత్రి బి. వి. సుబ్బారెడ్డి, మంత్రి గోపాలనాయుడు, స్పీకరు పిడతల రంగారెడ్డి వగైరా ప్రముఖులెందరోవచ్చారు. ఎందరువచ్చినా ఎక్కడా హడావిడిలేదు. తొక్కిళ్లు, తోపుళ్లసలే-అస్సలులేవు. చాలాసిరాడంబరంగా, పెళ్ళి అంటే యిలావుండాలి అనేంత ఆదర్శప్రాయంగా జరిగిపోయింది.

వివాహానంతరం గానకోకిల శ్రీమతి యం. యల్. వసంతకుమారి ఆహూతులను రెండుగంటలసేపు మధుర సంగీత రసప్రవాహంలో తలమునకలు చేసింది. పెళ్ళి యెంత హుందాగా జరిగిందో, దానికి సరితూగేస్థాయిలో వసంతకుమారి పాడింది.

ఆరాత్రి బఫేలో పెద్దవిందు జరిగింది. పెళ్ళికివచ్చిన పెద్దలందరూహాజరయ్యారు. గోపాలరెడ్డిగారు విందుముగిసేవాకవంక్తులమీదనేవుండి అన్నియేర్పాట్లు జరిపించారు.

నూతన వధూవరులు త్వరలో అమెరికా వెళ్ళబోతారట. వారికి మా శుభాశీస్సులు.

శాసన సభలో జమీన్‌రైతు

గతవారం 'జమీన్‌రైతు' రాజ్యసభ యెన్నికలనుగూర్చి చేసిన వ్రాతలు శాసన సభాహక్కులకు భంగకరంగా వున్నాయని; జనవాణి శీర్షికలో సి.వి. శేషారెడ్డి వ్రాసినదానిలో శాసనసభలో తాను చేసిన ప్రసంగంమీద తనకుకొన్ని దురుద్దేశాలను అంటగట్టినారని గూడూరు యం.యల్.ఎ. నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి శాసనసభలో హక్కులతీర్మానం ప్రతిపాదించాడు. దానిమీద 6 తేది చర్చజరిగింది. స్పీకరు శ్రీ పిడతల రంగారెడ్డి శాసనసభ్యులు తమ హక్కులకు రక్షణకావాలనడం సమంజసమే కాని, పత్రికాస్వాతంత్ర్యాన్ని కూడా కాదనలేమన్నారు. చర్చజరిగింది. కమ్యూనిస్టు సభ్యులు శ్రీ వి. శ్రీకృష్ణ, శ్రీ వంకా సత్యనారాయణ, ఇండిపెండెంటు సభ్యుడు శ్రీ సి. వి. కె. రావు, శ్రీ పరశురామనాయుడు, శ్రీ కె. ప్రభాకరరావు 'జమీన్‌రైతు' శాసన సభా హక్కులను భంగపరచిందన్నారు. కాంగ్రెసు సభ్యుడు శ్రీ వీరప్ప పత్రికలకు విమర్శించే హక్కు వుందన్నారు. దానిమీద స్పీకరు రూలింగుకు శుక్రవారానికి వాయిదావేశారు. శుక్రవారం రూలింగు యివ్వలేదు; శాసన సభాహక్కుల కమిటికి పంపారు.

కేంద్ర గ్రంథాలయం ఉపాహారవిందు

ఉత్తరప్రదేశ్ గవర్నరు డాక్టరు బెజవాడ గోపాలరెడ్డి, ఆం ప్ర. సాహిత్య అకాడమీ కార్యదర్శి శ్రీ దేవులపల్లి రామానుజరావుగార్ల గౌరవార్థం 6 తేది సాయంకాలం జిల్లా గ్రంథాలయసంస్థ ఛేర్మెన్ శ్రీ నాగారెడ్డి హరిశ్చంద్రారెడ్డి 'రేబాల పట్టాభిరామరెడ్డి జిల్లా కేంద్ర గ్రంథాలయం' లో ఉపాహారవిందు చేశాడు. హరిశ్చంద్రారెడ్డి వుపాహారవిందని పేరు పెట్టాడుగాని, అసలు విందంత ఆర్భాటం చేశాడు. విందుతర్వాత నెల్లూరులో తిక్కన స్మారకచిహ్నం యేర్పాటు, దానికి సంబంధించిన సూచనలనుగూర్చి వర్ధమాన సమాజం ఒక యిష్టాగోష్ఠి యేర్పాటు చేసింది. నెల్లూరు పండితులు, సాహిత్యకారులు చాలామంది వుపన్యసించి, సూచనలు చేశారు. ఒకరు 15 అంతస్తుల ధ్వజస్తంభం కట్టమంటే, యింకొకరు హరిహరనాధుని మందిరంకూడా వుండాలన్నారు, మరొకరు నాటకాలు వేయించమన్నారు. చివరన గోపాలరెడ్డిగారు చిన్న సమావేశ మందిర మొకటి కట్టించి, యిప్పుడున్న తిక్కన గ్రంథాలయాన్ని పునరుద్ధరించుకొంటే మంచిదన్నారు. అదేమంచిది- ప్రభుత్వం కరుణించి లక్షరూపాయలు గ్రాంటుచేస్తే!

బాలకృష్ణారెడ్డి అస్వస్థత

పద్మశ్రీ నేదురుమల్లి బాలకృష్ణారెడ్డి గారు యిటీవల స్వల్ప అస్వస్థతతో నెల్లూరు ఆస్పత్రిలో చేరారు. 3 తేది ఆపరేషన్ చేశారట. ఇప్పుడు బాగున్నారు.

వి. ఆర్. కాలేజి కాన్వొకేషను

వి. ఆర్. కాలేజి ప్రథమ పట్టా ప్రదానోత్సవం (గ్రాడ్యుయేషన్ సెరిమొని) 9 తేది సాయంకాలం కాలేజి ఆవరణంలో జరుగుతుంది, డిగ్రీలు తీసుకో వలసిన వారందరూ రావాలని ప్రిన్సిపాల్ శ్రీ ఆర్. సుబ్బారెడ్డి పిలుస్తున్నారు.

పోతన జయంతి

శ్రీరామనవమినాడు వర్ధమానసమాజం ఆధ్వర్యాన రేబాల పట్టాభిరామరెడ్డి పఠన మందిరంలో శ్రీ పోలూరి హనుమజ్జానకి రామశర్మ అధ్యక్షతన పోతన జయంతి జరిగింది. స్వర్గీయ అకిలి మల్లికార్జునయ్య ఏర్పర్చిన నిధినుండి శ్రీ మోపర్తి రామకృష్ణయ్యగారిని నూటపదహార్లతో సన్మానించారు. రామకృష్ణయ్యగారు పోతన భాగవతంనుండి శ్రావ్యంగా పద్యాలు చదివారు. ఉపన్యాసంలో గద్యభాగంకన్నా పద్యభాగమే యెక్కువ కావడంతో మంచి హరికథాకాలక్షేపంలాగా వుండినది.

అములూరు హత్యలు-సి. ఐ. డి. దర్యాప్తు

పాత అములూరులో గత 24 తేది జరిగిన నాలుగు దారుణ హత్యలకు సంబంధించి యింతదాకా ఆచూకీ యేమి దొరకలేదట. సి.ఐ.డి. దర్యాప్తుచేస్తూంది. చాలామందిని తీసుకొచ్చి యింటరాగేట్ చేస్తూందట. అయినా యింకా గట్టి ఆధారలేమీ దొరికినట్టులేదు. ఊర్లో ఒక్కమగ మనిషైనా లేకుండా అందరూ పలాయనం చిత్తగించారట. అదొక అవరోధమైంది దర్యాప్తుకు.

వంజం కరణం గెడిగట్ల వెంకయ్య హత్యకుసంబంధించికూడా యింకాదర్యాప్తే; అరెస్టులు లేవు!

హత్యతో ముగిసిన ప్రణయ కలహం!

బారకాసులో మహబూబ్‌ఖాన్ పార్కు అనేపేరిట ఒక నానావిధ కార్యక్రమ నిర్వహణకేంద్రం, సకల సల్పండ గోత్రీకుల నివాస, విహారస్థలం వుంది. అందులో 2 తేది తెల్లవారురూమున ఒక హత్య జరిగింది. కూలినాలి చేసుకొని బ్రతికే సీనయ్య (26) అనే అతనికి, రంగనాయకి (20) అనే యువతికి చాలాకాలంగా ప్రణయమట. ఆరాత్రి యెందుకో యిద్దరికి చెడిసింది. ఆ అమ్మాయి ఆ కాంపౌండులోనేవున్న తన 'అమ్మగారింటి'కి వెళ్ళిపోయింది సీనయ్య కోపం పట్టలేక తెల్లవారివెళ్ళి ఆమెను నిద్రలేపాడట. అవిడ ఏమన్నదోయేమో, చేతిలో వున్న పేనాకత్తితో గొంతుమీద ఒక్కవేటు వేశాడట. ఆ పిల్ల లబోదిబో మన్నది. అవతలివతలివాళ్ళులేచి, వాణ్ణి తరిమారు. ఇంతలో కొందరు పెద్దలు అడ్డువచ్చి 'మనకెందుకు లేద్దురూ- లేనిపోని బెడద' అని నివారించారట. ఈ గలభా జరుగుతుండగా రంగనాయకి ప్రాణాలు పోయాయి. హత్యజరిగినవెంటనే హతురాలిని రక్షించాలనే ఆతురత లేకుండా, హంతకుణ్ణి పట్టుకోవాలనే తాపత్రయంలో జనం వుండడంవల్ల ఆ పిల్లను హాస్పిటల్లో చేర్చేదిక్కులేక, చచ్చిపోయింది. ఆసీనయ్య యింతవరకూ దొరకలేదట; పోలీసు గాలిస్తూందట.

మైపాడు హత్యల విచారణ

చంద్రికారాణి కళారాణి హత్యలకేసు విచారణ శుక్రవారం జిల్లాసెషన్సు జడ్జి కోర్టునుండి ఫస్టుఅడిషనల్ జిల్లాకోర్టుకు మార్చబడింది. 12 తేదికి వాయిదావేశారు.

దారుణ మరణాలు

ఈమధ్య- గమనించారో లేదో - రైల్వే లైనుమీద చావులెక్కువగా వుంటున్నాయి. చావాలని ప్రాణాలు తీసుకొనేవాళ్ళను దేవుడైనా రక్షించలేడనుకోండి. కాని ప్రమాదవశాత్తున రైలుక్రిందపడి మరణించేవారిదే దారుణం! ఇటీవల ఆత్మకూరు బస్‌స్టాండు సమీపంలో ఒక నాయుడు బాత్రూ సిర్ఫకోసం రైల్వేలైనుమీద పోతుండగా, రైలువచ్చి కొట్టేసింది. 40 యేళ్లుంటాయి పాపం. మొన్న 31 తేది గూడ్స్ షెడ్‌వద్ద మరొక ప్రమాదం. ఒకామె-25 యేళ్లుంటాయి - కూరగాయల సంచితో హార్బుకు కాబోలు పోతూవుంది. ఇంతలో రైలు దూసుకువచ్చింది. ఆమె అక్కడికక్కడే మరణించింది.

వేదాయపాళెం సమీపంలో జరిగింది ప్రమాదమో, ఆత్మహత్యో కూడా తెలియదంలేదు. 40 యేళ్ళ వయస్కుడు రైలు క్రిందపడి చచ్చాడు. అతడెవరైందీ యింతదాకా తేలలేదు.

గ్రంథావిష్కరణం

భాగవత దశమస్కంధ పూర్వభాగానికి శ్రీ చదలువాడ జయరామశాస్త్రి టీకా తాత్పర్య విశేషార్థాలువ్రాయగా, శ్రీ మారం రెడ్డి రామస్వామిరెడ్డి ఆ గ్రంథాన్ని ప్రచురించారు. దాన్ని 10 తేది సాయంకాలం కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు హాల్లో డాక్టరు బెజవాడ గోపాలరెడ్డిగారు ఆవిష్కరిస్తారు. జయరామశాస్త్రి కృతిసమర్పణం చేస్తారు. మోపర్తి రామకృష్ణయ్య, దీపాల పిచ్చయ్యశాస్త్రి, నేలటూరు రామదాసయ్యంగారు వుపన్యసిస్తారు.

ట్రాన్స్‌ఫరు

కోవూరు తాసిల్దారు శ్రీ యమ్. మాలకొండయ్య సెలవుమీదపోగా, ఆయన స్థానంలో శ్రీ బి. డి. అల్‌ఫ్రెడ్‌నువేశారు. అల్‌ఫ్రెడ్ జగమెరిగినవాడుకదా!

మేలురకం విత్తనాలు

'జగన్నాథ్' అను మేలురకం వరి విత్తనాలు మావద్ద చిల్లరగాను, టోకుగాను లభ్యమవతాయి. కావలసినవారు క్రింది చిరునామాకు సంప్రదించండి.

నాగారెడ్డి జయరామరెడ్డి,
మాచర్లవారిపాళెం, నెల్లూరు తా॥

గుంటూరు ప్రి.డి.ము. కోర్టులో

O. S. 523/71 I. A. 401/72

ప్రత్తిపాడు గ్రామపంచాయతి, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్- —పిటీషనరు.

గింజపల్లి వెంకటరావు S/O చినసుబ్బయ్య ప్రత్తిపాడు, గుంటూరు తాలూకా- —రెస్పాండెంటు.

ఈ నెంబరు రెస్పాండెంటుమీద తేది 22-10-71 న యిచ్చిన ప్రిలిమినరి డిక్రీప్రకారం పైనలుడిక్రి ఇప్పించమని పిటీషనరు దాఖలుచేయగా రెస్పాండెంటు అక్షేపణ నిమిత్తం 6-5-72 తేదికి వాయిదా వేశినారు. గాన అక్షేపణలున్నయెడల పై వాయిదారోజు పగలు 10 గంటలకు హాజరయి తెలియపర్చుకోవలయును. లేనియెడల ఎక్సపార్టి చేయుదురని తెలియచేయడమైనది.

—పడాల రామదాసు,
పిటీషనరు తరపు అడ్వకేటు

నెల్లూరు ప్రి. డి. ము. కోర్టులో

O. S. No. 553 of 71

యూనియన్ ఆఫ్ ఇండియా (Union of India —వాది (ప్లెయింటిఫ్)

అలవాల వెంకయ్య(Alava Venkaiah) —ప్రతివాది (డిఫెండెంటు)

అలవాల వెంకయ్య, స్టోన్‌హౌస్‌పేట, నెల్లూరు అనేవారికి:-

దావా మొత్తము ప్రతివాది అయిన మీ వల్ల రాబట్టుకొనుటకుగాను వాది ఈ నెంబరున దావాచేసియున్నాడు. నోటీసునిమిత్తం 11-4 72 తేదికి వాయిదా వేయబడి యున్నది. ప్రతివాది సదరుతేది పగలు 10 గంటలకు ఈ కోర్టుయెదుట హాజరై తనకుగలఆక్షేపణలు తెలుపుకోవలయును లేనియెడల ప్రతివాది పరోక్షమున దావా తీర్మానము చేయబడునని తెలియచేయడమైనది.

—పి. వి. రమణారెడ్డి,
వాది అడ్వకేటు (జి పి)

ఒంగోలువార్తలు

దర్శితాలూకాలో 50 గ్రామాలకు 47 లక్షలతో క్లస్టర్‌స్కీము—

దర్శి తాలూకా రైతుల వంటపండింది. తాలూకాలోని 50 గ్రామాలకు 47 లక్షల రూపాయల క్లస్టరుస్కీము మంజూరైంది. వెనుకబడిన ప్రాంతాల్లో ముందుండేది దర్శితాలూకా. కరెంటు అంటే యేమిటో కూడాయెరుగనిగ్రామాలు అనేకమున్నాయీ తాలూకాలో! సేద్యం పాతకాలపు పద్ధతులనే అంటిపెట్టుకుని వుంటుందికాని యిప్పుడు వస్తున్న మార్పులు, అభివృద్ధి చాలామంది రైతులు ఎరగరు.

గతసంవత్సరం కనిగిరి తాలూకా గ్రామాలకు క్లస్టరుస్కీము మంజూరైంది. ఈ వీడు దర్శిగ్రామాలకు మంజూరుచేస్తూ-పూర్తిఖర్చులో 20 శాతం రైతులు, యితర వాటాదారులు ప్రభుత్వానికి అప్పివ్వాలని ఒక షరతు పెట్టారు. అంటే ప్రజలనుండి 9.4 లక్షల రూపాయలు వసూలై ప్రభుత్వానికి జమ కావాలన్నమాట. అయితే ఆ మొత్తం వెంటనే కట్టబళ్ళేనట కావలి ఎం. ఇ. గారికి అగ్రిమెంట్లు వ్రాసిస్తే, కేంద్ర ప్రభుత్వం అమోదం పొందినతర్వాత కట్టవచ్చునట. రైతులకు సమితులు, కో-అపరేటివ్ సంస్థలు అప్పులుయిచ్చి ఆమొత్తాన్ని భర్తీచేయవచ్చునట.

దర్శితాలూకా కిరోసిన్ సదవకాశం. దీన్ని సద్వినియోగం చేసుకోవడం ముఖ్యంగా సమితుల మీద, సహకార సంస్థలమీదవుంది. రైతులకు వెంటనే ఋణాలు మంజూరుచేసి; వారు కట్టవలసిన 20 శాతం డబ్బు కట్టించే ఏర్పాట్లుచేస్తే పథకం త్వరగా అమలు కావడానికి అవకాశాలున్నాయి.

ఈ 47 లక్షలతో 39 బిషన్లు, అగ్రికల్చరల్ పంపులు 750, ఇళ్ళకు కనెక్షన్లు మూడువేలు, వ్యాపారాలకు సంబంధించి 400 కనెక్షన్లు యిస్తారట.

క్లస్టరుస్కీము అమలుకాబోయే గ్రామాలివి: చౌటపాళెం, సామంతపూడి, లక్కవరం, నాగభొట్లపాళెం, బృందావనం, పులిపాడు, పెద్దవల్లగల్లు, చింతలపూడి, పసువుగల్లు, ఈమ్మలూరు, పెద్దరావిపాడు, ముండ్లమూరు, వేంపాడు, పోలవరం, వేములబండ, ఉమామహేశ్వరపురం, భీమవరం, ఈదర, పుల్లెమెట్ల, మారెళ్ళ, వెంపర్ల, బమ్మలమడక, మైలవరం, తాననుదింతల, పోతవరం, దేవరవరం, గజేశ్వరపురం, యర్రబోయినపల్లి, బద్దిగుంపల, అబ్బయిపాళెం, మొహిద్దీనాపురం, శంకరాపురం ఇవన్నీ కొత్తూరు బ్లాకులోని గ్రామాలు.

తర్లుపాడు బ్లాకులోనివి- దేకనకొండ, బయ్యవరం, అరవల్లిపాడు, వడ్డిపాడు, నంగాపురం, ఎర్రపాళెం, గుడిపాడు, ఇండ్లచెరువు, ఖాదాపురం, రుద్రసముద్రం, మంగినపూడి, పోలెపల్లి, లక్ష్మీపురం, బట్టేపాడు, చందవరం, కల్లూరు, కాశీపురం, అలవలపాడు.

పోలీసు ట్రాన్స్‌ఫర్లు

ఒక్క సారిగా ముగ్గురు పోలీసు ఉన్నతాధికారుల ట్రాన్స్‌ఫరయ్యారు. కొత్త ఎస్. పి. శ్రీ మహమ్మద్‌వీన్ మహమ్మద్ రాలేదు. అయనబదులు శ్రీ కిషన్‌సింగును వేశారు. డి.వై.ఎస్.పి. శ్రీ ఇ. గోపాలరెడ్డిని ట్రాన్స్‌ఫర్ చేసి, ఆయన స్థానంలో శ్రీ వుల్లయ్యనాయుణ్ణి నియమించారు. కందుకూరు డివై. ఎస్. పి. శ్రీ దినాయ్‌ని మార్చి, శ్రీ సత్యన్నారాయణను వేశారు.

లాయరు మరణం

ఆర్. టి. సి. బస్సు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హాస్పిటల్లో స్పృహలేని స్థితిలోవుండిన ఒంగోలు లాయరు శ్రీ దాసరి వెంకటేశ్వర్లు మరణించారు. అతని వయస్సు 45 సంవత్సరాలు. భార్య, ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె వున్నారు. కాంగ్రెసు అభిమానిగా రాష్ట్రనారపరెడ్డికి ముఖ్యుడు. వెంకటేశ్వర్లు గారి కుటుంబానికి మా సంతాపం తెలియజేస్తున్నాము.

చక్కెర అబందర

చక్కెర వంపకం చాలా అబందరగా వుంది. అదాయాన్ని బట్టి కోటా నిర్ణయిస్తున్నారు. సాధారణంగా కుటుంబ సభ్యుల సంఖ్యనుబట్టి ఇన్ని కిలోలని కేటాయిస్తారు. కాని ఒంగోలు పంపకం అట్లా జరగడంలేదు. నెలకు 300 రూ. ల ఆదాయముంటే 2 కిలోల చక్కెర వాడవచ్చునట; 500 వుంటే 3 కిలోలట! ఆదాయం పెరిగేకొద్దీ చక్కెర వాడకంకూడా పెరుగుతుందట ఇదెక్కడి సూత్రమో?

లయన్స్‌ట్రాఫిక్ సిగ్నల్స్-ఉచిత వైద్య కేంద్రం

ఒంగోలు 'లయన్స్‌క్లబ్' వారు ప్రశంసనీయమైన సేవాకార్యక్రమాలను చేపట్టారు. కలెక్టరాఫీసు యెదటరోడ్డు కూడలిలో 14 వేల ఖర్చుతో ఆటోమేటిక్ ట్రాఫిక్ సిగ్నల్స్ యేర్పాటు చేశారు. అందులో శ్రీ వువ్వాడ సంజీవరావు 7 వేలు నిరాళమిచ్చారట; మిగతాది లయన్స్ సభ్యులు వేశారట. 2 వ తేది డి.ఐ.జి. శ్రీ ఆర్. కె. మునుస్వామి ఆ సిగ్నల్స్‌కు ప్రారంభోత్సవం జరిపారు.

ఇదిగాక రెడ్‌క్రాస్ భవనంలో లయన్స్ క్లబ్ తరపున ఉచిత వైద్యకేంద్రం స్థాపించారు. దానికి జిల్లా కలెక్టరు శ్రీ కె. చంద్రయ్య ప్రారంభోత్సవం చేశారు. ఏడుగురు డాక్టర్లు రోజుకొకరువచ్చి ఉచితంగా రోగులను చూస్తారట. మందుల సరఫరా లయన్స్‌క్లబ్ చేస్తుందట.

ఈరెండు ప్రారంభోత్సవాల తదనంతరం రెడ్‌క్రాస్ భవనంలో క్లబ్ అధ్యక్షుడు శ్రీ వేమూరి అంజనేయులు అధ్యక్షతన సభ జరిగింది. కలెక్టరు శ్రీ చంద్రయ్య, డి. ఐ. జి. శ్రీ మునుస్వామి, డాక్టరు వి. వి. యల్. నారాయణ, ఉప్పలపాటి సుబ్రహ్మణ్యం, చెరువు సుబ్రహ్మణ్యంశాస్త్రి తదితరులు వుపన్యసించారు. లయన్స్ కార్యదర్శి శ్రీ దావలి సంజీవరావు వందన సమర్పణచేశారు.

ఆర్. టి. సి. డివిజనల్ డిపో ప్రారంభం

ఒంగోలు జిల్లా డివిజనల్ ఆర్. టి. సి. డిపోకు ట్రాన్స్‌పోర్టు మంత్రి శ్రీ కె. ప్రభాకరరెడ్డి 1 వ తేది ప్రారంభోత్సవం జరిపారు. ఆర్. టి. సి. ఛైర్మన్ శ్రీ కమాలుద్దీన్ సభకు అధ్యక్షత వహించారు. ప్రైవేటు బస్సుయజమానులు ప్రజాక్షేమం దృష్టిలో వుంచుకొని, బస్సు సర్వీసులు సక్రమంగా నిర్వహించాలని మంత్రిగారు సలహాయిచ్చారు. ఈసలహా ఆర్ టి సి కి అన్వర్తించదా? కలెక్టరు శ్రీ చంద్రయ్య మాట్లాడారు. మొదట ఆర్.టి.సి. జనరల్ మేనేజరు శ్రీ కె. వి. సూర్యనారాయణ స్వాగతం; డివర డైరెక్టరు శ్రీ యం.వి.పి. అనంత్ వందనసమర్పణం చేశారు.

హైదరాబాదులేఖ (మొదటిపేజికొరవ)

కాంతమ్మ అనేవారు; వి. వి. రాజుగారు కూడా అనుకోవచ్చు. కాని యీ నాడు వారిద్దరినీ ఆయనకు అందుబాటులోలేకుండా చేశారు. ఈ కారణం వల్లనే వ్యవహారాలన్నీ చూచుకుంటున్నట్లున్నది. ఈనాడు శాసన సభ్యులు హైదరాబాదులో 'రాజమాన్య రాజపూజితులు'గా కాలం వెళ్ళబుచ్చుతున్నారు— ముఖ్యంగా కాంగ్రెసు శాసనసభ్యులు. రాజ్యసభ ఎన్నికలకోసం అయిదు ప్రాంతాలుగా విభజించి ఆయా ప్రాంతాల మంత్రులకు అక్కడి శాసన సభ్యుల ఓటింగు అప్పచెప్పగలరట. ఒకరో ఇద్దరో క్యాబినెట్ మంత్రులకు అందరిపైన అజమాయిషీ, పర్యవేక్షణ అప్పచెప్పగలరట ఇదంతా ఎన్నికలకు ఒకరోజు ముందు చేస్తారట అయితే ఈ పద్ధతి ఎన్నడూ సాగేదేకదా, వివిధంగా ఇది క్రాస్ ఓటింగు అవతుందంటారూ?

అందుకనే యీ నాడు పి. వి. కొత్త వ్యూహాన్ని పన్నుతున్నాడు. అనంద నిలయం రాత్రింబవళ్లు కాంగ్రెసేతర శాసనసభ్యులతో సందడిగా వుంటున్నది. వారిలోనుండి 20-25 మంది అండిపెండెంటు సభ్యుల సపోర్టును కోల్డుస్టోరేజిలో పెట్టివుంచారు. అంటే కాంగ్రెసుపార్టీమండి జారిపోయే సభ్యుల సంఖ్య అంతవరకు వుండవచ్చునని అంచనా అన్నమాట. అది దాటితేనే ప్రమాదం.

జారిపోయే సభ్యులలో చాలామంది బ్రహ్మానందరెడ్డి, చెన్నారెడ్డి అనుచరబృందం అని ఢిల్లీలో చెప్పివారవడంతో విజైనా హెచ్చుతగ్గులు జరుగుతే ఒక కారణాన్ని సృష్టించారుకూడా! అంటే రెండు విధాలుగా ఆయన చదరంగంలో పావులు నడవుతున్నాడు. ఒక్కదెబ్బతో ఎన్నిక కాగల అరగురు రాజ్యసభ సభ్యులు తన మనుష్యులేకావాలి, లేదా అది జరగకపోతే నింద బ్రహ్మానందరెడ్డి, చెన్నారెడ్డిమీద పోవాలి.

అనుకున్నట్టు అరుగురు తన క్యాండిడేట్లే ఎన్నికయితే, యీ దెబ్బతో బ్రహ్మానందరెడ్డి, చెన్నారెడ్డిగార్ల రాష్ట్రకాంగ్రెసు నాయకత్వానికి గండి పడినట్లే. శాసన సభాపార్టీలో వారిబలం తేలిపోతుంది. అది కార అశక్తులు అయిదుగురు గెలిచినా వారి అట కట్టించినట్లేకదా! ఎలాగయినా "త్రోసిరాజు, అటకట్టు" అని అనాలనే పి. వి. వ్యూహానికి ముఖ్యోద్దేశం దానితో కాంగ్రెసు పెద్దలకు తన రాజకీయ చాతుర్యంకూడా అర్థమవుతుంది. ఒకరు ఓడిపోతే ఏమౌతుందనేది ఇప్పుడుకాదు అలోచించాల్సింది—

రాజ్యసభఎన్నికలు పూర్తికాగానే మంత్రివర్గ విస్తరణ వుంటుందని; మూడుప్రాంతాలనుండి ముగ్గురు మంత్రులుగా నియమింపబడగలరని; డాక్టరు పాతిమున్నీసా బేగం, మాజీమంత్రి రాజనరసింహాయంగా మంత్రులు కాగలరని; యీ పరిస్థితుల్లో పి. సి. సి. తాత్కాలికాధ్యక్షుడు మహమ్మద్ ఇస్మాయిల్‌కు మొండిచెయ్యి చూపడం తప్పదని పదంతులు వ్యాపించాయి. కాని యిప్పుడు వినిపిస్తున్నమాట- అసలిప్పట్లో విస్తరణ వుండనే వుండదని! ముఖ్యమంత్రి మనసులో ఏముందో పన్నిహితులకు కూడా అంతుబట్టడంలేదు. ఐనా యితీవల అయన ఢిల్లీ వెళ్ళినప్పుడు కొత్త మంత్రుల్ని వేసుకోడానికి అనుమతి తెచ్చుకొని వచ్చాడంటారు. ఏప్రిల్ 9-10 తేదులకు ప్రమాణ స్వీకారానికి ముహూర్తం కూడా నిర్ణయమైందట. కాని దీన్ని బ్రహ్మానంద రెడ్డిగారు పెట్టిన వరనడిలో పి. వి. ప్రయోగిస్తున్న సమ్మోహనాస్త్రమనే వారు కూడా లేకపోలేదు. ఏమైనా— యి ప్రతిష్టంభనబట్టిచూస్తే మంత్రివర్గ విస్తరణ యివ్వాడవ్వదే వుండేట్టు కనిపించడంలేదు.

గూడూరు వార్తలు

గూడూరు స్టేషన్‌లో గుర్తుతెలియని శవం

22 వ తేది ఉదయం గూడూరు రైల్వే స్టేషన్‌లో విజయవాడ - మద్రాసు పాసింజరు ఫర్ట్‌క్లాసు కంపార్టుమెంటులో గుర్తు తెలియని యువకుని శవం పడివుండింది. రెండుపాదాలు వాచివున్నాయి; ఎడమచెవి నుండి రక్తం కారుతుండింది. అతనిపక్క రంగా సుబ్రహ్మణ్యం అండ్ బ్రదర్స్ మెడికల్ స్టోర్సుకు సంబంధించిన మందుబీబీ ఒకటి వుండినది. ఎక్కడివాడో పాపం!

గూడూరు కాలేజి రైఫిల్ ట్రయినింగ్

గూడూరు కాలేజిలో చదువుల క్రమశిక్షణం యెట్టాపున్నా, మిలిటరీ ట్రైనింగు మాత్రం పకడ్బందీగా వున్నట్టుంది. సోషల్ సర్వీస్ లీగు, యన్.యస్ సి. అధ్వర్యాన కాలేజిలో నిర్వహించబడిన సివిలియన్ రైఫిల్ ట్రైనింగు 4 తేదితో పూర్తయింది. 45 మంది విద్యార్థులు, 15 మంది లెక్చరర్లు అందులో తుపాకిపట్టడం నేర్చారట. ఆరోజున యన్.పి. శ్రీ శ్రీకాంత రెడ్డి వాళ్ళందరికీ సర్టిఫికేట్లు యిచ్చారు. ప్రిన్సిపాల్ శ్రీ వి. సుబ్రహ్మణ్యం సభకు అధ్యక్షత వహించారు. సోషల్ సర్వీస్ లీగ్ ఉపాధ్యక్షుడు శ్రీ కె. వి. బాలసుబ్రహ్మణ్యం నివేదిక చదివారు; కార్యదర్శి శ్రీ యం కరుణాకరరెడ్డి వందనసమర్పణ చేశారు.

గూడూరులో ఉపముఖ్యమంత్రి

ఉన్నట్టుండి మొన్న 5 తేది ఉపముఖ్యమంత్రి శ్రీ వి. వి. సుబ్బారెడ్డి గూడూరు వచ్చారు. కాలేజిమాదారు; రోడ్డు తనవీ చేశారు. వెంకటాలం, గూడూరు మధ్య ట్రుంకురోడ్డులో వీడుబిడ్డిల నిర్మాణం నెలాగాలాలుగా సాగుతూంది. అక్కడయేమివని జరుగుతుందో యేమోకూడా తెలియనట్టుంటుంది. ఎప్పుడుచూదినా రిపేర్లే! ఆ వీడుబిడ్డిలు దాటుకొని పోయేప్పటికి వినుగు వుడ్తుంది. వి. వి సుబ్బారెడ్డిగారు వాటిని తనవీచేశారు; అంతా బాగానేవుందను కొన్నారట! రెండుమాత్రం త్వరలో పూర్తి కాబోతున్నాయట; మిగతాది కావడానికి యింకా ఆరునెలలు పడ్తుందట. సాధ్యత్తె ఉపముఖ్యమంత్రే వచ్చినాదినా ఆబిడ్డిల బృహన్నిర్మాణం సత్వరదక వదలుకునేట్టు లేదు.

అక్కణ్ణుంది నేరుగా గూడూరు కాలేజి చేరారు ఉపముఖ్యమంత్రి. కొత్తగాకట్టున్న బిల్డింగ్సుచూదారు. తొందరగా పూర్తికావాలని హెచ్చరించారు.

ఈప్రభుత్వంలో తొందరంటే తొమ్మిదేళ్ళు!

జమీందారైతు

సంవత్సరం చందా	రు. 15-00
6 మాసములకు	రు. 8-00
విడివరి	రు. 0-30

ప్రకటన

బుద్ధిరెడ్డిపాళెం గ్రామకాపురస్థుడు అకుల పెంచలయ్య కొమార్తు మస్తాన్ బీ కాలాకు భూములను నేను కొనగోలుచేసి సదరు మస్తానయ్య శ్రీకోదండరామస్వామి వారి దేవస్థానమునకు మొదటి ధార్మికంద అన్నవలసిన బాకీలు వెట్టించి నేను విక్రయ పత్రమును వ్రాయించుకొని యున్నాను. సదరు విక్రయము కాలాకు రిజిస్ట్రేషన్ యున్నది. సదరు మస్తాన్ బీ కాలాకు ఋణదాతలు ఈను యింతకాలయున్నది వ్రాతమూలకముగా మాకు 26-4-72తేది లోపుగా తెలియపరచవలయునని ప్రార్థన.

మేకు మస్తానుసాహెబ్,
(తండ్రి) కిలారుసాహెబ్,
కొత్తకాకిపాళెం - బుద్ధిరెడ్డిపాళెం పోస్టు,
కోవూరు తాలూకా - నెల్లూరుజిల్లా.

నెల్లూరు 1st. అడిషనల్ డిస్ట్రిక్టు మునసబు కోర్టులో

E. P. 28 of 71 Scs 577 of 58

3. దిన్ని విరయ్య తెట్టినగైరా—వాదులు.

D. Hr.

బొడ్డు వానుమయ్య, సాకిం కుమందాసు సత్రం, నెల్లూరు తా.—ప్రతివాది(దె.కో.)

ఈ నొటీసు వాదులు ప్రతివాదుల తాలూకు ఐపుకాబడిన స్థిరాస్తి వేలమునకు కోరియున్నందుకు ప్రతివాదికి వేలు నోటీసు నిమిత్తం తే22-4-72కి వాయిదా వేయబడియున్నది. కావున సదరు ప్రతివాది అనాడు పగలు 10 గంటలకు కోర్టులో ఖుద్దునగాని వకీలుద్వారాగాని హాజరయి వీరైన అక్షేపణలు వున్నయెడల తెలుపవలయును. లేనియెడల పరోక్షమున తీర్మానించబడును.

—కె సుబ్బరామయ్య.
వాదులు అడ్వకేటు.

నెల్లూరుజిల్లా కోవూరుగ్రామ పంచాయతి

ఎరువు వేలము మరియు టెండరు నోటీసు

కోవూరు గ్రామపంచాయతీయొక్క 1970-71 సంవత్సరమునకు సంబంధించిన ఎరువు గుట్టలు 20-4-72 తేది వేస్తవారము ఉ. 9 గంటలనుండి మరియు 1971-72 సంవత్సరమునకు చెందిన ఎరువు గుట్టలు 25-4-72 తేది సోమవారము వుదయం 9 గంటలనుండి రంపోస్టుయార్డునందు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరువారిచేగాని, లేక వారి అధీకారము పొందినవారిచేగాని బహిరంగవేలము వేయబడును, పాటదార్లు ప్రతిగుట్టకు రూ. 30 చొప్పున ధరావత్తు చెల్లించి పాటలో పాల్గొనవచ్చును.

2. కోవూరు గ్రామపంచాయతికి 1972-73 సంవత్సరమునకు దిగువవరవడిగల వస్తువులు సప్లయిచేయుటకు సీలుచేసిన టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరువారిచే గాని, వారి అధికారముపొందినవారిచేగాని 25-4-72 తేది మధ్యాహ్నం 2 గంటల వరకు తీసుకొనబడును. అదేరోజు మధ్యాహ్నము 3 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షమున తెరువబడును. టెండరు చిట్టు చెల్లించి రశీదు టెండరుతో అతికించవలెను. ఇతర వివరములు ఆఫీసు పని చేయుకాలములో తెలుసుకొనవచ్చును

1. స్టేషనరీ సామానులు సప్లయి చేయుట, కట్టవలసినవిసిన ధరావత్తు రూ. 25 లు.

2. ఫీనాయిలు మరియు బ్లీచింగ్‌పౌడరు సప్లయిచేయుట, కట్టవలవలసిన ధరావత్తు రూ. 25 లు.

మహమ్మదు గౌసుమొహిద్దీన్,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

ఆలవిటాల్
శక్తిమందినిదనముబలమునిచ్చుటానిక్
స్త్రీటోన్
స్త్రీలకుగల గర్భకోశవ్యాధులకుశ్రేష్ఠమైనది
డైబిటాల్
మధుమేహముకు మూత్రమునకు మందు
రోజలాక్స
మలబద్ధకముకు విరోచనముకు

కోవూరు డి॥ ము॥ కోర్టులో

E. P. 1 of 72 S. C. 108 of 69

షేక్ పెద్దమౌలాసాహెబు —డి. హో.

బుర్నింగారి వెంకటేశ్వర్లు వగైరాలు

—జె. డి. ఆర్. లు

ఈ దిగువన దావాలో రెస్పాండెంట్లు తాలూకు ఆస్తిని హైకోర్టులో 10-4-72 తేదీన ఉదయం 11 గంటలకైన యాలం వేయుదురు. పాటదారులు పాటలు పెట్టుకొనేది.

—వేలం ఆస్తి వివరం—

నెల్లూరు రి. డి. యిలాకా అల్లూరు సబ్ రిజిష్ట్రారులోచేరిన కోవూరు తాలూకా ఇస్కపల్లి గ్రామంలో రెస్పాండెంట్లుకు హక్కు అనుభవంగల యిస్కపల్లిగ్రామంలో పట్టా నెం. 320 సర్వే నెం. 652 య 5-42 ట్లలో 0-30 ట్ల మాగాని భూమికి హద్దులు [తూ] అవుల కొండమ్మ వగైరాల భూమి [ద] కొండూరు పెంచలమ్మయ్య భూమి [ప] కొండూరు శేషయ్య భూమి [ఉ] వనమర్తి సుబ్బరామయ్య భూమి యీ హద్దులలోని 0-30 ట్లు లేక 0.120 హె. కోరు మాగాణి. డి. హో. కిమ్మతు రూ. 450-00 లు, అమీనా కిమ్మతు రూ. 1200 లు.

—డబ్ల్యు. సుబ్రహ్మణ్యం,
డి. హో. వకీలు.

గుంటూరు ప్రి. డి. ము. కోర్టులో

గుడివాడ యస్. సి. ఫైల్

Sc. 182 of 61 E P. 388 of 66

యలమంచిలి సుబ్బారావు —డి. హో.

సూరవరపు వెంకాయమ్మవగైరా—జె.డి.లు

పై నెంబరు జె. డి. లు తాలూకు షెడ్యూలుదా ఖలా స్థిరాస్తి 8-5-72 తేదిన వేలంవేయబడును. గనక వేలంలో పాల్గొనదలచినవారు పాటలు పాడుకొనవచ్చును. గుంటూరు డి॥ గుంటూరు తాలూకా గొడుముక్కల గ్రామంలోని జె డి ల తాలూకు వేలంకావలసిన స్థిరాస్తి వివరం: డి. నెం. 188 రూ. 1-11-0 శిస్తుగల య 1-02ట్లు డి. నెం. 190, రూ. 3-3-0 లు శిస్తుగల య 1-95 ట్లు వెరసి రెండు నెంబర్లు తాలూకు య 2-97 ట్లు మినహా మిగిలే య 1-48½ ట్లు తేరి మెరక భూమికి హద్దులు, [తూ] సూరవరపు ముత్తయ్య [ద] డొంక [ప] తలశిల కోటయ్య వగైరా [ఉ] కూరెళ్ళ రాములు డి. హో. వాల్యు రూ. 500, సర్కారు వాల్యు రూ. 1000.

డిటో గ్రామంలోని యిల్లు స్థలమునకు హద్దులు: [తూ] తొరటి గురవయ్య వగైరా [ద] వడ్డి వెంకటప్పయ్య [ప] బజారు [ఉ] సూరవరపు మల్లయ్య యీ హద్దులలో గాయున్న 400 చ. గ. స్థలము యిందులోని పెంకుటియిల్లు సదరు యింటి కల్పకవ్వ యావద్వీసిష్టసామాను డి.హో. వాల్యు రూ. 500 లు, సర్కారు వాల్యు రూ. 500 లు.

—బి. వి. సుబ్బయ్య,
వాది అడ్వకేటు.

జమీన్‌రైతు

సంవత్సరం చందా	రు. 15-00
6 మాసములకు	రు. 8-00
విడిప్రతి	రు. 0-30

జనవాణి

(2వ పేజీకొరవ)

ఎల్. ఐ. సి. గొడవ

యల్. ఐ. సి. బ్రాంచాఫీసు క్యాషియరు విషాదాంతంగాన్ని 'మాటకచేరి' చేసిన 'గోపి' ని అభినందించకుండా వుండలేక పోతున్నాము. అర్థరూపాయికోసం కష్టవర్గను యిబ్బంది పెట్టలేని ఉదారస్వభావం కల్గిన యల్. ఐ. సి.- తన ఉద్యోగిని ఛిన్నాహింసలకు గురిచేయడానికి వెనుకాడక పోవడం విచిత్రంగావుంది. వ్యక్తిగత ద్వేషంతో, కక్షతీర్చుకోవాలనే తలంపుతో కాకపోతే క్యాషియరును పోలీసులకు ముందుగా అరెస్టుచేయించాల్సిన అవసరం లేదు. 48 గంటలు జైల్లోవుంటే ఉద్యోగం నుండి సస్పెండు చేయటడానికనే రూలం ఎరిగివుండికూడా శుక్రవారం సాయంకాలం అరెస్టుచేయించడం బుద్ధిపూర్వకంగానే అనిగించబడిపిస్తుంది. వ్యక్తిగత స్పర్థలు ఉద్యోగధర్మంలో జొరబడినంతకాలం ఈ అన్యాయాలు జరుగుతూనే వుంటాయి.

పల్లమాల —ఎ. వి. సుబ్రహ్మణ్యం

(మేము వ్రాసినందువల్లనో; ఉద్యోగుల ఆందోళనవల్లనో- లేక రెంటి ఫలితంగానో క్యాషియరు రాధాకృష్ణ సస్పెన్షన్ ఆర్డర్లు రద్దయ్యాయి. మద్రాసునుండి డివిజనల్ మేనేజరువచ్చి పరిస్థితి పర్యవేక్షించి రాధాకృష్ణను మళ్ళీ ఉద్యోగంలో చేరవలసిందిగా ఆర్డరు వేశారట. అతనిపై వున్న అభియోగాలను డిపార్టుమెంటల్‌గా విచారించాలనికూడా ఉత్తర్వు వేశారట. అది కూడా మేము కోరినవిధంగానే జరిగినందుకు సంతోషిస్తున్నాం. కాని కోర్టులో కేసుమాత్రం యింకా అలానేవుంది. దాన్ని ఉపసంహరించుకోవల్సిందిగా యల్.ఐ.సి. ఉద్యోగులు ఆందోళనకొనసాగిస్తున్నారు. ఒకనేరానికి ఒకవిచారణ, ఒకశిక్ష సమంజసం, న్యాయసమ్మతం. అటు కోర్టులో విచారణ, యిటు డిపార్టుమెంటల్ ఎంక్వైరీ రెండూ ఒక ఉద్యోగినెత్తిన రుద్దడం న్యాయంకాదు. డిపార్టుమెంటల్‌గా ఎంక్వైరీ చేయాలని నిర్ణయించుకోవడమంటే కోర్టులో కేసు ఉపసంహరించుకోవాలనే కదా అర్థం! అదేధర్మంకూడా! యల్.ఐ.సి. ఉన్నతాధికారులు పూనుకొని యీ పంచివసివజాడాచేస్తే చాలాగొడవలు తప్పిపోతాయి. నెల్లూరు బ్రాంచాఫీసు యింకా అబందర పాలుకాకుండా రక్షించుకోవడం డివిజనల్ ఆఫీసువారికి అవసరం. తీరికాలను విహరింపచేయించే శాఖయిది; తనఉద్యోగుల తీరికలనే తైనూచేయడం కావ్యం కాదు. —సం.)

▲

ప్రాథమికోపాధ్యాయులకు సెలక్షన్‌గ్రేడు

ప్రాథమికోపాధ్యాయ సంఘం చేసిన ఆందోళన ఫలితంగా సెలక్షన్ గ్రేడు, లిబరలైజ్డు పెన్షను స్కీము, డ్యూటీ అలవెన్సులపై ఉపాధ్యాయ ప్రతినిధులకు ప్రభుత్వానికి మధ్య మార్చి 30 తేది ఒప్పందం కుదిరింది. స్థానిక సంస్థల ఉపాధ్యాయులకు మినహా మిగతావారికి, ప్రభుత్వసంస్థలలో పనిచేసే ఉద్యోగులందరికి సెలక్షన్‌గ్రేడు అమలుజరుగుతుంది. స్థానిక సంస్థల ఉపాధ్యాయులు మాత్రం యేం పాపంచేశారని వారిని మినహాయించారు? సెలక్షన్‌గ్రేడులో పనిచేసి రిటైరైతే పెన్షన్ డబ్బులు పెరుగుతాయి కదా! ఈ పద్ధతిని వెంటనే అమలుజరుపని కారణంగా ఎందరో యిలాంటి అవకాశాన్ని పొందలేక రిటైర్‌మెంట్‌లో నిరాశా నిస్పృహలకు గురవుతున్నారు. ప్రభుత్వం అన్నితరగతుల ఉపాధ్యాయులకు- హయ్యర్‌గ్రేడుకు కూడా- సెలక్షన్ గ్రేడు అమలుజరిగేట్లు ఔదార్యంతో వ్యవహరించి ఉపాధ్యాయుల సంక్షేమానికి తోడ్పడాలని విజ్ఞప్తిచేస్తున్నాను.

బుచ్చి —పి. లక్ష్మీనరసు
కార్యదర్శి
ప్రాథమికోపాధ్యాయ సంఘం

▲

తెలుగుకు స్వాగతం

అక్టోబరు 1 నుండి జిల్లాపరిషత్తు పరిపాలన తెలుగులో జరగాలని ప్రభుత్వం నిర్ణయించడం ముదావహం. ఇంగ్లీషురాని సామాన్యజనం ప్రభుత్వ కార్యాలయాల్లో పడుతున్న యిబ్బందులు అంతింత కావు. ఇంగ్లీషులో వున్న ఉత్తర్వులను అర్థంచేసుకోడానికి యితరులను ఆశ్రయించవలసి వస్తూంది. కార్యాలయపు సిబ్బందికూడా అలాంటివారిని తికమక పెడ్తాంది. ఇప్పటికైనా ఆ సంప్రదాయానికి స్వస్తిచెప్పడానికి నిశ్చయించుకున్నందుకు సంతోషిస్తున్నాను. ఐతే జి. ప. పాలనలో అమలు పరచబడే తెలుగు ఇంగ్లీషుకు మక్కికిమక్కి అనువాదంగా వుండకూడదు. అట్లాగే శుద్ధగ్రాంధికంవాడి సామాన్యునికి అర్థంకాని విధంగా రూపొందించకూడదు. రోజూ మనం వాడుకనే వ్యావహారిక భాషతోనే- అవసరమైనచోట ఇంగ్లీషుపదాలను వాడదానికి సంకోచించకుండా-పాలనా భాషను తయారుచేసుకోవాలి.

నెల్లూరు —వి. రామచంద్రరావు

▲

కురుగొండ జవాబు

కురుగొండ పంచాయితి ఎన్నికలు 1-7-71 తేది జరిగాయి. మాకు 6 సీట్లు; అవతలి పార్టీకి 3 సీట్లు వచ్చాయి. నేను సర్పంచ్ అయ్యాను. ఆనాటినుండి నేటివరకు పంచాయితి మీటింగులు మామూలుగానే జరిగిపోతున్నాయి. మా ప్రత్యర్థులకు కూడా అజెండానోటీసులు పంపుతున్నాము కాని వారు మీటింగుకువచ్చి హాజరు కాకుండా వెళ్ళిపోతున్నారు. మా పంచాయితీలో వీధిదీపాలు 90 వున్నాయి. దాదాపు మూడు సం॥ల నుండి 10 వేల రూ॥ల యింటిపన్ను వసూలుకాకుండా నిల్చిపోయి వుంది. పంచాయితి సభ్యుడు ముమ్మారెడ్డి శ్రీనివాసులురెడ్డి పంచాయితి ఆఫీసరు సమక్షంలో తానుకూడా వసూలుచేస్తానని చెప్పినా; కొందర్ని కట్టనివ్వకుండాచేశాడు. ఐనా వీధిదీపాలు మాత్రం వెలుగుతూనే వున్నాయి.

కురుగొండ —పి. సుందరరామరెడ్డి
సర్పంచ్

▲

7వ తరగతి పరీక్షలు- కొన్ని అవకతవకలు

జిల్లా స్థాయిలో డి. ఇ. ఓ. లు నిర్వహిస్తున్న 7వ తరగతి కామన్ ఎగ్జామినేషన్లలో చాలా అవకతవకలు జరుగుతున్నాయి. గతసంవత్సరం తలా నాలుగు రూపాయల లెక్కన విద్యార్థుల స్పెషల్ ఫీజునుండి వసూలు చేయమని హెడ్మాస్టర్లనాదేశించారు. ఈ సంవత్సరం ఐదేసి రూపాయల వంతున వసూలు చేశారు. పరీక్షపత్రాలనుదిద్దే అసిస్టెంటు ఎగ్జామినర్ల నియామకం లోపభూయిష్టంగా తయారైంది. పోయినసంవత్సరం దినభత్యాలు, ప్రయాణపు ఖర్చులు యిచ్చే వీల్లేనందువల్ల నెల్లూరుటౌను, పరిసరప్రాంతాల్లో వుండే సెకండరీ గ్రేడు టీచర్లనేగాక, అప్పర్ ప్రయిమరీస్కూళ్ళ టీచర్లనుకూడా నియమించినట్లు తెలుస్తూంది. ఇందులో సీనియారిటీ గాని, 7వ తరగతికివెళ్ళే టీచర్లనే వేయాలనే నియమంగాని పాటింపబడలేదు. 7వ తరగతి పాఠాలతో సంబంధం, పరిచయంలేని టీచర్లను పేపర్ల కరెక్షనుకు వేశారు! క్లాసుల్లోబోధించేది ఒకరు; పేపర్లు దిద్దేది మరొకరు అయ్యారు. ఇందులో ఒక పద్ధతంటూ లేకుండా చేశారు. సెకండరీగ్రేడ్ టీచర్లకున్న ఆ ఒక్క అవకాశాన్నీ లేకుండా చేశారు. ఈ అబందరంకు అస్కారంలేకుండా, సీనియారిటీ ననుసరించి సెకండరీగ్రేడు టీచర్లనే నియమించేపద్ధతిని విద్యాధికార్లు అనుసరించాలి.

—బి. రామయ్య

▲

పరీక్షల్లేవు-చదువుల్లేవు!

6, 8, 9 తరగతుల విద్యార్థులను పరీక్షలు లేకనే పైతరగతులకు పంపుతున్నారు. ఇందువల్ల అటు టీచర్లలోను, యిటు విద్యార్థుల్లోను అశ్రద్ధ పెరుగుతూంది. మా జి. ప. హైస్కూలు టీచర్ని 'ఏమయ్యా-సంవత్సరం పూర్తయినా సగం పాఠాలైనా చెప్పేట్లులేరే' అనడిగితే అతను 'పరీక్షలులేవుగదా; ఉన్నా అవి నామమాత్రమేగదా' అన్నాడు! పరీక్షలుంటేనే చదువులు అంతంత మాత్రంగా వున్నాయి. పరీక్షలేకపోయేప్పటికి విద్యార్థులేకాదు, టీచర్లుకూడా అలుసైపోయింది. కొందరు పిల్లలు పుస్తకాలు కొనడమే మానేశారు; కొనమని టీచర్లు చెప్పడమూ మానుకొన్నారు. క్రింది తరగతుల్లో సరైన పునాదిలేకపోతే యిక పైచదువులు మాత్రం ఎలా వికసిస్తాయి?

దగదర్తి యం. నారాయణనాయుడు

చీడలు

(4వపేజీకొరవ)

పంటను కోసిన తరువాత అనేక రకముల పురుగులు, పక్షులు, ఎలుకలు, పందులు, నక్కలు, కోతులు, ఉండేళ్ళు మొదలైనవి పంటలకు విపరీతమైన నష్టమును కలుగజేస్తాయి. ఎలుకలు వేరుసెనగ గింజలను పూర్తిగా తినివేస్తాయి. ఇవి చెరకు తోటలలో దాగివుండి, చెరకు గడల వేరు భాగములను, గడల క్రింది భాగమును కొరికి పంటను నాశనము చేస్తాయి. ఇవి ధాన్యమును కన్నముల లోనికి తీసుకొని పోతాయి, కొబ్బరి కాయలు, కూరగాయలు, పండ్లు మొదలైన వాటికికూడా ఎంతోనష్టమును కలిగిస్తాయి.

విషపదార్థములైన బేరియమ్ కార్బొనేట్, జింక్ ఫాస్ఫైడ్‌లను గోధుమ పిండిలో కలిపి పెట్టుటద్వారా ఎలుకలను నాశనము చేయవచ్చును. మిథైల్ బ్రోమైడ్ లేక సయనోగాస్ పొగను వాటి కన్నములలోనికి పంపించుటద్వారా కూడా వాటిని నాశనము చేయవచ్చును. నెమటోడ్‌లను డి-డి లేక ఇ. డి. బి. నెమగన్‌లను ఉపయోగించుట ద్వారాను, కోతులను బోనులతో పట్టుట ద్వారాకాని, వాటిని కాల్చి చంపుట ద్వారా గాని పంటలను వాటి బారినుండి కాపాడవచ్చును. ఉడుతలను వాటి కన్నముల లోనికి సయనోగాస్‌ని పంపి నశింపచేయవచ్చును. నక్కలను చంపుటకు స్ట్రిక్‌నైన్ సల్ఫేట్ సిఫార్సు చేయబడినది. కపుటి పురుగులను సల్ఫ్యూరిక్ యాసిడ్‌మును గాని, సున్నమును గాని 0.03 శాతము డిల్డ్రిన్ పొడిని చల్లుట ద్వారాగాని నాశనము చేయవచ్చును. నేలలో నివసించే పీకలను వాటి కన్నములలోనికి సయనోగాస్ విషమును డి. డి టి, డయల్డ్రిన్, ఎండ్రిన్ మొదలైన వాటిద్వారాకాని అరికట్టవచ్చును.

రైతులు సరియైన సమయములో పంటను కోయుట ఎంతో అవసరము. గింజలను వేరుచేయుట, ఎగురబోయుట మొదలైన పనులు చాలా జాగ్రత్తగా చేయాలి. లేకపోయినట్లయితే పంటకు ఇదివరకే పట్టిన చీకలు పంటతోపాటు గిడ్డంగులకు చేరి పంటకు యింకా నష్టమును కలిగిస్తాయి. పంట చేనులో వున్నప్పుడు లేక కళ్ళమునకు చేర్చినప్పుడు వరి గొంగళిపురుగు, వరి చెదపురుగు, కాయధాన్యముల బీటిల్ పురుగు మొదలైన చీకలు పట్టుతాయి. అందుచేత వరిమోపులను ఎండలో బాగుగా ఆరనీయాలి దీని వలన వీటికి పట్టిన చీకలు ఎండవేడికి నశిస్తాయి.

పంట కోసినవెంటనే బాగా గాలితగిలే ప్రదేశములో నిలువచేయాలి ధాన్యమును నిలువచేసే గిడ్డంగులను అప్పుడప్పుడు పరిశీలించి, అవసరమైనట్లయితే వాటి లోనికి పొగను పంపుతూండాలి. చీకలు సాధారణముగా పారిశుద్ధ్యమైన స్థలములలో వృద్ధిచెందవు. అందుచేత గిడ్డంగులను చాలా పరిశుభ్రముగా వుంచాలి. ధాన్యమును గిడ్డంగులలో నిలవచేయుటకు ముందు వాటిని పైరేత్రిన్‌గాని, మెలాథియాన్‌ను చల్లుటద్వారా శుభ్రము చేయాలి.

——

పంచాంగం

మేషసంక్రాంతి

72 ఏప్రెల్ 13 తేది పగలు 12-57 గంటలకు రవి మేషరాశియందు ప్రవేశం. అమావాస్య దినమున లోకపీడ కలహములు అంతటాయుండును.

అశ్వనికార్తె

ఏప్రెల్ 13 తేది మధ్యాహ్నం 12-57 గంటలకు అశ్వనికార్తె ప్రవేశం, పూర్ణజలరాశి, తొలకరివర్ష ప్రారంభం.

ముహూర్తములు

8, 9 తేదీలు ముహూర్త తేదీలు

ఏప్రెల్ తిథులు

8 శని	నవమి	మ	12-08 గంవ.
9 ఆది	దశమి	మ	11-38 గంవ.
10 సోమ	ఏకాదశి	ఉ	10-39 గంవ.
11 మంగళ	ద్వాదశి	ఉ	9-13 గంవ.
12 బుధ	త్రయోదశి	ఉ	7-22 గంవ.
	చతుర్దశి	తె	5-16 గంవ.
13 గురు ●	అమావాస్య	రా	2-47 గంవ.
14 శుక్ర	అధిక వైశాఖ శుద్ధ పాడ్యమి	రా	12-11 గంవ.

— నిమ్మగడ్డ వేంకటేశ్వరశాస్త్రి.

బలాదిలేహ్యం

నరముల బలహీనత, నిస్సార, గుండెదడ, బ్లడ్‌ప్రెషరు మొ॥ పోగొట్టి, బలము రక్తవృద్ధి, వీర్యవృద్ధిని కలిగించును.

400 గ్రాముల సీసా రు 11-25 లు

200 గ్రాముల సీసా రు 6-00 లు

అన్ని మందుల షాపులలో దొరుకును.

జనార్దన ఆయుర్వేద నిలయం.

కలువాయ (పోస్టు), నెల్లూరు (జిల్లా)

కాశి,కాశ్మీర్,గయ,ప్రయాగ,నేపాల్,బదరి,కేదార్,ద్వారక,సోమనాథ్‌లతో

సంపూర్ణ ఉత్తర భారతదేశ యాత్ర

60 రోజులు అనేకపుణ్యక్షేత్రములు

బుబెయర్ మరియు త్రిటయర్ కోచ్‌లలో

(రాత్రులందు పరుండి నిదురించుటకు ప్రతి ఒక్కరికి గూడా పూర్తి సౌకర్యం)

నెల్లూరునుండి తే 30-4-72 న ప్రయాణము

M.S. సూర్యనారాయణ P. రాజగోపాలన్

శ్రీ అంబికా ట్రావెల్ సర్వీస్ 14/119 కాపువీధి, నెల్లూరు



కొలను బ్రహ్మానందరావు

★ సి. ఎస్. రావు ఒకసారి ఛాలెంజ్ చేశాడు; చిత్రం ఎట్లావుంటుందో!

★ నాగేశ్వరరావు, గుమ్మడి ప్రతిభతప్ప బీదలపాట్లులో మరేమీలేదు!

★ యాత్రలు చేయనివారు చూడదగిన చిత్రం కన్యాకుమారి యాత్ర

★ 'దత్తపుత్రుడు'లో నాగేశ్వరరావు

రాముడే కృష్ణుడు- కృష్ణుడూ రాముడే!

శ్రీకృష్ణుడు భాగవతోత్తముడు. ఆంజనేయుడు పరమ భక్తాగ్రేసరుడు. గోపికాలోలుడైన శ్రీకృష్ణుడు వివిధప్రవృత్తుల అధిపతి. వాయుపుత్రుడు చిత్తశుద్ధికి ప్రతినిధి. ఈ రెండూ భిన్న దృక్పథాలని మొదట్లో భావించినా, ఇద్దరి గమ్యం ఒక్కటే- అదే భక్తిభావం.

'రాముడే దేముడన్న' భావనసుంచి వైదొలగని ఆంజనేయునికి 'రాముడే కృష్ణుడు, కృష్ణుడూ దేముడే' అన్న తలంపు రావటం పూర్ణిమా పిక్చర్స్ వారి 'శ్రీ కృష్ణాంజనేయ యుద్ధం' చిత్రంలో జరుగుతుంది.

ఇదేపేరుగల నాటకాన్ని తాండ్ర సుబ్రహ్మణ్యం రాశారు. ఆంధ్రదేశంలో ప్రదర్శిస్తూనే వున్నారు. అదే ఎన్. టి. ఆర్, రంగారావు, కాంతారావు, రాజనాల, రాజబాబు, ధూళిపాళ, నాగయ్య, వాణిశ్రీ, దేవిక, శాంతకుమారి, హేమలత, సంధ్యారాణీలతో సి. ఎస్. రావు దర్శకత్వాన తయారైంది. మేనెలలో విడుదలవుతుంది.

'పౌరాణికాలు తీయటంలో కె. వి. రెడ్డి, కామేశ్వరరావులే కాదు. నేనూ వున్నాను. 'శ్రీ కృష్ణాంజనేయయుద్ధం' చూడండి' అని ఛాలెంజ్ చేశాడొకసారి సి. ఎస్. రావు! మరి చూద్దాం ఈ చిత్రం ఎలావుంటుందో!

బీదలపాట్లుకాదు మనపాట్లు!

కొండనుత్రవ్వి ఎలుకను బట్టారట! అలావుంది విఠలాచార్యగారు నాగేశ్వరరావుతో నిర్మించిన 'బీదలపాట్లు'. నాగేశ్వరరావు, గుమ్మడి నటనాప్రతిభతప్ప చిత్రంలో మరేమీలేదు. మహాదేవన్ సంగీతంకూడా పేలవంగావుంది.

కథకు లాజిక్ సంగతి ఎట్లావున్నా, జానపదఛాయలు కనిపించాయి. ఎక్కడా ఇంటరెస్ట్‌ను సస్పెయిన్ చేయదు చిత్రం. నాగేశ్వరరావు తీసేవాడుగా పడిన పాట్లే చిత్రంలో తెలిసిన రూపం!

-దేశీనవ్యాపు టీక పొట్లనిది

తిరుపతి కన్యాకుమారి యాత్ర

ఎ. పి. నాగరాజన్ అనే రచయిత, నిర్మాత, దర్శకుడు మొదట శివాజి గణేశన్‌తో తమిళచిత్రాలు నిర్మించాడు. ఆదా యాల బాధలుపడలేక ఆయన చిన్న కాస్టింగ్‌తో రంగుల్లో తమాషాకథల్ని తెరకెక్కించి విజయవంతమైనాడు. మన ఆదుర్తి సుబ్బారావు 'తేనెమనసులు' తీసి కృతకృత్యుడైనాడు. తర్వాత 'కన్నెమనసులు' తో స్వస్తిచెప్పాడు. కాని నాగరాజన్ వదలకుండా అదేమార్గాన్ని అవలంబిస్తున్నాడు.

మొదట 'తిరుమలై తెన్‌కుమరి' చిత్రాన్ని తీశాడు. శిరిక్కాళి గోవిందరాజన్, శివకుమార్, మనోరమ తప్ప మిగతా వారెవరూ తెరమీద పేరున్నవారుకాదు. అనేకభాషలవారు కలసి తీర్థయాత్రకు ఒకే బస్‌లో బయలుదేరుతారు- తిరుపతి, తిరుత్తని, మైసూరు, గురువాయూర్, మధుర, కన్యాకుమారి క్షేత్రాలను సందర్శిస్తూ. ఆయా క్షేత్రమహిమలు తెలుపబడిన యీ చిత్రంలో ఆ క్షేత్రాలను చూడనివారు వాటిని అన్నింటినీ రంగుల్లో చూడొచ్చు. తెలుగు డబ్బింగ్ చాలా నిర్దుష్టంగావుంది.

రైతుబిడ్డ నాగేశ్వరరావు

నాగేశ్వరరావు గ్రామీణ రైతుగా నటించిన చిత్రాలు విజయాన్ని సాధిస్తూనే వున్నాయి. గతాగతి మిగతా పాత్రలకన్నా, రైతుగా ఆయన నటనలో సహజత్వం వుట్టిపడుతూంటుంది.

'రైతుకుటుంబం' తర్వాత మళ్ళీ రైతుగా రవీంద్రవారి 'దత్తపుత్రుడు' లో రంగుల్లో కనిపిస్తాడాయన. ఈ చిత్రంలోని ఆయన నటన కొత్తపోకడల్లో నడిచిందని అంటున్నారు. నమ్మేందుకు అవకాశంకూడా వుంది. ఎందుకంటే ఆచిత్రంలోని అపాత్ర అలాంటిది.

ఇటీవలనే హైదరాబాద్‌లో గండిపేట, కిద్వాయ్ కాటేజి, జూలాజికల్ గార్డెన్స్‌లో నాగేశ్వరరావు, వాణిశ్రీలపై 'మనసైన చినదానా- ఒకమాటుంది వింటావా! సిగ్గు పడే చిలకమ్మా- కందిచేనుంది పోదామా' అనేపాట చిత్రీకరణ జరిగింది. సంగీత దర్శకుడు చలపతిరావు కూర్చిన బాణీ ఘంటసాల పాశ్చాత్యబాణీలో పాడారు. లెనిన్‌బాబు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం ఏప్రిల్ నెల్లో ఔట్‌డోర్ షూటింగ్‌తో చిత్రం పూర్తి అవుతుందని ఈ మధ్య నిర్మాత తమ్మారెడ్డి కృష్ణమూర్తి చెప్పాడు.

అన్నపూర్ణా చిత్రం

తప్పుచేయటం మానవసహజం అయితే చేసినతప్పును దిద్దుకోటానికి ప్రయత్నించటం దైవత్వం. కొవ్వువత్తి తాను ఆత్మాహుతి చేసుకుంటున్నా, ఇతరులకు వెలుగునిస్తుంది. ఈ సందేశాన్నిచ్చే యద్దనపూడి సులోచనారాణి 'విజేత' నవలను ఆధారం చేసుకుని అన్నపూర్ణా ఆర్ట్ పిక్చర్స్ బేనర్‌లో దుక్కిపాటి మధుసూదనరావుగారు రెండోచిత్రాన్ని తీస్తున్నారు.

ఈ క్రొవ్వువత్తి పాత్రను నాగేశ్వరరావు పోషిస్తుంటే- అహంకారం అనే అంధకారంలో మునిగిపోయి, వుదాత్తమైన వ్యక్తియొక్క ఉదారహృదయాన్ని సూటిపోటి మాటలతో తూట్లుగాలిస్తూ కావస్త మందాకంలా జీవితాన్ని సాగిస్తున్న కథానాయికగా వాణిశ్రీ నటిస్తూంది.

అంజలీదేవి, గుమ్మడి, పద్మనాభం, రాజబాబు, నాగయ్య, అల్లురామలింగయ్య రమాప్రభ, లీలారాణి, వై. విజయ, సూర్యకాంతం, మాస్టర్ ఆదినారాయణ, మాస్టర్ రమేష్ నటిస్తున్న ఈ చిత్రంలో ఎస్. వి. రంగారావు అతిథినటుడు. శ్రీ ఆదుర్తి సుబ్బారావు దర్శకుడు. కె. వి. మహాదేవన్ సంగీతదర్శకుడు, సహనిర్మాతలు: టి. ప్రసాద్, పి. గంగాధరరావు.

హిందీవార్తలు

మీనాకుమారి మరణం

నలభైయేళ్ళ జీవితంలో అపూర్వమైన ప్రేక్షకాభిమానాలను ప్రదర్శించి, అఖండమైన ఖ్యాతినార్జించి, అద్భుత కళాకారిణిగా మున్ననలంది, అశేష ప్రేక్షకుల అభిమానాన్ని చూరగొనిన శ్రీమతి మీనాకుమారి ఏప్రెల్ 1 తేదీ కన్నుమూసింది. హిందీరంగానికి చెందిన ఒక ప్రముఖతార రాలిపోయింది. ఆమె నటించిన ప్రతిచిత్రమూ ఆమె ప్రతిభకు తార్కాణంగా నిల్చింది. పదిహేనేళ్ళ క్రితం 'బైజూబావరా' లో ఆమె తెరకు పరిచయమై; అనాటినుండి మొన్న విడుదలైన 'పకీజా' వరకూ అగ్రశ్రేణి నటిగానే పరిగణింపబడింది. గ్లామరు, సెక్సు ఆమెను తారాపథానికి తీసుకెళ్ళలేదు. నటనా సామర్థ్యం, పాత్రకు జీవంపోయగల చాతుర్యం, ప్రేక్షకుల హృదయాల్లో చిరస్థాయిగా నిల్చిపోగల ప్రతిభావిశేషం ఆమెను ఉత్తమనటిగా గుర్తింపచేశాయి.

మీనాకుమారి అందంలో ఒక గాంభీర్యం, చిన్నతనం వుట్టిపడుతుంటాయి. ఆమెముఖంలో ఏదో అమాయకత్వం, నిండుతనం, ముగ్ధత్వం కన్పిస్తాయి. ఎలాంటి భావాన్నైనా ఆకళ్ళు స్పష్టంగా పలికిస్తాయి. నటిగా ఆమె కామేసాటి!

మీనాకుమారి కవయిత్రికూడా! ఆమెవ్రాసిన ఉర్దూగీతాలకు మంచి పాపులారిటీ వుందట. ఆరేడుయేళ్లుగా ఆమె లివర్ వ్యాధితో బాధపడ్తూంది. కమల్ అమ్రోహితో విభేదాలువచ్చి, విడాకుల యిన్నతంతో 'పకీజా' చిత్రనిర్మాణము నిల్చిపోయి వుంటుంది. ఇటీవల ఆ చిత్ర నిర్మాణం పూర్తయి, మీనాకుమారి మరణానికి కొద్దిరోజులు ముందుగానే విడుదలైంది. అందులో ఆమె నటన అత్యుత్తమస్థాయిలో వుందన్నారు విమర్శకులు. ఆ అభినందనలు ఒక ప్రవాహంగా రావడం ప్రారంభం కాగానే; ఆ విజయానందంలో నే ఆమె కన్నుమూసింది.

రాజ్‌కపూర్ క్రొత్తచిత్రం

రాజ్‌కపూర్ చిత్రాల ప్రత్యేకత క్రొత్తదనం. కళాత్మక విలువలదృష్ట్యా అవి మహోన్నతమైన స్థాయిని పొందలేకపోయినా ఆయన చిత్రాల్లో యేదో నావెల్టీ వుంటుంది. ఆర్. కె. ఫిలిమ్స్ నిర్మించిన అన్నిచిత్రాల్లోను యీవిశిష్టత గోచరిస్తుంది. అందుకే రాజ్‌కపూర్ చిత్రం ప్రారంభిస్తున్నాడంటే యేదో ఒక కొత్తదనం అందిస్తాడని ఆశిస్తాం. 'మేరానామ్ జోకర్' తర్వాత రాజ్ ప్రారంభించిన కొత్త చిత్రం 'బాబీ'. ఇందులో రిషిరాజ్‌కపూర్, డింపిల్ కపాడియా, సోనియాసహ్ని, ప్రాణ్, చింటూ, దుర్గాఖోటే నటిస్తున్నారు. దర్శకుడు రాజ్; కథ అబ్బాస్; సంగీతం లక్ష్మీకాంత్, ప్యారేలాల్. రిషి రాజ్‌కపూర్ రాజ్ కుమారుడు; రణధీర్ తమ్ముడు.

ఎన్నాళ్ళకు ఉషాకిరణ్!

ఒకనాటి అందాలతార ఉషాకిరణ్ - చాలాకాలం తెరమరుగై పోయింది.

—కొరవ 11 వ పేజీలో

ప్రశ్నోత్తరావళి

కె. బ్రహ్మానందం — కావలి

ప్ర: 'కలెక్టరుజానకి' చిత్రానికి ఏదైనా నవల ఆధారమా? లేక తమిళచిత్రం ఆధారమా?

జ: 'ఇరుకోడుగల్' అనే తమిళ చిత్రానికి కాపీ.

మహమద్ రఫి — చిట్టగుంట

ప్ర: ఎంతో కాలంగా ఆర్. కె. బ్రదర్సుకు పనిచేస్తున్న సంగీత దర్శకుడు టి. వి. రాజు 'శ్రీకృష్ణ సత్య'కు లేకపోవడం ఎందువల్ల?

జ: కె. వి. రెడ్డితోపాటు ఆయన పాత సంగీత దర్శకుడూ వచ్చాడు.

మునిరత్నం — పొదలకూరు

ప్ర: శివాజీగణేశన్ నటించిన తమిళ చిత్రం 'బాబు' యిప్పుడు తెలుగులో తీస్తున్న 'బంగారు బాబు'కు కాపీనా?

జ: కాదు. 'దసరాబుల్లోడు' తర్వాత 'బాబు' లాంటి చిత్రం రాజేంద్రప్రసాద్ తీస్తే యింకేమైనావుందా?

యస్. ప్రభాకర్ — నెల్లూరు

ప్ర: మీ పత్రికకు ప్రకటనలివ్వారని, మీకు ప్రివ్యూ చూపారని 'శ్రీకృష్ణవిజయం' చెత్తగావున్నా బ్రహ్మాండంగా వుందని వ్రాశారు. మీకు ప్రకటనలివ్వలేదని 'శ్రీకృష్ణసత్య' ప్రజాదరణ పొందినా చెత్తగా వుందని వ్రాశారు. మీ సమాధానం?

జ: ప్రకటనలిచ్చినా యివ్వకపోయినా మా పత్రిక విమర్శల్లో మార్పు రాదు. 'శ్రీకృష్ణవిజయం' బ్రహ్మాండంగా వుందని నేను రాయలేదు. ఆ నిర్మాత పడినశ్రమ, తీసుకున్న శ్రద్ధలనుగూర్చి ముందుగా తెలియజేశాను. 'శ్రీకృష్ణ సత్య'లో సాంకేతికపు హంగులన్నీ బాగున్నా అసలు కథాసంవిధానమే దెబ్బతిన్నది. మా విమర్శల్లో అభిమాన దురభిమానాలకు తావులేదు.

వై. మస్తానయ్య — నెల్లూరు

ప్ర: 'బ్లాక్ బర్డ్ ఘోస్ట్' అన్న ఆంగ్ల చిత్రం ఆధారంగా తెలుగులో 'శభాష్ పాపన్న' తీస్తున్నారని నా అనుమానం?

జ: అనుమానమెందుకు?

మల్లికార్జునరావు — లేగుంటపాడు

ప్ర: 'గూడుపుఠాణీ' విడుదలయ్యే సూచనలేదా?

జ: అదొక గూడుపుఠాణి. ఆ కంపెనీవార్త లంతగారావు. అదొక చిన్న ఫ్యాక్టరీ; చిత్రాలు తయారవుతుంటాయి; విడుదలవుతుంటాయి. కలెక్షన్స్‌తో నిమిత్తం లేకుండా మళ్ళీ చిత్రాలు నిర్మిస్తూనే వుంటారు-సహాత, దూంది.

చంగయ్య — నాయుడుపేట

ప్ర: యస్. వి. యస్. వారు 'రారాజా' తీస్తున్నారా? నాయికానాయకులెవరు?

జ: అది పాతమాట; యిప్పుడా కదలికే లేదు.

విస్సా — నెల్లూరు

ప్ర: విజయానాగిరెడ్డి గారు తెలుగుచిత్రాలు తీయడం మానేశారా?

జ: మళ్ళీప్రారంభిస్తున్నారు. ఆయన పేరు లేదుగాని 'ప్రేమనగర్' ఆయనకు సంబంధించిందే.

కె. ప్రభాకరరెడ్డి — విద్యానగర్

ప్ర: చంద్రకళ చదువు పూర్తయిందా?

జ: ఏ చదువు?

డి. జేవియర్ — అల్లూరు

ప్ర: 'మానవుడు - దానవుడు'లో శోభన్, జానకి నటిస్తున్నారా?

జ: జానకిలేదు; శారద.

బి. దయాకరరెడ్డి — బుచ్చి

ప్ర: పద్మనాభం తనచిత్రం 'మిడతంభొట్లు' దెబ్బ తినడానికి కారణం అందులో కొత్తనాయిక అన్నారట; నిజమేనా?

జ: పద్దెల ఓడినట్టుంది.

—కొరవ 11వ పేజీలో

ప్రశ్నోత్తరాలు


పాఠకుల ప్రశ్నలను ఈ క్రింది అడ్రసుకు పంపాలె

కొలను బ్రహ్మానందరావు,
7–నాగేశ్వరరావు రోడ్డు,
టి. నగర్, మద్రాసు–17.

నిమిషాలలో మాయమయిన జలుబు!



అమృతాంజనం



కథ

విప్లవ తరంగం

తన ప్రతిభతో బ్రతుకను కాలి, కర గించి అందమైన ఆకారం చేసుకోవాలను కున్నాడు రాంబాబు. జీవితంలో యెంతో దూరం ముందుకు జరగాలనుకున్నాడు. ఎంతో పైకి పెరగాలనుకున్నాడు.

కాని—

త్యాగం, రాగం ఎండమావులైనాయి స్వరాజ్యపు వలయంలో.

స్వార్థం, దౌర్జన్యం, పలుకుబడి విలయ తాండవం చేస్తున్నాయి ప్రజాస్వామ్యపు వేదికపై—

బ్రతుకే బరువై చిరిగిన తెర చాటుపై గమ్యంచేరలేక కల్లోలసముద్రంలో కూలు తున్నాడు సామాన్యుడు.

కలలే పెను అలలై కబళిస్తున్నాయి మధ్యతరగతి జీవితాన్ని.

నువ్వూ నేనూ ఒకటే— అనే సమైక్య భావం నశించి నువ్వూ నేను వేరువేరు, దూరదూరం అంటున్నాడు మేటిమానవుడు తోటిమానవునితో.

విద్యలో ప్రథముడుగావచ్చిన రాంబాబు జీవితంలో అథముడయ్యాడు. ఏ క్షణాని కాక్షణం నిరాశానిస్పృహలతో సాగే రాంబాబు బ్రతుకు తెంచితెంచి ముడివేసిన దారంలా సొంపునివ్వటంలేదు.

రాంబాబు టీచరుఉద్యోగంకోసం ఐదు సంవత్సరాలనుంచి తీవ్రంగా ప్రయత్నిస్తు న్నాడు. పలుకుబడిగలవారు, పైసాలు యివ్వగలవారు పైపైనే ఉద్యోగాలు తన్నుకుపోతున్నారు.

దేశంలోని పరిస్థితులు, తన నిస్సహాయ స్థితి రాంబాబును కలవరపరచాయి. ఈ పాడులోకంలో ప్రవేశపెట్టేందుకు సూర్య భగవానుని ప్రసవించబోయే ప్రభాత కాంతిలా పరిపరివిధాల పరివేదన చెంద సాగింది రాంబాబు మనస్సు.

దేశంలో విచ్చలవిడిగా విహరించే స్వార్థం, దౌర్జన్యం, దోపిడి విధానం, పలుకుబడితత్వం, లంచగొండితనం ఏదో ఒకనాడు విప్లవజ్వాలల్లో భస్మం కాక పోతాయా? కార్మిక కర్షక శ్రమజీవుల్లో పూసిన స్వేదజలం, అన్నార్తుల ఆర్తనాదాల్లో జారిన బాష్పకణం ఏదో ఒక క్షణంలో యీ లోకంలోని శోకాన్ని సుఖంగా మార్చిపోతాయా? తనువునే ఒక చెమట బొట్టుగా, బ్రతుకునే ఒక కన్నీటిచుక్కగా తనకోసంగాక, పరులకోసం వెచ్చించి శ్రమించే త్యాగమూర్తుల తిరుగుబాటుతో మరుభూమిలో ఎడారికీకాలు పువ్వుంది నవజీవనం అవతరించకపోతుందా. నష్టాన్ని కష్టాన్ని, నిత్యం, నిరంతరం భరిస్తూ, ప్రజలకోసం కృషిచేసే కర్షకుల శ్రమ, మానవకల్పితమైన జామాలకు స్వస్తిచెప్పి దేశం, స్వయంసమృద్ధి కాక పోతుందా? వర్గపోరాటం నశించి స్వర్గ స్వప్నాలు నిజాలై, నిజాలైనది నిజమై, నిజమైనది జయమై పీడిత ప్రజానీకం విజయధ్వానాల కంచుగంటలు మ్రోగించక పోతుందా— అని ఆశించే కవికలం, రైతు హాలం, సైనికుల బలంలాగే రాంబాబు మనోధైర్యంగూడా అదే భావనను గుప్తంగా పెంచుకుంది.

ఆ ధైర్యంచూపిన మార్గానపడి, ఆ అకాశికిరణం వెలుగులో పట్టువదలకుండా ఉద్యోగప్రయత్నం సాగించాడు రాంబాబు.

సమితి ప్రెసిడెంటుగద్దెపై అయిదుసంవత్స రాలుగా తిరుగుతున్నాడు. ఎన్నో అవమా నాలు భరిస్తున్నాడు.

ప్రెసిడెంటు దర్శనం దొరక్కటమే దుర్లభం. ఊర్లోలేకపోడు; ఇంట్లోవుండే. దర్శనమిచ్చినా వెంటనే పనిచేస్తాడని నమ్మకంలేదు. ఎదురుగా గంటకు పైగా నిలుచునీరం చెయ్యాలి. రాంబాబును చూస్తూనే చూడనట్టుంటాడు ప్రెసిడెంటు. అది కండకావరం. పదవీ అహంకారం.

ప్రెసిడెంటు కొలువుదీరి వుంటాడు. 'ఓ' అంటే 'న' రాని పెధవలు, త్రాగు బోతులు, జూదరులు, కామ్యగాళ్ళు మొద లగు బృందముతో ఆ సభను అలంకరించి ఛత్రచామరగర్వ తో సింహాసనం వేస్తుం టారు. రంగనాయకస్వామి వసతించిన పోటీలో ప్రెసిడెంటు మంచంమీద పండు కొని వుంటాడు. ఎప్పుడో కొలువు చాలిం చేప్పుడు రాంబాబును చూసి, "ఎవరు నువ్వు? ఏంకావాలా?"— అనే వాడు ప్రెసిడెంటు—పశువులను అదిలించినట్టు.

రెండురోజులకొకసారి రాంబాబు ప్రెసి డెంటుకు కనిపిస్తున్నాడు. తన కష్టాలు చెప్పుకుంటున్నాడు. టీచరు ఉద్యోగం యివ్వమని ప్రాధేయపడుతున్నాడు. అయినా, రాంబాబు కనిపించినప్పుడంతా, అతనెవ్వరైంది తెలియనట్టే ప్రెసిడెంటు అడుగుతుంటాడు. ఈ పదవి వల్ల యీయన కళ్ళకు పొరలు కమ్మాయేమో ననుకునేవాడు రాంబాబు. తనకే కాదు తనలాంటి వ్యక్తులను యీ ప్రెసిడెంటు గడ్డిపరకకన్నా హీనంగాచూడడం రాం బాబు గమనించాడు. ఈ ప్రెసిడెంటు పదవికొచ్చేందుకు, తనలాంటి సామాన్యుల ఓట్లుగూడా సహాయంచేశా యన్న విషయం యీప్రెసిడెంటు ఇప్పుడు మరచాడనుకున్నాడు రాంబాబు. ప్రెసి డెంటు ప్రవర్తన ఒక్కోరోజు రాంబాబు యువశక్తిని తిరుగుబాటుకు పురికొల్పేది. ఇంట్లో తనమీద ఆధారపడివున్న తల్లి, తండ్రి, తమ్ములు, చెల్లెళ్ళు జ్ఞప్తికొచ్చి చల్ల బడిపోయేవాడు.

ప్రెసిడెంటు ఒక్కోరోజు జవాబే చెప్పే వాడుకాడు. ఒక్కోసారి "చూస్తాంలే పో" అనేవాడు. ఒక్కోసారి అసలు ఉద్యోగాలే లేవనేవాడు చాలా నిర్లక్ష్యంగా మనిషి ముఖంవైపుగూడా చూడకుండా.

నిజంగా టీచరుఉద్యోగాలు ఖాళీ లేక పోతే రాంబాబు బాధపడేవాడుకాదు. ఈ అయిదు సంవత్సరాల్లో తన కళ్ళముందే పలుకుబడి వుపయోగించినవారికి, లంచాలు సమర్పించినవారికి ఉద్యోగాలు యిచ్చాడు ప్రెసిడెంటు. తనకు పలుకుబడి లేదు కాబట్టి రాంబాబు అడుగున పడిపో యాడు.

"ఏ ఆధారమూలేని సామాన్యుడు ఎంతో అధోగతిపాలవుతున్నాడు" - రాం బాబు హృదయం జ్వలించింది.

ఎలెక్షన్లువచ్చాయి. మరలా ప్రెసిడెంటు పోటీ చేస్తున్నాడు.

ఎలెక్షను కీలకాలలో బాగా ఆరితేరిన ప్రెసిడెంటు ఓట్లకోసం వీధి వీధి, ఇల్లిల్లు పరుగెట్టి తిరగటం ప్రారంభించాడు. ఎలెక్షన్లకు ముందు, రెండుచేతులెత్తి వినయంగానమస్కారం చేసినా, ఒకచేయినైనా అలా గాల్లోవిసరని ప్రెసిడెంటు ఈనాడు ప్రతిఒక్కరికి అతివినయంగా రెండుచేతు లెత్తి నమస్కరిస్తున్నాడు. పరిచయం లేక పోయినా చిరునవ్వుతో పలుకరిస్తున్నాడు. మీ కోరికలేమిటో చెప్పండని, మరు నిముషంలో చేస్తున్న ఆప్యాయతతో అడుగుతున్నాడు. మరలా తనను గెలి పించమని ప్రాధేయపడుతున్నాడు.

ఒకరోజు సాయంకాలం రాంబాబు వరండాలో కుర్చీమీదకూర్చొని జీవితభారాన్ని తలపోసుకుంటున్నాడు.

"నమస్కారం రాంబాబు!"-రాంబాబు వాకిలివైపు చూడాడు. ప్రెసిడెంటు రెండు చేతులెత్తి నమస్కారంచేస్తూ చిరునవ్వుతో రాంబాబుదగ్గరకు వస్తున్నాడు. ప్రెసి డెంటు వెనకాల కొంతమంది అనుచరులు గూడా వస్తున్నారు.

బ్రతుకు బరువు లేక బాధలుపడుతున్న రాంబాబు గత అయిదు సంవత్సరాలుగా ఏనాడు నవ్వలేదు. ఈనాడు ప్రెసిడెంటు తనముందు నిలిచి పేరుపెట్టిపిలిచి రెండు చేతులెత్తి నమస్కారం చెయ్యటంతో రాంబాబుకు అనుకోకుండా నవ్వొచ్చింది.

"ఈ రోజు తానుచెప్పకపోయినా తన పేరు ఎలా జ్ఞాపకమొచ్చిందో ప్రెసి డెంటుకు"-విస్తుపోయాడు రాంబాబు.

ప్రెసిడెంటును చూడగానే లేవబో యాడు రాంబాబు. వెంటనే లేవకూడదని పించింది. అలాగే మంచంమీద కూర్చొ న్నాడు. ఐదు సంవత్సరాలనుండి రోజు మార్చి రోజు ప్రెసిడెంటు ముందు గంటల తరబడి అతని పాలేరులా నిల్చున్నాడు రాంబాబు. ఈనాడు ప్రెసిడెంటు తన ముందు నిల్చునే పరిస్థితి వచ్చినందుకు లోలోన గర్వపడ్డాడు. అతన్ని అలాగే తనముందు కొంతసేపైనా నిలబెట్టాలను కున్నాడు. అందుకే అతన్ని కూర్చోమని చెప్పలేదు; తాను మంచంమీదనుంచి లేవనూలేదు.

"ఎవరునువ్వు? ఏం కావాలి?" - అని అడిగాడు రాంబాబు ప్రెసిడెంటును. తన కసంతా తీర్చుకున్నాననుకున్నాడు అలా అడగటంతో.

"మన సమితి ప్రెసిడెంటే నీకు తెలి యదా రాంబాబూ! నువ్వు ఎన్నిసార్లు వారి దగ్గరకు ఉద్యోగంకోసం రాలేదు" —అన్నాడు ఒకతను. "మన రాంబాబు యింట్లో పది ఓట్లున్నాయండి"—అన్నాడు మరొకతను ప్రెసిడెంటుతో.

"నాకెందుకు తెలియదూ. రాంబాబు కుటుంబం నాకు చాలాకాలంగా తెలుసు"- అన్నాడు ప్రెసిడెంటు కమ్మగానవ్వుతూ.

ఆ మాటతో రాంబాబు కడుపు మండి పోయింది. తనయింట్లో పదిమంది వాళ్ళమీద ఆధారపడున్నారని, తనకు ఉద్యోగమివ్వ మని రాంబాబు ప్రాధేయపడి చెప్పుకున్న ప్పుడు యీ ప్రెసిడెంటుకు అగోడు విని పించనుగూడాలేదు. ఈనాడు ఓట్లు అవ సరమయ్యేప్పటికి యింట్లో అందరూ చిర పరిచితులుగా చెప్పుకుంటున్నాడు ప్రెసి డెంటు. ఈ కపటనాటకం వెనకాల ఎంత స్వార్థం దాగుందో తెలుసుకున్న రాంబాబు వుగ్రుడైపోయాడు. ప్రెసిడెంటు స్వార్థాన్ని, పదవీ వ్యామోహాన్ని, అహంకారాన్ని వాళ్ళందరిముందూ చాలా తీక్షణంగా విమ ర్శించాడు రాంబాబు.

అన్నిటినీ చిరునవ్వుతో స్వీకరించాడు ప్రెసిడెంటు తాను ఎలక్షనులో గెలవాల కాబట్టి.

"నీకు నేను ఉద్యోగం యివ్వలేదని కోపమొచ్చినట్టుంది. బాధపడకు. ఈ ఎలె క్షన్ను కాగానే నీ ఉద్యోగం ఆర్డరు నీ యింటికి పంపుతాను. ఈ ఎలెక్షన్లో మీ యింట్లో ఓట్లన్ని నాకే వెయ్యండి." -అని నమస్కారం చేశాడు ప్రెసిడెంటు.

"చూస్తాంలేపో" -అన్నాడు రాంబాబు.

రాంబాబు ప్రెసిడెంటు దగ్గరకు ఉద్యో గానికి వెళ్ళినప్పుడంతా ప్రెసిడెంటు ఏ ధోరణిలో "చూస్తాంలేపో" -అనేవాడో అదే ధోరణిలో యీరోజు ప్రెసిడెంటును అన్నాడు రాంబాబు.

తనజీవితంలో యిది పర్వదినంగా అను కున్నాడు రాంబాబు. నేను వున్నవాడనైతే తప్పకుండా యీ రోజు తో బుద్ధిచెప్పుకో వాలి యీ ప్రెసిడెంటు"- అనుకున్నాడు.

ప్రెసిడెంటు బ్రెక్ఫాయబిని వెళ్ళాడు. తన ఎలక్షన్ ప్రచారం విరామంలేకుండా సాగించాడు. తాను పదవిలో వున్నప్పుడు

—తరువాయి 12 వ పేజీలో

గిద్దలూరు గోపాలరావు

శ్రీ కామాక్షిదేవి సమేత శ్రీ సంఘమేశ్వరస్వామివారి

బ్రహ్మోత్సవ ఆహ్వానము

నెల్లూరుజిల్లా గూడూరుతాలూకా గూడలిగ్రామములో వేంచేసియున్న శ్రీ కామాక్షిదేవి సమేత సంఘమేశ్వర స్వామివారికి ఆగమసూత్ర నవాహ్నికోత్సవములు ఈక్రింది విధముగా జరుపబడును.

1972 సం. ఏప్రిల్ 4వ తేది సరియగు విరోధినామసంవత్సర బహుళ పంచమినుండి అధిక వైశాఖ శుద్ధ పాడ్యమివరకు బ్రహ్మోత్సవములు జరుగును. కాన భక్తులెల్లరు విచ్చేసి శ్రీ స్వామివారి పూజాది కైంకర్యములు వీక్షించి యేతత్కృపకు పాత్రులగుదురని కోరుచున్నాను.

: ఉత్సవముల వివరములు :

4-4-72	మంగళవారము	ఉ. పంచామృత అభిషేకం రా. అంకురారోహణ	దేవస్థానం ఫండ్సునుండి
5-4-72	బుధవారము	ధ్వజారోహణ (కొడి ఉత్సవం)	కురగొండ వాస్తవ్యులు లేటు ముక్కాల పట్టాభిరామయ్యగారి ట్రస్టుఫండునుండి జరుపబడును.
6-4-72	గురువారము	విధి ఉత్సవము గ్రామోత్సవం	దేవస్థానం ఫండ్సునుండి
7-4-72	శుక్రవారము	విధి ఉత్సవము గ్రామోత్సవం	డిటో.
8-4-72	శనివారము	భృంగిసేవ	లేటు దువ్వూరు నారాయణరెడ్డిగారి ట్రస్టుకమిటీవారిచే జరుపబడును
9-4-72	ఆదివారము	రావణసేవ	డిటో
10-4-72	సోమవారము	నందిసేవ మరియు విన్నర్ ఆఫ్ కళాదాన కళాసంకేతశా విద్వాన్ శ్రీ జరుగువల్లి వెంకయ్యగారి పార్టీ బ్యాండువాయిద్యములు జరగును.	డిటో ఈదినం రాత్రి 10 గం. తూర్పుగోదావరిజిల్లా భీమవరం శ్రీమతి ఆర్. దుర్గాంబ భాగవతారిణిగారిచే హరికథా కాలక్షేపము జరిపించబడును.
11-4-72	మంగళవారము	రథోత్సవము	తిన్నెలపూడిగ్రామవాస్తవ్యులు శ్రీ పి. కృష్ణారెడ్డిగారిచే జరుపబడును
12-4-72	బుధవారము	పినగవాహన ఉత్సవం (కళ్యాణోత్సవం)	శ్రీ ఆకం వేంకటకృష్ణ భాగవతార్‌గారి అధ్వర్యమున జరుగును. శ్రీ స్వామివారి కళ్యాణము 13-4-72 తేది పగలు గం. 12-56 ని. మేషలగ్న పుష్కరాంశమున జరుగును.
13-4-72	గురువారము	విమాన ఉత్సవం	లేటు దువ్వూరు నారాయణరెడ్డిగారి ట్రస్టు కమిటీవారిచే జరుపబడు చున్నది. ఈ దినంరాత్రి 10 గంటలకు. కూచిపూడిఆర్టు అకాడమీ మద్రాసువారిచే శ్రీ వెంపటి చినసత్యంగారాపు కుమారి శోభ వగై రాలచే "కృష్ణపారిజాతం"అను నృత్యనాటిక ప్రదర్శించబడును.
14-4-72	శుక్రవారము	ఏకాంతసేవ	మద్రాసువాస్తవ్యులు శ్రీ పొక్కాళి ఆదినారాయణశెట్టి గైరాల తర ఫున పొక్కాళి మాధవయ్యగారి అధ్వర్యమున జరుపబడుచున్నది,

పై కార్యక్రమములలో తిరుమల తిరుపతి దేవస్థానముల ఆస్థాన డోలవిద్వాన్ శ్రీ సి. యం. మునిరామయ్యగారి పార్టి పాల్గొందురు. విద్యుత్ దీపాలంకరణ బాణసంచా వేడుకలు వుండును.

ఆకం కస్తూరయ్య,

ధర్మకర్త, శ్రీ సంగమేశ్వరస్వామివారి దేవస్థానం.

విద్యుత్ కొరత

(4వ పేజీకొరవ)

కుంటే నష్టేట్లో కలిపినట్లే! వాళ్లేదో చేస్తారనుకొని ఆశ పెట్టుకోవడం భ్రమే!

ఇక రైతులే సంఘటితం కావాలి; విద్యుచ్ఛక్తి కోతను ప్రతిఘటించాలి; తమ జీవితాలను తామే దిద్దుకోవాలి! ప్రభుత్వ విధానాన్ని రైతులందరూ ముక్త కంఠంతో నిరసించాలి; ఆందోళన చేయాలి అంతకన్నా మార్గాంతరంలేదు.

కోవూరు—సన్నపురెడ్డి వెంకారెడ్డి

2

24 తేది 'ఆధునిక రైతు'లో 'విద్యుచ్ఛక్తి కోత'ను గూర్చి చేసిన విమర్శ సహేతుకంగాను, ఉత్తేజకరంగాను వుంది. అందులో వ్యక్తంచేసిన ప్రతివిషయం రైతాంగం నిత్యం అనుభవిస్తున్న బాధలే! వాటిని మీరు సుదీర్ఘంగా చర్చించి, నిర్భయంతో ప్రకటించి రైతు సాధక బాధకాలు ప్రభుత్వ దృష్టికి తీసుకరావడం ముదావహం. విద్యుచ్ఛక్తి కోత విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం క్షంతవ్యంకాదు. ఎవరికి, ఎప్పుడు ఎంత విద్యుచ్ఛక్తి సరఫరాచేయాలో ప్రభుత్వానికి తెలియకకాదు. తెలిసే యీ పని చేస్తుంది. రైతులనుండైతే ఆందోళనరాదని, అలజడి రేగడానికి అవకాశముండదనే ధైర్యంతో యీ విధానమవలంబిస్తూంది వర్షాభావం, తత్పర్యవసానం వారికి తెలియదా? డిసెంబరునుండి వర్షంలేదుకదా! ముందుగానే రైతుకు జాగరూకతతో వుండమని హెచ్చరించి వుండవచ్చునే. ఒకవైపు ప్రోత్సాహకర నినాదాలుచేస్తూ, మరొకవైపు నిరుత్సాహకర విధానాలను అమలు పరచడం రివాజైపోయింది.

మీ విమర్శఫలమో లేక దైవానుగ్రహమో యీవారం విద్యుత్ సరఫరా కొంచెం మెరుగయింది. అబద్ధంగా వున్న రోడ్ల విషయం కానీయండి, అరాచకంగా వున్న బొనుబస్సులను గూర్చి కానీయండి యెన్నో విషయాలు నిష్పాక్షికంగా, నిర్భీతితో విమర్శిస్తూ మీ గురుతర బాధ్యత నిర్వహిస్తున్నారు. నిత్యం ప్రజలు యెదుర్కొంటున్న సమస్యలు, పడుతున్న యిక్కట్లు ప్రతిబింబిస్తూ; ప్రజాభిప్రాయం ప్రతిధ్వనింప చేయడమే కదా పత్రిక పరమావధి. అప్పుడే అది ప్రజల అభిమానాన్ని చూరగొంటుంది. 'ఆధునిక రైతు' ఆ దోవలో నడుస్తున్నందుకు సంతోషం. రైతుసమస్యలకు ఎక్కువ ప్రాధాన్యత నిస్తూ 'రైతు' పత్రికగా సార్థకమౌతూంది

—ఈదూరు రామసుబ్బారెడ్డి

ముత్తుకూరు

3

రైతుదే రాజ్యమన్నారు. రైతు లేనిదే రాజ్యంలేదన్నారు. రైతు అన్నదాత, దేశానికి వెన్నెముక అన్నారు. అలాంటి రైతుల గుండె కోత కే తయారైంది మన ప్రభుత్వం. ఈనాడు ఎక్కువగా ఎకరా, రెండు ఎకరాలు ఉండే సామాన్య రైతుకు కూడా ఫిల్టర్ పాయింటు ఉన్నది. రాత్రింబగళ్ళు పరిశ్రమించి కరకు పైర్లను, పండిన పొలాలను చూస్తూ ఆ పరిశ్రమ క్లేశమును మరచిపోయే రైతు నేడు పంటలుపండించు కోడానికి కూడ వీలులేకుండ విద్యుచ్ఛక్తి కోతను ప్రారంభించింది ప్రభుత్వం.

వినోదాలకు, విలాసాలకు, పరిశ్రమలకు, ఫ్యానలకు, దీపాలకు లేని కోత ప్రత్యేకించి రైతుకోరానికే సంభవించడం ఘోరం. ఇక రానున్నది వరి నాటకానికి అదును. అడుగు పెడుతున్నది. ఎండాకాలం దావులలో కొద్ది కొద్దిగ మాత్రమే నీరు ఊరుతుంటుంది. కాబట్టి మోటారు ఆపి, ఆపి ఊరిన నీటిని పొలాలకు పెట్టుకోవలసి ఉన్నది. పైగా కూలీలుదొరకడమే కష్టం. దొరికినాకు వాటికి తగినంత పని చూపించడం మరీకష్టం. ఇంతగ బాధపడే సన్నకారు రైతుకు ఈ విద్యుత్ కోత విద్యుదాఘాతానికన్నా భయంకరంగా తోచడం సహజం. ఈ కరంటుకోత, రసాయనిక ఎరువులపైనన్నా పరోక్షంగా సన్నకారు రైతుల్ని వ్యవసాయం చేయవద్దని గట్టిగచెప్పేమాట అని అనిపిస్తుంది. కాబట్టి ప్రభుత్వం రైతు అభివృద్ధి మాటలలోనే కాక, చేతలలోకూడా కొంతచూపి రైతులకు అన్యాయం చేయవద్దని ప్రభుత్వాన్ని కోరుతున్నాము.

పాటూరు—చిట్టమూరు ఆదిశేషారెడ్డి

———

హిందీ వార్తలు

(9 వ పేజీకొరవ)

గొప్పఅందగత్తె; అంతకుమించిన నటీమణి. కొత్తనీళ్లొచ్చి పాతనీళ్ల కొట్టుకపోయాయి. ఉషాకిరణ్‌ను ప్రేక్షకలోకం దాదాపు మరచిపోయింది. ఇన్నాళ్ళకు మళ్ళీ ఆ కిరణం తెరమీద ప్రాలతూంది. హృషికేశ్ చిత్రం 'బవార్చి'లో ఉషా ఒక మంచిపాత్ర ధరిస్తుందట ఉత్తగ్రామరుమీద ప్రతిభావంతుల కాలగర్భంలో కలిసిపోతారు; శక్తి సామర్థ్యాలున్నవాళ్లు చిరాయువులై వెలుగుతుంటారు.

"ప్రేమశాస్త్ర" మట!

ప్రేమాయణమే చదువుకున్నాం. ఇప్పుడు 'ప్రేమశాస్త్రం' కూడా నేర్చుకోవన్నాం. హిందీ సినిమాలు! కామసూత్రాలదాకా పోనందుకు సంతోషిద్దాం. 'ప్రేమశాస్త్ర' అనే చిత్రంలో దేవానంద్, జీనత్అమన్ అంట శాస్త్రరీత్యా ప్రేమించుకోవ బోతుందట. నిర్మాత అమర్‌జీత్. హిందీవాళ్ళ సినిమాలెలావున్నా పేర్లుమాత్రం ఆకర్షణీయంగా వుంటాయి

శివాజీపై మోజా!

శివాజీ గణేశన్ తమిళ సినిమా రంగంలో పెద్ద హీరో అయిపోయాడు! ఇటీవల శివాజీ ప్రదర్శించిన రెండు నాటకాలు హిందీ ప్రేక్షకులను థ్రిల్ చేసాయి! తమిళం ఒక్క ముక్క అర్థం కాకపోయినా హిందీవాళ్ళు చెవులప్పగించి విన్నారు; గుడ్ల ప్పగించి చూశారు; పగలబడి నవ్వారు; హిందీరంగంలో స్టేజి నటులు బహుస్వల్పం. పృథ్వీరాజ్‌లాంటి పాతకాలపువారు తప్ప. యిప్పుడొస్తున్న కొత్తవరుసలో స్టేజి అనుభవంవున్నవారు అరుదు. ఒక సినిమాహీరో నాటకం వేస్తున్నాడంటేనే ఆశ్చర్యం ప్రకటిస్తారు వాళ్ళు!

———

ప్రశ్నోత్తరావళి

(9వపేజీకొరవ)

అరట్ జాన్ కుడితిపాళం

ప్ర: కాంతారావు, రాజనాల లొత్తుగా కనపడ్డంలేదేం?

జ: బొనపదాలసీజను కాదుగా!

కె. రమణయ్య కావలి

ప్ర: హిందీపరిశ్రమ ఫిలిమ్ యిన్‌స్టిట్యూట్ విద్యార్థులకు అవకాశమిస్తూ కొత్తవారిని పరిచయం చేస్తూంది. కాని తెలుగురంగం వయస్సుమీదిరిన నటీనటులనే కాలేజి విద్యార్థుల వేషాల్లో చూపి విసుగుపుట్టిస్తూంది. తెలుగు చిత్రసీమకూడా హిందీరంగంలాగా పురోగమించగల అవకాశాలున్నాయా?

జ: తెలుగువారు ఎక్కువగా ఆ ఇన్‌స్టిట్యూట్లో చేరడంలేదు. టెక్నికల్ శాఖల్లో చేర్తున్నారు. అక్కడ పాసైన ఒకాయన అన్నపూర్ణలో అసిస్టెంట్ డైరెక్టరుగా పనిచేస్తున్నాడుకూడా.

కె. శ్రీహరిరావు నెల్లూరు

ప్ర: కె.వి. మహాదేవన్ 'ప్రేమనగర్' సంగీతాన్ని తాసిల్దారుగారమ్మాయి, సంపూర్ణరామాయణంలో వినిపించాడు. ఇది భావ్యమా?

జ: అది దర్శకుడు, నిర్మాతను బట్టి వుంటుంది. వారు తమకు కావలసిన ట్యూన్సు అడగొచ్చుకదా!

కె. ఈశ్వరరావు నెల్లూరు

ప్ర: అరణ్యవాస కాలంలో లక్ష్మణుడు నిద్రించి ఎరుగడుకదా; 'శ్రీకృష్ణ సత్య'లో వాలంతో నిర్మించిన కోటలో లక్ష్మణుడు హాయిగా నిద్రిస్తాడే. ఇది రామారావు నిద్రామాయణమా?

జ: అందుకే అసలైన రామాయణం చూడాలంటే 'సంపూర్ణ రామాయణం' చూడమన్నాను.

బి. సుధాకరరెడ్డి నెల్లూరు

ప్ర: తెలుగునవలలో మంచి కథలు దొరుకుతాయని తాసిల్దారుగారమ్మాయి, ప్రేమనగర్ నిరూపించినా మన నిర్మాతలింకా కన్నడచిత్రాలనే కాపీ కొడుతున్నారు. తెలుగు నవలల్లోని గొప్పతనంమీద నిర్మాతలకింకా నమ్మకం కుదర్లేదా?

జ: నమ్మకంవున్నవారు తీస్తూనేవున్నారు.

డేనియల్ సింగరాయకొండ

ప్ర: హాస్యనటుడు స్వర్గీయ శివరావు జన్మస్థలమేది? అతని కుటుంబీకులెవరైనా సినిమారంగంలో వున్నారా?

జ: కాశీనాథ. అమధ్య శివరావుకుమారుడు ప్రసాద్ స్టూడియోలో కనిపించి, రమణ చిత్రలో పని చేస్తున్నానని చెప్పాడు.

వేణుగోపాలరెడ్డి పెదపుత్తేడు

ప్ర: 'తిరుపతి కన్యాకుమారి యాత్ర'లో నాయికానాయకులెవరు? విడుదల ఎప్పుడు?

జ: అదొక డబ్బింగ్ చిత్రం బి. పద్మిని, శివకుమార్ నటించారు. ఏప్రిల్ మొదటివారంలో విడుదల.

టి. మాలకొండయ్య నెల్లూరు

ప్ర: రామారావు, నాగేశ్వరరావు ఇటీవల మాట్లాడుకుంటున్నారు. ముందు ఎవరు పలకరించివుంటారు. వాళ్ళ పార్టీలు ఏమయ్యాయి?

జ: మాట్లాడుకొన్నంత మాత్రాన పార్టీలు పోతే వ్యాపారం జరిగేదెట్లా? ఇద్దర్లో యెవరు యెవర్ని పలకరించినా నటనే!

పి. నాగయ్య కోవూరు

ప్ర: 'కలెక్టరు జానకి' లో జమునకు పెళ్లయి పదేళ్ళంటుంది. జయంతికూడా అలానే అంటుంది. జగ్గయ్య పెళ్ళితర్వాత ఒక సంవత్సరానికి మళ్లీ జయంతితో పెళ్లవుతుంది. ఇది లోపంగా వుందికదూ?

జ: సంవత్సరమని లెక్కేమిటి? ఆయన తిరిగివచ్చేసరికి జమున చనిపోయిందని విని జయంతిని చేసుకున్నాడు. అంతా ఆదేసంవత్సరంలో జరిగిందన్నమాట.

సాదు కృష్ణప్రసాద్ గూడూరు

ప్ర: రాజేంద్రప్రసాద్ 'రైతుబిడ్డోడు' తీయబోతాడా?

జ: కాదు; బంగారుబాబు.

ఎం. హనుమంతరావు నెల్లూరు

ప్ర: కాల్‌షీటు అంటే ఎన్నిగంటలు? ఒక కాల్‌షీటుకు స్టుడియో బాడుగయెంత? సెట్టింగ్సు అమర్చే కాలంకూడా కాల్‌షీటులో లెక్కవేస్తారా? సాధారణంగా ఒక సినిమా తీయడానికి ఎన్ని కాల్‌షీట్లు కావాలి?

జ: కాల్‌షీటుకు 8 గంటలు. వెయ్యిరూపాయలు తీసుకుంటారు. సెట్టింగుల చార్జీ వేరు. చిత్రానికి 40 నుండి 100 కాల్‌షీట్లుదాకా చేసే దర్శకులున్నారు.

వి. మోహన్‌రావు కొరుటూరు

ప్ర: 'కలెక్టరు జానకి' లో జమున ప్రతిసారి నేనిపూరికి కలెక్టరు నంటుంది! అమె పూరికలెక్టరా? జిల్లాకలెక్టరా?

జ: పాయింటే!

———

నెల్లూరుజిల్లా కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటి లిమిటెడ్, నెల్లూరు.

వేలము నోటీసు

నెల్లూరుజిల్లా కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీవారికి బాకీయున్నందున యీ క్రింద చూపబడినవారి స్థిరాస్తులను యీ క్రింద చూపినరీతిగా సేల్ ఆఫీసరువారిచే బహిరంగముగా వేలమువేయబడును, కావలసినవారు వేలముషరతులను యీ సొసైటీ వారినుండిగాని లేక యీ సొసైటి సేల్ ఆఫీసరు వారినుండిగాని అడిగి తెలుసుకొనవచ్చును. కాన పాడదలచుకొన్నవారు వేలములో పాల్గొనవచ్చును.

— వేలమువేయబడు స్థిరాస్తుల వివరములు —

వ. నెం.	ఇ పి. నెం.	బాకీదారునిపేరు	వేలముతేదీ సమయము, స్థలము	వేలమువేయబడు స్థిరాస్తి షెడ్యూలు
1.	24/71-72 బ్రహ్మదేవం L.S.C.S.	బి. యానాదిరెడ్డి, బ్రహ్మదేవం, నెల్లూరు తా॥	16-4-72 ఉ॥ 10 గం. బ్రహ్మదేవంగ్రామం చావడి	బ్రహ్మదేవం గ్రామం తా॥ పొలము స. నెం. స. నెం. విస్తీర్ణము 389 182 యు 2-52 టు 389 195 3-78 179 859 1-37
2.	205/70-71 అల్లూరు C. M. S.	నూకలపాటి వెంకారెడ్డి అల్లూరు, కోవూరు తా॥	17-4-72 ఉ॥ 10 గం. అల్లూరు కోఆపరేటివ్ రూరల్ బ్యాంకు	అల్లూరు గ్రామం తాలూకు పొలములు వ. నెం. స. నెం. విస్తీర్ణము 173 2827 యు 3-04 టు 441 4608 4-05 441 2809 3-05 441 4610 5-52
3.	232/70-71 కొత్తపట్నం, M. P. C. S.	పి. రమణయ్య, గోవిందపల్లి కొత్తపట్నం, గూడూరు తా॥	19-4-72 మ॥ 2 గం. కోట కోఆపరేటివ్ రూరల్ బ్యాంకు	కొత్తపట్నం గ్రామం తాలూకు పొలము వ. నెం. స. నెం. విస్తీర్ణము 209 223 యు 2-71 టు 209 224 1-95 209 225 2-05
4.	20/71-72 ముత్యింపాక M. P. C. S.	ఉమ్మారు నారాయణరెడ్డి వాకాడు, గూడూరు తా॥	19-4-72 ఉ॥ 11 గం. కోట కోఆపరేటివ్ రూరల్ బ్యాంకు	వాకాడు గ్రామం తాలూకు పొలము వ. నెం. స. నెం. విస్తీర్ణము 183 431-5 యు 0-71 టు 200 432 0-88 200 448-3 1-14
5.	226/70-71 మెట్టు M. P. C. S.	కొత్తూరు వెంకటసుబ్బరామయ్య మెట్టు, గూడూరు తాలూకా.	19-4-72 ఉ. 8 గం. మెట్టు గ్రామ చావడి	మెట్టు గ్రామం తాలూకు పొలము వ. నెం. స. నెం. విస్తీర్ణము 195 208-8 యు 0-19 టు 209-7 0-24 210-12 0-10 215-1 0-62 216-2 0-14 185 210-6 0-29 మరియూ మెట్టు గ్రామంలో డోర్ నెం. 1/50 గల యిల్లు, ఖాళీ స్థలము షుమారు 50 అంకణములు.

సి. హెచ్. సుబ్బరామయ్య బి. ఎ.,

బిజినెస్ మేనేజరు, నెల్లూరుజిల్లా కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటి లి.

మాటకచేరి

(5వ పేజీకొరవ)

చూచి హా శా శు లమై పోయా! 'మణ్ మణక్కుం మనిదర్‌గళ్' (మట్టి సుగంధం చేసిన మానవులు) అన్న శీర్షిక క్రింద నాలుగేముక్కలు రాసి, నెల్లూర్ను గురించి యింతకన్నా లేదు పొమ్మన్నాడు ఆనంద వికటుడు! రొంబా ప్రమాదంగా రాయ బోతాడుగదా అని వున్విళ్ళూ'రుతుంటే, కొండంత రాగంతీసి తుమ్మెదగ పదం పాడి కూచున్నాడా అరవసోదరుడు.

అరెల్ రెడ్డిగారి బొమ్మవేశాడు; ఆయన్ను గూర్చి కొంచెం రాశాడు అదికూడా సమగ్రంగా లేదు. ఆయన్నొక అన్యశమైన వ్యక్తి అన్నాడు; సంఘ సేవ కాయనది పెట్టింది పేరన్నాడు; పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్పు లిస్తారన్నాడు; తనకు 'No father, no mother, no wife no children' అని చెప్పాడని, రాజకీయాలంటే అసహ్యంకలిగి No politics అన్నాడని, తమతో మాట్లాడడానికి No time అంటాడనుకున్నాం కాని అన లేదని పెద్దటో౹ వేశాడు. ఇంతరాసి,అరెల్ రెడ్డిగారి దానాలు, వాగ్దానాలు యేవో వివరించనేలేదు. పోతే నెల్లూర్లో సినిమా హాళ్ళకు 'హాల్' అని, 'మహల్' అని పేర్లు:టాయని హాచ్చెర్యం ప్రకటించాడు- అదేదో గొప్ప విశేషమైనట్టు; అంతకన్నా చెప్పదగిన సంగతులు యింకేమీ లేనట్టు! ఒక్క మంచిమాట మాత్రం రాశాడు. నెల్లూరు బియ్యానికి ఫేమస్ అంటారుగాని, అక్కడ హోటల్ రేట్లుమటుకు రొంబా ఎక్కువగా వున్నాయని వ్యాఖ్యానించాడు.

పనిగట్టుకొని నెల్లూరువచ్చి, నాలుగు గంటలసేపు మాచేత బోరుకొట్టించుకొని వెళ్ళి ఆనందవికటుడు చేసిన ఘనకార్యమిది!

ఆనందవికటన్‌కు గొప్ప పాపులారిటీ వుంది. లక్షలకు లక్షలు కాపీలమ్ముడు పోతాయి. నెల్లూరులో ఆంధ్రప్రభ వగైరా వారపత్రికలెన్నికాపీలు వెలపోతాయో, ఆనందవికటన్ కూడా అన్ని ఖర్చవుతున్నాయి. తమిళం తెలిసిన మానవు డెవ్వడూ దాన్ని మిస్‌కాడు. అందుకే నెల్లూర్నుగురించి సమగ్రంగారాయిసోదరా అని చెప్పిపంపాము. కాని అతడికి మన రిచ్‌హిస్టరి, మన సమస్యలు, సంప్రదాయాలు, ప్రస్తుత స్థితిగతులు - యివేమీ పట్టకపోవడం ఆశ్చర్యంగావుంది. అందు వల్లనే అది ఆనందవికటన్నయ్యిందేమో!

* * *

డ్రైనేజ్ స్కీము సంగతి దేవుడెరుగు; హెల్తాఫీసరుగారూ- మురికికాలవల నైనా కాస్త శుభ్రంచేయించి, మందుగింపు కొట్టించి పుణ్యం కట్టుకోండి! దోమల, ఈగల బారినుండి నెల్లూరు అమాయక ప్రాణులను కాపాడండి! ఇక్కడ ముందు వైతరణిలాగా వె సిన్వన్న పైడుకాలువల బాధ పడలేకున్నాం. వారానికొక్క సారైనా వాటిని శుభ్రంచేసే దిక్కులేదు. నెలకొకతడవైనా వాటిపైనయింత డి.డి.టి చల్లే అదృష్టంలేదు. ముక్కులు మూసుకొన్నా ఆ దుర్గంధం దూసుకపోతూంది. ఎక్కడెక్కడి చెత్తాచెదారం నదరుకాలవల్లో రోజులతరబడి పేరుకపోయి, కుళ్ళి, మగ్గి భరించలేనంత వాసనలు వెదజల్లుతున్నాయి! ఎప్పుడో అమావాస్య పౌర్ణమికి మునిసిపాలిటీ సేవకుడొకడు గడపొరై దర్శనమిస్తాడు; కాస్త కదలించి దక్కాపోతాడు. ఇక జూయ్‌మని విజృంభిస్తాయి దోమలు, యీగలు! స్వైరవిహారంచేసి, ప్రాణాలు పెకిపారేస్తాయి. గుట్టుగా పడివుండిన చెత్తగుట్టలకు స్థానభ్రంశం కలిగించేప్పటికి ఆ చుట్టుపక్కల నిలబడలేనంత వుధృతంగా వాసనలు కమ్ముకుంటాయి. ఆ కంపుకు, ఆ దోమలదాడికి భరించలేక యెక్కడికైనా వలసపోదామా అన్పిస్తుంది. ఇదేనా శుభ్రంచేయడమంటే? ఆ కాలవల మొహాన యింత మందుచల్లిస్తే మీసొమ్మేమి పోతుందిస్వామీ? అసలే యీ సందులు గొందులు అంతంత మాత్రం సౌభాగ్యంతో అఘోరిస్తున్నాయి. వాటిని మరింత దుర్భరం, దుస్సహంచేసి వదలిపెట్టున్నారీ మునిసిపాలిటీ ప్రభువులు!

వీధులన్నీ ఉచ్చదొడ్లు. ఎక్కడబడితే అక్కడ మానవకోటి, జంతుకోటి మలమూత్ర విసర్జనలతో యీ భూమిని పావనంచేస్తున్నారు. పసిబిడ్డ తన ఒళ్ళో ఉచ్చపోస్తే కన్నతల్లి కసురుకొంటుందా; అట్లాగే మన భరతమాతకూడా పాపం- మహా ఓర్పుతో సహిస్తుంది! అయితే ఆ దుర్గంధాన్ని, ఆ న్యూసెన్సును భరించలేక చస్తున్నదిమనం. సైకిల్‌మీద డబుల్స్ పోతే; లైటులేకుండాపోతే దబాయించి పట్టుకుంటుంది పోలిసు. (నిలేసి వసూలు చేస్తుంది!) మరి ఉచ్చలుపోసే మహానుభావుల నొకకంట కనిపెట్టరేం? సైకిలుకు లైటులేకపోతే పెద్ద ప్రమాదం జరుగదు- వీధి లైట్లు వెలిగినంతసేపు! కాని పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా వుండాల్సిన రోడ్లమీద మూత్రవిసర్జనచేసి అనారోగ్య కూపాలనుచేసి, దుర్గంధ భూయిష్ఠంచేసి అసహ్యం పుట్టిస్తున్నవాళ్ళు బడానేరస్తులుగా పోలీసుకు, మునిసిపాలిటీకి కనిపించడం లేదు. చూచిచూడనట్లు పోతారు అదసలు నేరమేకానట్టు, సర్వసాధారణంగా జరిగిపోయే సత్కార్యమైనట్టు వుంటారు!

కాలవలు రోజూకడిగించడం, శుభ్రంగా వుంచడం, మందుచల్లించడం పెద్దపనేమీ కాదు! ఆ మాత్రమైనా చేయకపోతే యింకెందుకండీ యీ పట్టణానికొక మునిసిపాలిటీ. దానికొక హెల్తాఫీసరు, బోలెడంత సిబ్బంది? ఐదేళ్ళకొకసారి ఎన్నికలెందుకు, కొత్తసైరెందుకు?

వీధికొళాయిలున్నచోట ఒక్కక్షణం ఆగిచూడండి- యెంత సుందర దృశ్యంగా తెల్లారుతున్నాయో తెలుస్తుంది. అలాంటి మురికిసెంటర్లనుండా మనం త్రాగేందుకు మంచినీళ్ళు తెచ్చుకోవాల్సింది? ఇన్నికొళాయిలు శాంక్షనుచేశాం, యిన్ని మురికికాలవలు కట్టించాం అని కొన్నిలు సమావేశాల్లో గొప్పలు చెప్పుకొంటారే- వాటిని పరిశుభ్రంగా వుంచడం, మురికి కూపాలు కాకుండాచూడడం మీ బాధ్యత కాదా?

పల్లెలు

(5వ పేజీకొరవ)

వుణ్యమా అని మంచి వుపన్యాసాలు వినే భాగ్యం కలిగింది. వార్షికోత్సవ సభకు అధ్యక్షతవహించిన కావలి ఆర్. డి. ఓ శ్రీ ఆర్. రామచంద్ర - ఐ. ఎ. ఎస్. ఆంధ్రులు వెనుకబడి పోవడాన్ని గూర్చి ఆవేదనగా మాట్లాడుతూ, విద్యార్థులు ఉజ్జ్వలభవిష్యత్తుకై పరిశ్రమించాలన్నారు.

కలెక్టరు పి.ఎ. శ్రీ కె. వెంకటశివయ్య నేటి విద్యాప్రమాణాల దుస్థితికి విద్యార్థులే కాదు, తల్లి దండ్రులు, అధ్యాపకులు బాధ్యత వహించవలసివున్నదని సోదాహరణంగా చెప్పారు.

తొలత విద్యార్థి సంఘాధ్యక్షుడు శ్రీ కె. కృష్ణారెడ్డి స్వాగతం పలుకగా, ప్రిన్సిపాల్ శ్రీ ఎం. నరసింహాచార్యులు నివేదిక వినిపించారు. వినోద సాంస్కృతిక కార్యక్రమాలు సందడిగానే జరిగాయి.

* * *

అనంతసాగరం హైస్కూలు వార్షికోత్సవం 29తేది డాక్టరు బి. పూర్ణచంద్రరావు అధ్యక్షతన జరిగింది. హెడ్మాస్టరు శ్రీ ఎం. మహబూబ్ నివేదికోపన్యాసం తర్వాత; ఎం. రామకృష్ణారెడ్డి, బి. రంజిత్‌సింగ్‌గార్ల ప్రసంగాలు, తర్వాత డాక్టరు డి. ప్రభాకరరావు బహుమతి ప్రదానం జరిగాయి.

రోసనూరు పోస్టాఫీసు

రోసనూరు పేరుతో మంజూరైన పోస్టాఫీసు రాజుపాళెంలో పెట్టి నడుపుతుండగా ప్రజలు రిపోర్టుచేశారని, దాని మీద పోస్టల్‌శాఖ వున్నతాధికారులు పోస్టాఫీసును రోసనూరుకు మార్చుమని వుత్తర్వుగా చేయగా, ఆ విధంగానే మార్చి, వారం తిరక్కముందే మళ్ళీ రాజుపాళెం ఎత్తుకపోయారని వ్రాస్తు, ఏమిటీఅన్యాయమని ప్రశ్నిస్తున్నాడు సర్‌పంచ్ శ్రీ బి. వెంకటయ్య.

పోస్టల్ సూపరింటెండెంటు గారూ! విచారించండి.

హరిజన దినోత్సవం

కోవూరు సమితి అధ్వర్యంలో, సమితి ప్రెసిడెంటు శ్రీ కాటంరెడ్డి వెంకటరామరెడ్డి అధ్యక్షతన 30 తేది ఊటుకూరులో హరిజనదినోత్సవం జరిగింది. ఉపన్యాసాలు, కార్యక్రమం షరా మామూలే. బికదవోలు కృష్ణారెడ్డి, బెజవాడ పేరారెడ్డి గారలు వుత్సవాన్ని చక్కగా నిర్వహించారు. తొలుత టీచరు శ్రీ ఆర్. సుబ్రహ్మణ్యం స్వాగతం చెప్పారు.

వెంకటాచలం సమితి టీచర్ల లబోదిబో

వెంకటాచలం సమితిలో ఏకోపాధ్యాయ పాఠశాలల టీచర్లకు మూణ్ణెల్లుగా జీతాలివ్వలేదట. పాపం- ఆ ఉపాధ్యాయుల గోడు హృదయవిదారకంగావుంది! సమితిలో ఏకోపాధ్యాయ పాఠశాలలు మొత్తం 22 వున్నాయి. అవి 1961 లో ప్రారంభింపబడినా యింకాదాకా వాటికి రికగ్నిషన్ రాలేదట. ఆ కారణంతో 1971 డిసెంబరు నుండి లోకల్ ఫండ్సు అసిస్టెంటు ఎగ్జామినరు జీతాలు రిలీజు చేయడం బంద్ చేశాడట. మొదటి నెలకుమాత్రం సమితి వాళ్ళే అడుకొని, జీతాలిచ్చారు. జనవరి నుండి ఫండ్సులేవనిచెప్పి 24 మంది టీచర్లను నిలువునా మాడ్చివేస్తున్నారు.

రికగ్నిషనుకు సంబంధించిన కాగితాలను యెప్పుడో ఓబయ్యకాలంనాడు పంపించారట అవి బుట్టదాఖలా అయ్యాయి. మళ్ళీ పంపారట. ఆ డి.ఇ.ఓ. ఆఫీసనే మహాసముద్రంలో అవి యే మూల పడున్నాయో పరమాత్ముడికే తెలియాలి!

దశాబ్దంకితం ప్రారంభించిన స్కూళ్లకు యింతవరకు రికగ్నిషన్ రాలేదంటే నవ్వాలో యేడవాలో అర్థంకాలేదు. మన ఆఫీసులు యెంత కరగ్గా పనిచేస్తున్నాయో దీన్నిబట్టే తెలుసుకోవచ్చు. ఈ ఆలస్యానికి కారణం డి.ఇ.ఓ. ఆఫీసైనా, ఫలితం అనుభవిస్తున్నది ఆ టీచర్లు! పదేళ్ల రికగ్నిషన్ యివ్వకుండా స్కూళ్ళను నడపడం తెలిసిన అధికార్లకు- టీచర్ల జీతాలు యివ్వాలని, లేకపోతే వాళ్ళ కడుపులు మాడతాయని తెలియకపోవడం విచిత్రంగా వుంది. ఏదో కొంత ఆలస్యమైందంటే ఫర్వాలేదనుకోవచ్చు; మూణ్ణెల్లుగా ఇవ్వకపోవడం దారుణంకదా! జీతండబ్బులమీద ఆధారపడి బ్రతికే పేద ఉపాధ్యాయులను యిట్లా నరకయాతన పెట్టడం అన్యాయం; ఘోరం.

వెంకటాచలం సమితిలో ఉపాధ్యాయులకు అన్నీ సౌకర్యాలేనని, ఇబ్బందులన్నవి యెలాంటివో వారు యెరుగరని ప్రతీతి. సమితి పాలనవరకు యీ మాట వాస్తవమే. కాని విద్యాశాఖ అశ్రద్ధవల్ల, అసిస్టెంటు ఎగ్జామినరు వైఖరివల్ల యిప్పుడీ టీచర్లు యిబ్బందుల పాలవుతున్నారు. డి.ఇ.ఓ. గారూ- యిప్పటికే ఆలస్యమైంది; యికనైనా ఆ టీచర్లగోడు విని, వాళ్ళకు న్యాయం కలిగించండి. —బి. వి.

కథ

(11వ పేజీకొరవ)

నిరాదరంగా అమర్యాదగా చూచిన వ్యక్తులందరిదగ్గరా ప్రెసిడెంటుకు వ్యతిరేకత కనుపించింది.

ఎలెక్షను ముందురోజు ఓట్లకోసం డబ్బు వెదజల్లాడు.

పోలింగు పూర్తయింది... ఓట్లలెక్కింపు ముగిసింది. ప్రెసిడెంటు ఘనంగా ఓడిపోయాడు.

రాంబాబు ప్రెసిడెంటు కళ్లల్లో మెరుపులా మెరిశాడు. రాంబాబులాంటి పేదితులు బల్లాల్లా తనముందు కనుపించారు.

తాను పదవిలో వున్నప్పుడు తన సహాయంకోసం తనను ఆశ్రయించిన ప్రజలను "చూస్తాంలే పో"- అని నిర్లక్ష్యంగాను కటువుగాను అన్నమాట వురిపాశంలా ఎదురైందనుకున్నాడు ప్రెసిడెంటు. — —

నోటీసు

ఇందువల్ల అందరికి తెలియజేయడమేమనగా నెల్లూరుజిల్లా సూళ్లూరుపేట తాలూకా సూళ్లూరుగూపు గ్రామాదులలో చేరిన సూళ్లూరు గ్రామ పాత సర్వేనెం. 45/1 య. 15-92 లకు పట్టానెం.142 ర భూమిన్ని యర్రపాళెంగ్రామ పాతసర్వే నెం. 52/1-2 సబ్‌డివిజన్ య 3-02 టున్నూ నెం. 102 ర పట్టా భూములను రాబట్టుకొనుటకు నెల్లూరుజిల్లా సబ్‌జడ్జి కోర్టులో దావావేసియున్నది. ఆభూములు నావి. విక్రయించుకున్న చెల్లనేరదు. సదరు విక్రయములు నమ్మి బద్ధపడవద్దు.

ఇట్లు,

కాగితాల మునిసుబ్రహ్మణ్యం

ఎద్దలరేవుసంఘం బిట్రగుంట - బాలాజీనగరు.

నెల్లూరు సబ్ కోర్టులో

E.P. 193 of 69 S. C. 322 of 68

నయ్యుదు జాఫర్ సాహెబు —డి. హో.

1. షేక్ ఇస్మాయిల్‌సాహెబు అండ్ అదర్సు —జె. డి. లు.

పెద్దూలునాళలా పిరాస్తిని పైకోర్టు వారియెదుట 17-4-72 తేది పగలు 11 గంటలనుండి సాయంత్రం 5 గంటలవరకు యాలం వేయబడును.

ఆస్థి వివరం: నెల్లూరు రి. డి. ఇలాకా నెల్లూరు సబ్‌లో నెల్లూరుమునిసిపాలిటీలో చేరిన నెల్లూరు టవున్ బడేసాహెబునీధిలో జె. డి. లకు హక్కు అనుభోగంగల స్థిరాస్తి వివరం: వార్డు నెం. 21, డోరు నెం. 81 గల పెంకుటిల్లు కాశీస్తలం హద్దులు [తూ] మునిసిపల్ సందు [ద] భాజామియ్యా సాహెబు యింటిగోడ [ప] రసూల్‌ఖాన్ ఖాళీస్తలము యీ యింటి సొంతగోడ [ఉ] డిటో డిటో యీ హద్దులోనికట్టుబడి పెంకుటిల్లు నపారనహ షుమారు 3½ అంకణములు షుమారు 3½ అంకణముల కాళీస్తలము, యీ యింటికి అమర్చిన తలుపులు ద్వారబంధములు, అలవరలు, కిటికీలు, ఇడుగుస్తలం, యిందుకు సంబంధించిన యావత్తు హక్కులతోకూడా.

షరా: మహమ్మదీయ చట్టప్రకారం జె.డి. లకు పూర్తిహక్కుకలిగియున్నదని చెప్పబడు వేలంనకు తేబడినది. డి. హో. వాల్యూ రూ. 2000 అమీనావాల్యూ రూ. 570 లు.

—పి.వి. నరసింహారావు, అడ్వకేటు

నెల్లూరు మునిసిపాలిటీ వారి ప్రకటన

ఎరువుల వేలము

ఇందువలన యావన్మందికి తెలియ చేయడమేమనగా 1971-72 సం॥ లో కృష్ణాపట్నం రోడ్డు డిపోలోను, నరకూరు రోడ్డు డిపోలోను తయారు చేయబడిన ఎరువులు ఈ క్రింద వివరింపబడిన ప్రదేశములో వాటికి ఎదురుగా చూపబడిన తేదీలలో మునిసిపల్ కమీషనరు గారిచే కాని, లేక వారిచే అనుమతి పొందినవారిచే గాని బహిరంగముగా వేలము వేయబడును. పాటదారులు లాటు ఒకటికి రూ. 25/-లు ధరావత్తు చెల్లించి పాటలో పాల్గొనవలయును. వేలము షరతులు వగైరాలను మునిసిపల్ ఆఫీసు పనిచేయు కాలములో తెలిసికొనవచ్చును.

1) ఎరువుల వివరములు: కృష్ణపట్నం రోడ్డు డిపోలోని ఎరువులు (114 లాట్లు), వేలమువేయు స్థలము: కృష్ణపట్నం రోడ్డు ఎరువులడిపో వద్ద, వేలము వేయు తేది 24-4-72 ఉ. 8 గం॥ నుండి.

2) ఎరువుల వివరములు: నరుకూరు రోడ్డు డిపోలోని ఎరువులు (105 లాట్లు), వేలమువేయు స్థలము: నరుకూరు రోడ్డు ఎరువుల డిపో వద్ద, వేలమువేయు తేది: 25-4-72 ఉ. 8 గం॥ నుండి

(సం) కె. వి. సుబ్రమణ్యం

కమీషనరు.

సూళ్ళూరుపేట డి.ము.కోర్టులో

I. A. 116 of 72 O. S. 34 of 72

నాగముంతల వేమాలయ్య వగైరా

—పిటీషనర్లు (వాదులు)

కావాక సోమయ్య వగైరా

—రెస్పాండెంట్లు (ప్రతివాదులు)

— నోటీసు —

పై నెంబరు పిటీషనులో పిటీషనర్లు మర్లమూడి వురఫ్ బంగాలపల్లి గ్రామ రైతుల తరుపున పై దావా జరుపుటకు పర్మిషన్ కోరినారు. అందుకు ఎవరికైనా ఆక్షేపణలున్న 21-4-72 తేది పైకోర్టుకు హాజరై తెలుపుకోవలయును. లేనియెడల మీ పరోక్షమందే సదరు పిటీషను తీర్మానించబడునని యావన్మంది తెలుసుకోవలయును.

—వాకాటి సుబ్బరామిరెడ్డి,

పిటీషనర్ల అడ్వకేటు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రజాపనులు (రహదార్లు మరియు భవనముల) శాఖ

సవరణ నోటీసు

నెంబరు 11422/D1/71 తేది : 21-3-72

సూపరింటెండింగు ఇంజినీరువారి కార్యాలయము, నెల్లూరుసర్కిల్, నెల్లూరు.

టెండర్ నోటీసు నెంబరు 5/71-72 తేది 16-11-71 మరియు సవరణ నోటీసు నెంబరు 11422/D1/71 తేది 19-12-71, 12-1-72 మరియు 18-2-72 గాను సవరణ.

పై సుదహరించిన సవరణ నోటీసు నెంబరు 11422-D1/71 తేది 18-2-72 తాలూకు పనులకు టెండర్లు తీసికొనబడు గడువు తేది 30-3-72 నుండి 29-4-72 తేదికి పొడిగించడమైనది.

టెండరు షెడ్యూలులకొరకు దరఖాస్తులు తేది 19-4-72 సాయంత్రము 5 గంటలవరకు సూపరింటెండింగు ఇంజినీరువారి కార్యాలయములో తీసికొనబడును. సదరు టెండరు షెడ్యూలులు తేది 21-4-72 నుండి 25-4-72 వరకు ఆఫీసు పనిచేయు కాలపరిమితులలో సూపరింటెండింగు ఇంజనీరువారి కార్యాలయమునుండి పొందవచ్చును.

షరా:— ఇతర నిబంధనములలో ఏమియు మార్పులేదు.

సూపరింటెండింగు ఇంజనీరు.

ప్రజాపనులు, రహదార్లు మరియు భవనములశాఖ,

నెల్లూరు సర్కిలు, నెల్లూరు.

Edited, Printed and Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore (A.P.)